PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

సిటీ

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 42 సంచిక : 214 | విజయవాడ, మంగళవారం 7 మార్చి 2023 | 6 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 7 March 2023 | Rs

ఆగస్టులోగా 'కంటి వెలుగు' లక్ష్యం పూర్తి

- ఫేజ్-3ని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

లోపలి పేజీలో..

మే 7న నీట్

- ఏప్రిల్ 6 వరకు దరఖాస్తులకు అవకాశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ స్థాయిలో వైద్య విద్యలో ప్రవేశాల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్) మే 7వ తేదీన జరగనుంది. ఆ రోజు మధ్యాహ్నం 2 నుంచి 5:20 గంటల వరకు పరీక్ష ఉంటుంది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ) సోమవారం విడుదల చేసింది. అవవ్.త్ఖు.అఱఎ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. మార్చి 6 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఎన్‌టిఎ కల్పించింది. జనరల్ విభాగం అభ్యర్థులు రూ.1700, జనరల్ ఇడబ్ల్యూఎస్, ఒబిసి, ఎన్‌సిఎల్ అభ్యర్థులు రూ.1600, ఎస్‌సి, ఎస్‌టి, వికలాంగ, థర్డ్ జెండర్ అభ్యర్థులు రూ.100, విదేశాలకు చెందిన అభ్యర్థులు రూ.9500 చొప్పున దరఖాస్తు ఫీజు చెల్లించాలి. మొత్తం దేశవ్యాప్తంగా 13 భాషల్లో ఎన్‌టిఎ నిర్వహించనుంది.

కేంద్ర ప్రభుత్వ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశానికి హాజరైన వివిధ రాష్ట్రాల అధికారులు

గోదావరి-కావేరి అనుసంధానికి

తెలుగు రాష్ట్రాల ఆమోదం

ట్రిబ్యునల్ కేటాయింపులకు నష్టం జరగకూడదని షరతు

ప్రజాశక్తి- హైదరాబాద్ బ్యూరో

ట్రిబ్యునల్ కేటాయింపుల మేరకు నికర జలాలకు నష్టం జరగకుండా ఉంటే గోదావరి-కావేరి నదుల అనుసంధానానికి తమకు అభ్యంతరం లేదని ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు తెలిపాయి. దేశంలో నదుల అనుసంధానంపై కేంద్ర ప్రభుత్వం నియమించిన టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం సోమవారం హైదరాబాద్‌లో ని జలసౌధలో జరిగింది. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యుడిఎ) డైరెక్టర్ జనరల్ భూపాల్ సింగ్ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. దీనికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, పుదుచ్చేరి, కర్ణాటక, రాజస్థాన్ రాష్ట్రాల అధికారులు, సిడబ్ల్యుసి, కేంద్ర జల్‌శక్తి శాఖ అధికారులు హాజరయ్యారు. టాస్క్‌ఫోర్స్ కమిటీ గుర్తించిన 30 లింకు ప్రాజెక్టుల్లో ప్రధానమైన గోదావరి-కృష్ణా-పెన్నా-కావేరీ, పర్బతి-కలిసింద్-చంబల్ ప్రాజెక్టులపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. నదుల అనుసంధానం ఆవశ్యకతను టాస్క్‌ఫోర్స్ చైర్మన్ శ్రీరామ్ వెదిరె వివరించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి గోదావరి (ఇచ్చంపల్లి)- కృష్ణా (నాగార్జున సాగర్), కృష్ణా (నాగార్జున సాగర్) - పెన్నార్ (సోమశిల), పెన్నార్ (సోమశిల) - కావేరీ (గ్రాండ్ ఆనకట్) లింకు ప్రాజెక్టుల డిపిఆర్‌లను ఎన్‌డబ్ల్యుడిఎ సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు మొదటి దశలో 4, 000 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని బదిలీ చేసేందుకు అవకాశం ఉందన్నారు. ఇరిగేషన్‌కు 2,537, తాగునీటి అవసరాలకు 616, పరిశ్రమలకు 855 మిలియన్ క్యూబిక్ మీటర్ల నీటిని తెలంగాణ, ఎపి, పుదుచ్చేరి, కర్ణాటక, తమిళనాడు, రాష్ట్రాలు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఎపి, తెలంగాణలకు ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు ఎటువంటి నష్టమూ జరగదని, మిగిలిన జలాలనే లింకు ప్రాజెక్టులకు తరలిస్తామని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్ ఆమోదం తీసుకున్న తర్వాతే అనుసంధానంపై ముందుకు వెళ్తామన్నారు. ట్రిబ్యునల్ కేటాయింపుల మేరకు నికర జలాలకు నష్టం జరగకుండా ఉంటే నదుల అనుసంధానానికి అభ్యంతరం లేదని, పూర్తి సహకారం అందిస్తామని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఇఎన్‌సి నారాయణరెడ్డి తెలిపారు. లింకు ప్రాజెక్టుల్లో పోలవరం కాలువను వినియోగించుకోవాలని కోరారు. గోదావరిలో కేటాయింపులకు లోబడి ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన డిపిఆర్‌లను కేంద్ర ప్రభుత్వం తొక్కిపట్టిందని, ముందుగా వాటిని తేల్చాలని తెలంగాణ నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ కుమార్, ఇఎన్‌సిలు మురళీధర్, హరిరామ్ అన్నారు. నదుల అనుసంధానానికి కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, రాజస్థాన్ రాష్ట్రాల ప్రతినిధులు కూడా అంగీకారం తెలిపారు.

త్రిపురలో బిజెపి ఎన్నికల అనంతర హింసాకాండపై

దేశవ్యాప్త నిరసనలకు సిపిఎం పిలుపు

న్యూఢిల్లీ : త్రిపురలో సిపిఎం , వామపక్ష సంఘటన, ప్రతిపక్ష పార్టీకార్యకర్తలపై బిజెపి సాగిస్తున్న ఎన్నికల అనంతర హింసాకాండను సిపిఐ(ఎం) తీవ్రంగా ఖండించింది. పార్టీ పొలిట్‌బ్యూరో సోమవారం నాడు ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేసింది. మార్చి 2న ఫలితాలు వెలువడిన తర్వాత త్రిపురలో క్రూరమైన దమనకాండకు తెగబడడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని అది పట్టపగలే ఖూనీ చేసిందని పొలిట్‌బ్యూరో విమర్శించింది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో దాదాపు 10శాతం ఓట్లను, 11 సిటింగ్ సీట్లను కోల్పోయి, అతి స్వల్ప మెజారిటీతో గట్టెక్కిన విషయాన్ని అంగీకరించడానికి ఇష్టపడకే బిజెపి ఈ క్రూరమైన దమనకాండకు పాల్పడుతోందని పొలిట్‌బ్యూరో విమర్శించింది.

రాష్ట్రవ్యాప్తంగా, సిపిఎం మద్దతుదారుల ఇళ్లపై భౌతిక దాడులు, ఆస్తుల ధ్వంసం, బలవంతపు వసూళ్లు, సామాన్యుల జీవనోపాధిని హరించడం వంటి హింసాత్మక చర్యలతో బిజెపి పేట్రేగిపోతోంది. వెయ్యికి పైగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోగా, ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. వీటిలో 668 కేసులకు సంబంధించి వివరాలను గవర్నర్ అందుబాటులో లేకపోవడంతో రాష్ట్ర యంత్రాంగానికి అందజేశారు.

శాంతి భద్రతల పరిస్థితులను పునరుద్ధరించేందుకు రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, శాంతి భద్రతల యంత్రాంగం తక్షణమే జోక్యం చేసుకోవాలని, బాధితులకు తగు ఆర్థిక, వైద్య సాయం అందించాలని పొలిట్‌బ్యూరో డిమాండ్ చేసింది.

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, త్రిపురలో బిజెపి సాగిస్తున్న భయోత్పాత రాజకీయాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త నిరసనలకు పూనుకోవాలని సిపిఐ(ఎం) తన శాఖలన్నిటికీ పిలుపిచ్చింది.

బొగ్గుకు దినదిన గండం

• రాష్ట్రంలో ఒక్క రోజుకే నిల్వలు • దేశంలోనే కనిష్ట నిల్వలు ఎపిజెన్‌కోనే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల పరిస్థితి దినదినగండంగా మారింది. ప్లాంట్లకు ఒక్క రోజు బొగ్గు ఆగినా అందులో విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉండగా, రాష్ట్రంలో ప్రస్తుతం అదే పరిస్థితి నెలకొంది. కనీసం 15 రోజులకు 10,73,835 మెట్రిక్ టన్ను(ఎం.టి)ల బొగ్గు నిల్వలు ఉండాల్సి ఉండగా దానిలో కేవలం 3శాతం బొగ్గు మాత్రమే జెన్‌కో ప్లాంట్‌లో ప్రస్తుతం ఉంది. దీనిని సెంట్రల్ ఎలక్ట్రిసిటి అథారిటీ (సిఇఎ) సైతం ధృవీకరించింది. ఫలితంగా దేశంలోనే అత్యంత తక్కువ బొగ్గు కలిగిన ప్లాంట్లు ఉన్న విద్యుత్ ఉత్పత్తి సంస్థగా ఎపి జెన్‌కో నిలిచింది. రాష్ట్రంలో జెన్‌కో ఆధ్వర్యంలో మూడు థర్మల్ ప్లాంట్లు నడుస్తున్నాయి. ఇవి నడవాలంటే రోజుకు 71,589 ఎం.టిల బొగ్గు అవసరం. ప్రస్తుతం మూడు ప్లాంట్లలో కలిపి ఒక రోజుకు సరిపడ మాత్రమే బొగ్గు నిల్వలు ఉన్నట్లు సమాచారం. కష్టపడితే మరో అరరోజుకు సర్దుబాటు చేయగలమని అధికారులు అంటున్నారు. దీంతో సరఫరాలు అత్యంత కీలకంగా మారాయి. రైలుమార్గం ద్వారా జరిగే ఈ సరఫరాలో ఏ మాత్రం ఆటంకం ఏర్పడినా కోతలు అంధకారం నెలకొనే ప్రమాదం ఉంది.

ఏ ప్లాంటులో ఎంత నిలువ ?

విజయవాడ థర్మల్ పవర్ స్టేషన్(విటిపిఎస్)లో విద్యుత్ ఉత్పత్తికి రోజుకు 28,500 మిలియన్ టన్ను(ఎం.టి)లు బొగ్గు అవసరం. ప్రస్తుతం అక్కడ 9,800ఎంటిల బొగ్గు మాత్రమే ఉంది. ఇది పదహేనురోజుల్లో ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే కేవలం ఒక్క శాతం మాత్రమే! రాయలసీమ థర్మల్ ప్లాంట్‌కు రోజుకు 21వేల ఎంటిల బొగ్గు కావాల్సి ఉండగా ప్రస్తుతం అక్కడ 16,028 ఎంటిలు మాత్రమే ఉంది. పదహేను రోజుల కనీస నిల్వను ప్రామాణికంగా తీసుకుంటే ఇది రెండు శాతం మాత్రమే! నెల్లూరులోని కృష్ణపట్నం ప్లాంట్‌కు రోజుకు 19,000ఎంటిల బొగ్గు కావాల్సిఉండగా, అక్కడ 42,582 ఎంటిల నిల్వ ఉది. 15 రోజులకు కావాల్సిన దానిలో ఇది 7శాతం మాత్రమే! ఈ ప్లాంటును కొంత విదేశీ బొగ్గుతో నడపాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడంతో స్వదేశీ బొగ్గుతోనే విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్లు చెబుతున్నారు. కృష్ణపట్నంలో మొత్తం మూడు యూనిట్లు నడుస్తున్నాయి. రెండో దశ యూనిట్‌ను ఇటీవల ముఖ్యమంత్రి ప్రారంభించగా ప్రస్తుతం అక్కడ ట్రయల్ రన్ దశ జరుగుతోంది. సరిపడి బొగ్గు లేకపోవడంతో కేవలం అక్కడ రెండు యూనిట్లలో మాత్రమే ఉత్పత్తి జరుగుతుంది.

ఎందుకీ స్థితి ?

రాష్ట్రాల జెన్‌కో ప్లాంట్లకు సరిపడ బొగ్గును కోల్ ఇండియా సరఫరా చేయడం లేదు. మరోవైపు ఎపి జెన్‌కో యాజమాన్యం వైఫల్యం కూడా కనిపిస్తోంది. రాష్ట్ర జెన్‌కోలకు సరిపడ అందించలేని కోల్ ఇండియా నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్‌టిపిసి)లకు, ప్రైవేట్ ఉత్పత్తి ప్లాంట్లకు అందిస్తుంది. నిబంధనల ప్రకారం 15 రోజులకు సరిపడ బొగ్గు నిల్వలను ప్లాంట్లు సమకూర్చుకోవాలి. ఎన్‌టిపిసి ప్లాంట్లు 15 రోజులకు సరిపడ బొగ్గులో 62శాతం ఉంచుకుంటూ, ప్రైవేట్ ప్లాంట్లకు 52శాతాన్ని అందిస్తుంది. జెన్‌కోలకు మాత్రం తక్కువ స్థాయిలో సరఫరా చేస్తోంది. ప్లాంట్లకు అవసరమైన బొగ్గును జెన్‌కో రైల్ మార్గం ద్వారా తెప్పించుకుంటుంది. రాష్ట్రంలో ఉన్న ప్లాంట్లకు అవసరమైన బొగ్గును జెన్‌కో మహనది బొగ్గు గనుల నుంచి రావాల్సి ఉంది. అయితే మహనదికి బకాయిలు ఉండడంతో అవసరమైన బొగ్గు రావడం లేదు. కేవలం రోజు వారి చెల్లింపులు ద్వారా మాత్రమే బొగ్గును జెన్‌కో తెచ్చుకుంటోంది. బొగ్గు సరఫరాలో ఏదైనా ఇబ్బంది జరిగితే మాత్రం రాష్ట్రంలో కరెంట్ కోతలు తప్పవని విద్యుత్ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ప్రస్తుత డిమాండ్ ఎంత

ప్రస్తుతం రాష్ట్రంలో రోజుకు 228 మిలియన్ యూనిట్లు(ఎంయు) విద్యుత్ డిమాండ్ ఉంది. జెన్‌కో నుంచి 100(ఎంయు), కేంద్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థల నుంచి 40(ఎంయు), హిందుజా నుంచి 17ఎంయు, సోలార్ విద్యుత్ 30ఎంయుల వరకు విద్యుత్ వస్తుంది. మిగిలిన కొరతను డిస్కంలు పవర్ ఎక్స్ఛేంజ్ మార్కెట్ నుంచి యూనిట్ సరాసరి రూ.8ల వరకు కొనుగోలు చేస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్లాంట్లలో 15 రోజులకు సరిపడ బొగ్గు నిల్వలు సమకూర్చుకోవాలి.

9 నుంచి రాష్ట్రవ్యాప్త ఆందోళనలు

- బొప్పరాజు

ప్రజాశక్తి- కలెక్టరేట్ (విశాఖపట్నం)

ఉద్యోగ, ఉపాధ్యాయ, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆర్థిక, ఆర్థికేతర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోన్నందున ఈ నెల తొమ్మిది నుంచి రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్నట్టు ఎపి జెఎసి అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. అందుకోసం కార్యాచరణ అమలుకు నాలుగు బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. విశాఖ కలెక్టరేట్ ఆవరణలోని రెవెన్యూ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఏ హామీ ఇవ్వని రాష్ట్రాలు సైతం సిపిఎస్‌ను రద్దు చేస్తున్నాయని తెలిపారు. అధికారంలోకి వస్తే వారం రోజుల్లో సిపిఎస్ రద్దు చేస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని జగన్మోహన్‌రెడ్డి విస్మరించడం శోచనీయమన్నారు. చట్టబద్ధంగా రావాల్సిన వాటిని కూడా ఆపేయడం, తాము దాచుకున్న డబ్బులను సైతం ఇవ్వకపోవడం దారుణమన్నారు. తమ ఉద్యమానికి ఎపి సిపిఎస్‌ఎ కూడా మద్దతు ప్రకటించిందని తెలిపారు.

తిరుపతిలో

దొంగ ఓట్లను రద్దు చేయండి

సిఇఓకు వి.శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనమండలి ఎన్నికల సందర్భంగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం తిరుపతిలో నమోదైన దొంగ ఓట్లను పరిశీలించి రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని కోరింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సోమవారం సిఇఓకు లేఖ రాశారు. నాయకుల ఎన్నికల నిబంధనల ఉల్లంఘనలపైనా చర్యలు తీసుకోవాలని, దొంగ ఓట్ల నమోదులో వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కూడా ఈ లేఖలో కోరారు.

తిరుపతి నగరంలోని కొన్ని బూత్‌లలో పెద్ద సంఖ్యలో నమోదైన దొంగ ఓట్ల వివరాలను సిఐటియు నిర్దుష్టమైన ఆధారాలతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. చదువులేని వారిని, డిగ్రీ లేని వారిని గ్రాడ్యుయేట్ ఓటర్లుగా నమోదు చేశారని వివరించారు. సంబంధం లేని వ్యక్తుల ఓట్లు ఒక్కో డోర్ నంబరుతో పదుల సంఖ్యలో నమోదయ్యాయని పేర్కొన్నారు. ఆ వ్యక్తులు ఎవరో ఆ ప్రాంతంలో వారికి గానీ, ఆ ఇంట్లో వారికి గాని తెలియని పరిస్థితి ఉందని తెలిపారు. దీనిని బట్టే అక్రమ నమోదులు ఏ స్థాయిలో జరిగాయాయో అర్థం చేసుకోవచ్చని పేర్కొన్నారు. అధికారుల సహకారం లేకుండా ఈ అక్రమాలు జరిగే అవకాశం లేదని వెల్లడించారు. ఈ ఫిర్యాదులపై ప్రత్యేక అధికారితో తక్షణం విచారణ జరిపి అర్హత లేని వారి ఓట్లు తొలగించి ఎన్నికలు పారదర్శకంగా జరిగేలా చూడాలని సిఇఓను కోరారు.

అక్రమాలు ఇలా...

5, 7 తరగతులు చదివినా పట్టభద్రులే

వారెవరో కూడా చుట్టుపక్కల వాళ్లకు తెలియదు. తూర్పు రాయలసీమ పట్టభద్రుల నియోజకవర్గం ఎంఎల్‌సి ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయి. 5వ తరగతి చదవని వారిని కూడా పట్టభద్రుల ఓటర్ల జాబితాలో చేర్పించారు. సిఐటియుతో పాటు పలు ప్రజాసంఘాలు తిరుపతిలో నిర్వహించిన సర్వేలో ఈ అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. వాటిని వెంటనే ఎన్నికల సంఘం దృష్టికి ఆ సంఘాలు తీసుకువచ్చాయి. తిరుపతి నగరంలో బూత్ నెంబరు 232లో వరుస నెంబరు 721 నుండి 839 మధ్య పలువురిని ఓటర్లుగా చేర్చారు. వీరిలో ఎక్కువ మంది డిగ్రీ చదవలేదు కొంతమంది అసలు చదువే లేదు. ఒకరిద్దరు పదో తరగతి చదువుతున్నారు. అమెరికాలో ఉంటున్న వారి పేర్లతోనూ ఓట్లు చేర్చారు. బూత్ నెంబరు 231లో 19-13-4/26, 1283 నుండి 1285 వరకూ, 1226, 1227 నెంబర్లతో చేర్పించిన ఓట్లు గల పేర్లుగలవారు ఆ చుట్టుపక్కల కాలనీలోనే లేరు. 19-3-4/49లో కొత్తగా చేరిన ఓట్లు ఎవరివో ఇంట్లో ఉండేవారికి కూడా తెలియదు. పోలింగు బూత్ నెంబరు 219లో వరుస నెంబరు 546 నెంబరుగల జయమ్మ అనే ఓటరు అసలు చదువుకోలేదు. అయినా గ్రాడ్యుయేట్ నియోజకవర్గంలో ఓటరుగా చేర్పించేశారు. పోలింగు బూత్ నెంబరు 223లో 1091 నెంబరుగల ఓటరు డి ఆదిలక్ష్మి ఇంటర్ చదివారు. 1094 నెంబరు ఓటరు వసుంధరాదేవి 10వ తరగతి మాత్రమే చదివారు. వారిని కూడా గ్రాడ్యుయేట్

మిగతా 5లో

9 నుంచి 'టెన్త్' ప్రీ ఫైనల్

- ప్రింటెడ్ ప్రశ్నాపత్రం సరఫరా
- ఫార్మెటివ్ పరీక్షలు మాత్రం వాట్సాప్‌లోనే

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పదో తరగతి విద్యార్థులకు ఈ నెల 9 నుంచి ప్రీఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. ఇదే సమయంలో 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఫార్మెటివ్ పరీక్షలను కూడా పాఠశాల విద్యాశాఖ నిర్వహించనుంది. ప్రీఫైనల్ ప్రశ్నాపత్రాన్ని ఉపాధ్యాయుల వాట్సాప్‌కు పంపుతామని చెప్పిన విద్యాశాఖ ఈ నిర్ణయంపై వెనక్కి తగ్గింది. విద్యార్థులకు ప్రింట్ చేసి సరఫరా చేస్తామని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. పరీక్షకు గంట ముందు పేపర్‌ను వాట్సాప్‌లో పంపుతామని, దానిని జిరాక్స్ తీసి విద్యార్థులకు అందించాలని విద్యాశాఖ తీసుకున్న నిర్ణయంపై విమర్శలు రావడంతో వెనక్కు తగ్గింది. 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు మాత్రం వాట్సాప్ ద్వారానే ప్రశ్నాపత్రాన్ని అందించనుంది. ఫార్మెటివ్-2, ఫార్మెటివ్-3 పరీక్షలను కూడా విద్యాశాఖ నేరుగా ప్రశ్నాపత్రాన్ని అందించకుండా ఉపాధ్యాయులను బోర్డుపై రాసి నిర్వహించాలని విద్యాశాఖ ఆదేశాలిచ్చింది. గతంలో జిరాక్స్ అందుబాటులో ఉన్న ఉపాధ్యాయులు ప్రశ్నాపత్రాన్ని జిరాక్స్ తీసి విద్యార్థులకు అందించారు. సదుపాయం లేని ఉపాధ్యాయులు మాత్రం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని ఉపాధ్యాయులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు డిమాండ్ చేసినా వెనక్కి తగ్గలేదు. ప్రీఫైనల్ పరీక్షలు ఈ నెల 20వ తేదీ వరకు జరుగుతాయి. పదో తరగతి పరీక్షలు ఆరు పేపర్లలోనే జరగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 వరకు విద్యాశాఖ నిర్వహించనుంది. ప్రాథమిక విద్యార్థులకు ఫార్మెటివ్ పరీక్షలు ఈ నెల 14 వరకు, హైస్కూల్ విద్యార్థులకు 15వ తేదీ వరకు నిర్వహించనుంది.

తీహార్ జైలుకు సిసోడియా

- ఎమ్మెల్సీ కవిత ఆడిటర్ గోరంట్ల బుచ్చిబాబుకు బెయిల్

లోపలి పేజీలో..

4 పులి పిల్లలు స్వాధీనం

వన్య ప్రాణుల వైద్య సంరక్షణశాలకు తరలింపు

ప్రజాశక్తి- కొత్తపల్లి (నంద్యాల జిల్లా)

నంద్యాల జిల్లా నల్లమల అటవీ ప్రాంత సమీపంలో నాలుగు ఆడపులి పిల్లలను గ్రామస్తులు పట్టుకొని అటవీ శాఖాధికారులకు అప్పగించారు. వాటిని వన్యప్రాణుల వైద్య సంరక్షణశాలకు అధికారులు తరలించారు. స్థానికుల కథనం ప్రకారం... కొత్తపల్లి మండలం పెద్ద గుమ్మడాపురం గ్రామం నల్లమల అటవీ ప్రాంతానికి అతి సమీపంలో ఉంది. సోమవారం తెల్లవారుజామున ఈ గ్రామానికి చెందిన యువకులు బహిర్భూమికి వెళ్లారు. పక్కనే ఉన్న కాలువ సమీపంలో పులి పిల్లలు కనిపించాయి. వారు గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామస్తులు అక్కడికి వచ్చి పులి పిల్లలను పట్టుకున్నారు. వాటిని చూసేందుకు జనాలు తండోపతండాలుగా వచ్చారు. పులి పిల్లలను అటవీ శాఖాధి కారులకు గ్రామస్తులు అప్పగించారు. డిఎఫ్ఒ ఆదేశాల మేరకు వీటిని వాటి తల్లి వద్దకు చేర్చేందుకు స్థానిక ఎఫ్ఎస్ఒ నాగేశ్వరరావు, ఫారెస్ట్ అధికారులు కలిసి అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లారు. పులి జాడ కనిపించకపోవడంతో వాటిని బైర్లూటి వన్య ప్రాణుల వైద్య సంరక్షణశాలకు తరలించారు. పిల్లల కోసం పులి గ్రామంలోకి వస్తుందేమోనని గ్రామస్తులు భయపడుతున్నారు. మా గ్రామం వైపు పులి రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

గ్రామస్తులు పట్టుకున్న పులి పిల్లలు

అప్రమత్తంగా ఉండాలి : మహమ్మద్ హయత్, సున్నిపెంట బయోడైవర్సిటీ రేంజ్ అధికారి

గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, చీకటి పడ్డాక ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావద్దని సున్నిపెంట బయోడైవర్సిటీ రేంజ్ అధికారి మహమ్మద్ హయత్ సూచించారు. గ్రామంలో పులి ఆనవాళ్లు కనబడితే అటవీ శాఖాధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. పులి పిల్లలను తల్లి వద్దకు చేర్చేందుకు అటవీ ప్రాంతంలోకి వెళ్లి ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ప్రయత్నం చేశామని చెప్పారు. ఎండ ఎక్కువగా ఉన్నందున వీలు కాలేదని తెలిపారు. పులి పిల్లలను వాటి తల్లి వద్దకు సురక్షితంగా చేరుస్తామన్నారు.

పాక్‌లో ఆత్మాహుతి దాడి

- 9 మంది పోలీసుల మృతి

ఇస్లామాబాద్ : పాకిస్తాన్‌లో సోమవారం జరిగిన ఆత్మాహుతి దాడిలో తొమ్మిదిమంది పోలీసులు ప్రాణాలు కోల్పోయారు. మరో 13 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. కట్చీ సీనియర్ పోలీస్ సూపరింటెండెంట్ మెహమూద్ నొటెజాయ్ ఇచ్చిన సమాచారం ప్రకారం ప్రావిన్షియల్ రాజధాని క్వెట్టాకు ఆగ్నేయంగా 120 కిలోమీటర్ల దూరంలో ఉన్న కాచీ జిల్లా దాదర్‌లో ఈ ఘటన జరిగింది. కల్చరల్ ఫెస్టివల్‌లో భద్రతా విధులు నిర్వహించేందుకు సెబీ నగరం నుంచి క్వెట్టాకు పోలీసు బృందాలు వెళ్లాయి. వాటిలో ఒక బృందం తిరిగి వస్తున్న సమయంలో ఆత్మాహుతి బాంబర్ మోటార్‌బైక్‌పై వెళ్తూ వెనుకనుంచి ట్రక్కును ఢీకొట్టాడు. పేలుడు ధాటికి ట్రక్కు బోల్తాపడటంతోపాటు మృతదేహాలు ఛిద్రమయ్యాయి. మృతదేహాలను, గాయపడిన సిబ్బందిని సిబి జిల్లా కేంద్రానికి తరలించారు. వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉంది. ప్రావిన్షియల్ ఫోర్స్‌లోని ఒక విభాగమైన బిసి ముఖ్యమైన కార్యక్రమాలు జరిగే ప్రాంతాల్లోనూ, జైళ్లతోసహా సున్నితమైన ప్రాంతాల్లోనూ భద్రతా విధులను నిర్వహిస్తుంది. దాడిని పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ తీవ్రంగా ఖండించారు.

సిబిఐ అధికారుల రాకను నిరసిస్తూ రబ్రీ దేవి నివాసం వద్ద ఆందోళన చేస్తున్న ఆర్‌జెడి కార్యకర్తలు

రబ్రీ నివాసానికి సిబిఐ బృందం

- ప్రతిపక్ష నేతలతో కలిసి తేజస్వి లేఖ రాసిన మర్నాడే రాక
- కక్ష సాధింపు చర్యను నిరసిస్తూ ఆర్‌జెడి ధర్నా

పాట్నా : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతాదళ్ చీఫ్ లాలూ ప్రసాద్ భార్య రబ్రీ దేవిని ప్రశ్నించేందుకు 12మంది సభ్యులతో కూడిన సిబిఐ బృందం రబ్రీదేవి అధికార నివాసానికి సోమవారం చేరుకుంది. ప్రతిపక్ష నేతలను, పార్టీలను లక్ష్యంగా చేసుకోవడానికి కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేయడాన్ని నిరసిస్తూ ఆర్‌జెడి నేత తేజస్వి యాదవ్‌తో సహా తొమ్మిది మంది ప్రతిపక్ష నేతలు ప్రధాని మోడీకి లేఖ రాసిన మరుసటి రోజునే రబ్రీ నివాసంపై సిబిఐ దాడి జరగడం గమనార్హం.

కాగా, రాజకీయ కుట్రతో, కక్ష సాధింపు చర్యలతో రబ్రీదేవిని ప్రశ్నించడంపై ఆర్‌జెడి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిబిఐ బృందం రావడాన్ని నిరసిస్తూ రబ్రీదేవి నివాసం వెలుపల వందలాది మంది ఆర్‌జెడి నేతలు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. సిబిఐ వెనక్కి తిరిగి వెళ్లాలని పెద్దపెట్టున నినాదాలు చేశారు. కేంద్ర ప్రభుత్వానికి, మోడీకి వ్యతిరేకంగా వారు నినదించారు. ధర్నాలో అనేకమంది ఆర్‌జెడి ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు పాల్గొన్నారు. ఉద్రిక్త పరిస్థితులను

మిగతా 5లో

త్వరలో రిటైల్ వ్యాపార పాలసీ : కేంద్రం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం త్వరలో రిటైల్ వ్యాపార పాలసీని తీసుకురానున్నట్లు ప్రకటించింది. దీని ద్వారా వ్యాపారులకు సులభంగా రుణాలు, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని భావిస్తోందని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంటర్నల్ ట్రేడ్ (డిపిఐఐటి) జాయింట్ సెక్రటరీ సంజీవ్ తెలిపారు. సోమవారం ఆయన ఓ ఇ-కామర్స్ సమావేశంలో మాట్లాడుతూ.. రిటైల్ సహా, ఆన్‌లైన్ వ్యాపారాలకు సంబంధించిన వివిధ విధానాలను ఇందులో పొందుపర్చనున్నట్లు తెలిపారు. దీని ద్వారా ఇ-కామర్స్, రిటైల్ వర్తకుల మధ్య సహకారం, సమన్వయం పెంచాలని కేంద్రం యోచిస్తోందన్నారు. అదే విధంగా రిటైలర్ల కోసం ప్రత్యేకంగా బీమాను ప్రవేశపెట్టే యోచనలో ఉన్నామన్నారు. నూతన రిటైల్ వ్యాపార విధానంతో సులభ వ్యాపారాన్ని పెంపొందించాలని భావిస్తున్నామన్నారు.

గవర్నరుతో పలువురు విసిల భేటీ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర ఉన్నత విద్యామండలి (ఎపిఎస్‌సిహెచ్‌ఇ) ఛైర్మన్, ప్రొఫెసరు కె హేమచంద్రారెడ్డి సోమవారం రాజ్‌భవన్‌లో గవర్నరు ఎస్ అబ్దుల్ నజీర్‌ను మార్యాదపూర్వకంగా కలిశారు. ఆచార్య ఎన్‌జి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ, డాక్టర్ వైఎస్‌ఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ కె బాబ్జీ, ఎన్ వెంకటరావు గవర్నరును కలిశారు. ఎపి సర్కిల్ ఇన్‌కమ్ ట్యాక్స్ చీఫ్ కమిషనరు రాధాకృష్ణశ్రీపాద కూడా గవర్నరును కలిసిన వారిలో ఉన్నారు. ఈ భేటీలో గవర్నరు ప్రిన్సిపల్ సెక్రటరీ అనిల్‌కుమార్ సింఘాల్ పాల్గొన్నారు.

కాలువ గట్టు మట్టిని తవ్వేస్తున్నారు..

- పిల్‌పై స్పందించిన హైకోర్టు
- తక్షణమే అడ్డుకోవాలని ఉత్తర్వులు

ప్రజాశక్తి-అమరావతి

గన్నవరం, విజయవాడ గ్రామీణ, ఆగిరపల్లి మండలాలల పరిధిలో పోలవరం కుడి కాలువ రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన గట్టు నుంచి గ్రావెల్, మట్టిని తవ్వేస్తున్నారని దాఖలైన పిల్‌లో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తక్షణమే మట్టి తవ్వకాలను నిలిపివేత చర్యలు తీసుకోవాలంది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ప్రతివాదులైన జల వనరులశాఖ ముఖ్య కార్యదర్శి, ఇంజినీరు ఇన్ చీఫ్, కేంద్ర పర్యావరణ అటవీ మంత్రిత్వశాఖ కార్యదర్శి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవిన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిజి, సిఐడి అదనపు డిజి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (పిసిబి) సభ్య కార్యదర్శి, గనులశాఖ డైరెక్టర్, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో డైరెక్టర్లకు నోటీసులు జారీ చేసింది. పలువురు వ్యక్తులకు వ్యక్తిగత నోటీసులు అందచేసేందుకు పిటిషనరుకు అనుమతిచ్చింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, న్యాయమూర్తి జస్టిస్ వక్కలగడ్డ రాధాకృష్ణ కృపాసాగర్‌తో కూడిన డివిజన్ బెంచ్ సోమవారం ఆదేశించింది. పోలవరం కుడి కాలువ రక్షణ నిమిత్తం ఏర్పాటు చేసిన గట్టు మట్టిని అక్రమంగా తవ్వేస్తున్నారని పేర్కొంటూ గన్నవరం మండలం, కీసరపల్లికి చెందిన పిల్లి సురేంద్రబాబు పిల్ దాఖలు చేశారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
**స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ,
ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ,
అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి,
గుంటూరు జిల్లా - 522 501**కు కానీ
editorprajasakthi@gmail.comకు పంపవచ్చు.

సిఐడి ఎదుట హాజరుకావాల్సిందే..

అమరావతి మాస్టర్ ప్లాన్, ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ డిజైన్లను మార్పు చేయడం ద్వారా భూములను కాజేశారని నమోదు చేసిన కేసును ఈ నెల 20న విచారణ చేయాలని సిఐడిని హైకోర్టు ఆదేశించింది. విచారణకు హాజరుకావాలని సిఐడి ఇచ్చిన నోటీసులను మాజీ మంత్రి పొంగూరు నారాయణ కుమార్తె సింధూర, ఆమె భర్త పునీత్, వీరి సోదరుడు వరుణ్ కుమార్, రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ ఎమ్‌డి అంజనీ కుమార్ బాబీ విడివిడిగా హైకోర్టులో వ్యాజ్యాలను దాఖలు చేశారు. సింధూరను ఇంటి వద్దనే విచారణ చేయాలని, మిగిలిన ఇద్దరూ సిఐడి అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నేటి విచారణకు కంచికామాక్షి ఆలయ ఇఒ

పాత గుంటూరులోని కంచికామాక్షి ఏకాంబరేశ్వరస్వామి ఆలయ ఇఒ మంగళవారం జరిగే విచారణకు స్వయంగా హాజరుకావాలని చీఫ్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ వక్కలగడ్డ రాధాకృష్ణ కృపాసాగర్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఆదేశించింది. ఆ ఆలయానికి యలవర్తి కుటుంబాచార్యులు 1914లో రెండెకరాల భూమినిచ్చారు. దీనిని ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించేలా దేవాలయ కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను హేమందగుప్తా సహా నలుగురు పిల్ దాఖలు చేశారు. న్యాయవాది పాణినీ సోమయాజీ వాదిస్తూ.. ఆలయానికి ఇచ్చిన భూములను వేరేవాళ్లకు వశం చేయడానికి వీల్లేదన్నారు. ఇఒ వివరణ నిమిత్తం విచారణ మంగళవారానికి వాయిదా పడింది.

యథాతథస్థితి కొనసాగాలి

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట బస్టాండు వద్ద సామినేని ఉదయభాను తండ్రి సామినేని విశ్వనాథం విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై హైకోర్టు స్టేటస్‌కో ఉత్తర్వులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆర్‌అండ్‌బి ముఖ్యకార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లను ఆదేశించింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ పికె మిశ్రా, జస్టిస్ వక్కలగడ్డ రాధాకృష్ణ కృపాసాగర్‌తో కూడిన డివిజన్ బెంచ్ ప్రకటించింది. సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్‌కు విరుద్ధంగా బస్టాండులోకి రాకపోకలు సాగించే దారిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడాన్ని తప్పుపడుతూ తాళ్లూరుకు చెందిన బొల్లా రామకృష్ణ దాఖలు చేసిన పిల్ తరపున పి ప్రభాకర్‌రావు వాదించారు. విగ్రహాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అయితే, యథాతథస్థితిని కొనసాగించాలని హైకోర్టు ఆదేశించింది.

ఆగస్టులోగా 'కంటి వెలుగు' లక్ష్యం పూర్తి

ఫేజ్-3ని వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

వైఎస్ఆర్ కంటి వెలుగు లక్ష్యాన్ని ఆగస్టులోగా పూర్తి చేయాలని అధికారులను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వైఎస్ఆర్ కంటి వెలుగు ఫేజ్-3ని సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,41,151 మందికి వైద్య సౌకర్యం అందించేందుకు 376 టీమ్స్‌ను ఏర్పాటు చేసినట్లు సిఎం తెలిపారు. అనంతరం వైద్యారోగ్యశాఖపై సమీక్షలో సిఎం మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ రిఫరల్ సేవలు కూడా ఫ్యామిలీ డాక్టర్ విధుల్లో భాగం కావాలని, ఆర్యోగశ్రీ సేవలపై ఎలాంటి ఫిర్యాదులున్నా చేయడానికి ఆరోగ్యశ్రీ కార్డులపై ఫిర్యాదు నెంబరు ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఎవరైనా లంచాలు అడిగినా, ఆ నెంబరుకు ఫోన్ చేయాలంటూ కార్డుపై ముద్రించాలన్నారు. ఎనీమియా కేసులను సంపూర్ణ పోషణ ప్లస్‌తో అనుసంధానం చేయాలని పేర్కొన్నారు. పోషణ ప్లస్ ద్వారా వారికి పౌష్టికాహారం అందించేలా చూడటం, అది సక్రమంగా అందుతుందా లేదా అనేది కూడా పర్యవేక్షణ చేయాలని సిఎం అన్నారు. కంటి వెలుగుకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరీక్షల కోసం కార్యాచరణ సిద్ధం చేయాలని, సచివాలయాల వారీ మ్యాపింగ్ చేయాలన్నారు. వీటితోపాటు దంతపరీక్షలు నిర్వహించడంపైనా దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సిఎస్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎమ్‌టి కృష్ణబాబు, ఆర్థికశాఖ కార్యదర్శి ఎన్ గుల్జార్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ కమిషనరు జె నివాస్, ఆరోగ్యశ్రీ సిఇఒ ఎంఎన్ హరీంధర్ ప్రసాద్, ఎపిఎంఎస్ఐడిసి ఎమ్‌డి మురళీధర్‌రెడ్డి, డ్రగ్స్ డైరెక్టరు జనరల్ రవిశంకర్ పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కంటి వెలుగు ఫేజ్-3ని వర్చువల్‌గా ప్రారంభిస్తున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

ఆరోగ్యశ్రీ ద్వారా కేన్సర్‌కు ఉచిత వైద్యం : మంత్రి విడదల రజిని

2030 నాటికి కేన్సర్‌కు ప్రపంచస్థాయి వైద్యం రాష్ట్రంలో అందుబాటులోకి తెచ్చేలా వసతులు పెంచుకుంటూ వెళుతున్నామని, ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా కేన్సర్‌కు వైద్యం అందిస్తున్న ప్రభుత్వం తమదేనని వైద్యారోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. మంగళగిరి ఎపిఐఐసి భవనంలోని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్న కాంప్రహెన్సివ్ కేన్సర్ కేర్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నోరి దత్తాత్రేయుడు మాట్లాడుతూ.. కేన్సర్‌ను నోటిఫైబుల్ డిసీజ్‌గా ప్రకటించిన దేశంలోనే మూడో రాష్ట్రం ఎపి అని అన్నారు. తిరుపతిలోని బాలాజీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అంకాలజీని రీజనల్ హబ్‌గా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందన్నారు.

ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయొద్దు

- బోధనేతర పనుల నుంచి మినహాయించాలి
- యుటిఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయడం తగదని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్ వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ ప్రసాద్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు పరిమితం చేసి సందర్శన పేరుతో ఒత్తిడికి గురిచేస్తున్న విద్యాశాఖ అధికారుల వైఖరిని ఖండిస్తున్నామని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేస్తామని, ఏ ఒక్క బోధనేతర పనులు చేయించబోమని పాఠశాలల ప్రారంభానికి ముందు విద్యాశాఖ మంత్రి, అధికారులు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఇందుకు భిన్నంగా బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేస్తున్నారని విమర్శించారు. పాఠశాలల సందర్శన చేస్తున్న విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్.. బూట్లు లేవని, వర్క్‌బుక్‌లు పూర్తికాలేదని, పరీక్షల మార్కులు అప్‌లోడ్ చేయలేదని, బైజూస్ ట్యాబ్‌లలో విద్యార్థులు ఏం నేర్చుకుంటున్నారో అప్‌లోడ్ చేయలేదని, ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇస్తున్నారని వివరించారు. పర్యటన తంతును వీడియోలు తీసి రిలీజ్ చేస్తున్నారని, నోటీసులు ఇచ్చి ఇంక్రిమెంట్లు కట్ చేయాలని డిఇఒలకు ఆదేశాలు ఇస్తున్నారని తీవ్ర అభ్యంతరం తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించేందుకు ఉపాధ్యాయులను ప్రోత్సహించేలా ఉండాలని సూచించారు. ఉపాధ్యాయులను కించపరుస్తూ మాట్లాడాలని, మానసిక ఆందోళనకు గురిచేయాలని పర్యవేక్షణాధికారుల జాబ్‌చార్ట్‌లో ఉందా? అని ప్రశ్నించారు. 12 వేల ఏకోపాధ్యాయ పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలల విలీనం, పాఠశాలల పని సర్దుబాటు పేరుతో సుదూర ప్రాంతాలకు ఉపాధ్యాయులను పంపారని తెలిపారు. ప్రతిరోజూ పదుల సంఖ్యలో పాఠశాల అంశాలను అప్‌లోడ్ చేస్తూనే, బోధన చేస్తున్న ఉపాధ్యాయులపై కక్షసాధింపునకు పాల్పడటం సరికాదని తెలిపారు. జెవికె కిట్లు, వర్క్‌బుక్స్, పుస్తకాలు ఎప్పుడు ఇచ్చారో, వాటి నాణ్యత ఏమిటో విద్యాశాఖ అధికారులకు పట్టలేదని విమర్శించారు. కిందిస్థాయి అధికారులు సరైన సమయంలో వర్క్‌బుక్స్, జెవికె కిట్ల వంటివి పాఠశాలలకు సరఫరా చేయకపోవడం వల్ల వచ్చే ఇబ్బందులకు ఉపాధ్యాయులను కారకులుగా చూపి శిక్షించడం తగదన్నారు. జిఒ 117 పేరుతో ఉపాధ్యాయుల సంఖ్యను కుదించి ఒత్తిడికి గురిచేస్తే విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందుతుందో చెప్పాలన్నారు. సందర్శన ప్రశాంత వాతావరణంలో ఉండాలని, ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చేలా సాగాలని కోరారు. ముఖ్య కార్యదర్శి సందర్శన తరువాత ఆర్‌జెడిలు, డిఇఒలు పాఠశాలలపై దాడి చేస్తూ ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సరికాదని తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. షోకాజ్ నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే అన్ని జిల్లాల్లో ప్రతిఘటన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.

రాకేశ్ రెడ్డి దోషి

- చిగురుపాటి జయరాం హత్య కేసులో కోర్టు తీర్పు

ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పారిశ్రామికవేత్త చిగురుపాటి జయరాం హత్య కేసులో నాంపల్లి కోర్టు సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో రాకేశ్‌రెడ్డిని దోషిగా నిర్ధారించింది. ఆయనకు ఈనెల 9న శిక్ష ఖరారు చేయనున్నట్లు తెలిపింది. హత్య కేసులో 11 మందిని నిర్దోషులుగా తేల్చింది. ఎసిపి మల్లారెడ్డితో పాటు మరో ఇద్దరు సిఐలను నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసుకు సంబంధించి ఇటీవల 23 పేజీల ఛార్జిషీట్ దాఖలు చేసిన జూబ్లీహిల్స్ పోలీసులు.. అందులో 12 మందిని నిందితులుగా చేర్చారు. మొత్తం 73 మంది సాక్షులను న్యాయస్థానం విచారించింది. హనీట్రాప్‌తో జయరాం హత్యకు కుట్రపన్నిన రాకేశ్‌రెడ్డి... జయరాంను దారుణంగా హత్య చేసినట్లు పోలీసులు పక్కా ఆధారాలను ఛార్జిషీట్‌లో జతపరిచారు.

లంక భూములకు పట్టాలెప్పుడో?

- సాగుదార్ల ఎదురుచూపులు
- ఎంజాయిమెంట్ సర్వే పూర్తి
- ప్రాథమిక నివేదిక సిద్ధం

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

కృష్ణా డెల్టాలోని లంక భూములకు పట్టాల కోసం వాటి సాగుదారులు ఎదురు చూస్తున్నారు. ఎంజాయిమెంట్ సర్వే పూర్తయినందున త్వరగా పట్టాలు ఇవ్వాలని కోరుతున్నారు. కృష్ణా డెల్టాలోని లంక భూములకు డి-పట్టాలిస్తామని ప్రభుత్వం గతంలో ప్రకటించింది. ఇందుకు సంబంధించి 2022 డిసెంబర్ 30న జిఒ ఎంఎస్ నంబర్ 799ను విడుదల చేసింది. దీంతో, ఇందుకు సంబంధించిన కసరత్తును కృష్ణా జిల్లా యంత్రాంగం మొదలెట్టింది. ఎంజాయిమెంట్ సర్వే నిర్వహించింది. 6,287 మంది రైతులు 3,570.80 ఎకరాలను సాగు చేస్తున్నారని గుర్తించింది. లబ్ధిదారులకు సంబంధించిన ప్రాథమిక నివేదికను సిద్ధం చేసింది. కృష్ణా నదికి గతంలో వచ్చిన వరదల్లో ఒండ్రుమట్టి కొట్టుకు వచ్చి నదీ గర్భంలో కొన్నిచోట్ల మేట వేసింది. సాగుకు అనుకూలంగా సారవంతంగా ఉండడంతో వాటిని దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటున్నారు. సాగుదార్లను గుర్తించి ఆ భూములపై వారికి ప్రతి ఏటా లీజును ప్రభుత్వం పునరుద్ధరిస్తూ వచ్చేది.

చల్లపల్లి మండలం నడకుదురు వద్ద కృష్ణా నది వరదల కారణంగా నీట మునిగిన లంక భూములు (పాత చిత్రం)

ఈ లీజు ఆధారంగా పంటల సాగుకు బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సహాయం అందుకునే అవకాశం ఉండేది. 20 ఏళ్ల క్రితం లీజు కేటాయింపులను ప్రభుత్వం నిలిపివేసింది. దీంతో, లంక భూములు సాగు చేస్తున్న రైతులు కనీస గుర్తింపునకు నోచుకోవడం లేదు. నదికి వరదలు వచ్చిన సందర్భాల్లో పంటలు ముంపునకు గురైనప్పుడు వీరు ప్రభుత్వ సాయానికి దూరం అవుతున్నారు. తాజాగా లంక భూములను మూడు కేటగిరిలుగా గుర్తించి పట్టాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో సాగుదార్లలో ఆసక్తి నెలకొంది. ప్రభుత్వం ఎప్పటికి పట్టాలు చేతికి ఇస్తుందా అని వారు ఎదురుచూస్తున్నారు.

మూడు కేటగిరీలు ఇలా...

కృష్ణా కరకట్టకు దగ్గరగా ఉండి వరద వచ్చినా కొట్టుకుపోని భూమిని 'ఎ' కేటగిరీలో, దీనికి ఆనుకుని కొంత నదిలోకి ఉన్న భూమిని 'బి' కేటగిరీలో, వరదలు వస్తే పూర్తిగా మునిగిపోయే భూమిని 'సి' కేటగిరీలో చేరుస్తున్నారు. 'ఎ', 'బి' కేటగిరీలకు సంబంధించి డి-పట్టాలను ప్రభుత్వం మంజూరు చేయనుంది. 'సి' కేటగిరీలోని భూములకు ఐదేళ్లపాటు లీజు పట్టాలు కేటాయించనుంది.

లంక భూములున్న మండలాలు, గ్రామాలు సంఖ్య, విస్తీర్ణం వివరాలు

మండలం	గ్రామాలు	లబ్ధిదారులు	విస్తీర్ణం (ఎకరాల్లో)
అవనిగడ్డ	4	136	102.03
చల్లపల్లి	3	919	844.87
ఘంటసాల	1	755	433.07
కోడూరు	1	83	86.33
మచిలీపట్నం	3	116	208.51
మోపిదేవి	3	1009	272.42
నాగాయలంక	2	102	74.00
పమిడిముక్కల	1	142	58.73
తోట్లవల్లూరు	5	2,995	1,490.84
మొత్తం	**23**	**6,287**	**3,570.80**

ఎపిడబ్ల్యుజెఎఫ్ 2023 డైరీని ఆవిష్కరిస్తున్న కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న వృత్తిపరమైన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు పేర్కొన్నారు. విజయవాడలోని ప్రెస్ అకాడమీ కార్యాలయంలో శ్రీనివాసరావును ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం సోమవారం కలిసింది. ఈ సందర్భంగా రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వెంకట్రావు వివరించారు. జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా వృత్తిపరమైన శిక్షణ, ఇళ్లస్థలాలు, అక్రిడిటేషన్‌లు, హెల్త్‌కార్డుల సమస్యలను ప్రస్తావించారు. ఈ విషయాలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని శ్రీనివాసరావు పేర్కొన్నారు. వృత్తిపరమైన సమస్యలను ప్రెస్ అకాడమీ తరపున పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎపిడబ్ల్యుజెఎఫ్ 2023కు సంబంధించి డైరీని కొమ్మినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ సెక్రటరీ బాలగంగాధర తిలక్, ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు బి గోరంట్లప్ప, విజయవాడ నగర అధ్యక్ష, కార్యదర్శులు కలిమిశ్రీ, ఎంబి నాథన్, కోశాధికారి శ్రీనివాసరావు, నాయకులు రాఘవేంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నవీన్ హత్య కేసులో మరో ఇద్దరు అరెస్ట్

- నిందితుడి స్నేహితుడు, స్నేహితురాలిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నేరం దాచినా శిక్షార్హులే : డిసిపి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లాలోని అబ్దుల్లాపూర్ మెట్ లో జరిగిన నవీన్ హత్య కేసులో మరో ఇద్దరు నిందితులను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు హరిహరకృష్ణను కస్టడీకి తీసుకుని ఎల్‌బినగర్ పోలీసులు విచారిస్తున్నారు. కేసుకు సంబంధించిన వివరాలను డిసిపి సాయిశ్రీ సోమవారం ఎల్‌బినగర్‌లోని తన కార్యాలయంలో విలేకరులకు వివరించారు. ప్రేమ వ్యవహారమే ఈ హత్యకు కారణమన్నారు. హరిహరకృష్ణ స్నేహితురాలు నిహారికతో పాటు స్నేహితుడు హాసన్‌ను కూడా అరెస్ట్ చేశామని తెలిపారు. వారికి హత్య గురించి తెలిసినా కూడా పోలీసులకు చెప్పలేదని.. దాంతో ఇద్దరినీ కూడా అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. హత్య జరిగిన తర్వాత నిహారిక రూ.1500 హరిహరకు ట్రాన్స్‌ఫర్ చేసిందని తెలిపారు. నవీన్‌ను హత్య చేసిన తర్వాత ఘటనాస్థలికి హరిహర, హాసన్, నిహారిక ముగ్గురు వెళ్లారన్నారు. ఫోన్‌లోని డేటాను కూడా నిహారిక డిలీట్ చేసిందని చెప్పారు. నేరాన్ని చేసినా, చూసి దాచినా నేరమే అని, సమాజంలో నేరాన్ని ఎవరు ప్రోత్సహించినా చట్టపరమైన చర్య తీసుకుంటామని డిసిపి తెలిపారు.

పోరాటాలతో స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటాం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)

రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను ప్రయివేటీకరణ బారి నుంచి పోరాటాలతో కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు స్పష్టం చేశారు. వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 753వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో స్టీల్ సింటర్ ప్లాంట్ విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి పోరాట కమిటీ ఛైర్మన్ డి ఆదినారాయణ, నాయకులు జె రామకృష్ణ, వరసాల శ్రీనివాసరావు మాట్లాడారు. రెండేళ్లుగా దీక్షలు, పోరాటం సాగుతున్నా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. మరోవైపు వేతన సవరణ జరగక కార్మికులు ఇబ్బందులు పడుతున్నా స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం పట్టించుకోవడంలేద ఆవేదన వ్యక్తం చేశారు. నేటికీ ఉక్కు నిర్వాసితులు ఉపాధి దొరక్కపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో నిర్వాసితులు, కార్మికులు, ప్రజలతో కలిసి పోరాటాన్ని ఉధృతం చేయనున్నామన్నారు. తొలుత సోమవారం ఉదయం మృతిచెందిన స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్టు కార్మిక సంఘం (ఐఎన్‌టియుసి) మాజీ అధ్యక్షులు మంత్రి మూర్తికి నివాళ్లర్పించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మధు

విద్యుత్తు సంస్కరణలు ప్రమాదకరం

- సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి మధు

ప్రజాశక్తి-కడప అర్బన్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్తు సంస్కరణలు దేశానికి ప్రమాదకరమని సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి పి.మధు అన్నారు. సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్తు సంస్కరణలు అమలు చేయాలని రాష్ట్రాలపై ఒత్తిడి తీసుకురావడం దారుణమన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేయనుండడం తగదన్నారు. దేశంలో కొన్ని రాష్ట్రాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. రాష్ట్రంలోనూ రైతుల నుంచి వ్యతిరేకత వస్తోందని తెలిపారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు రైతులను చైతన్యం చేయాల్సిన అవసరం ఉరుముతోందన్నారు. రాష్ట్రంలోనూ విద్యుత్తు ఛార్జీలు పెద్ద ఎత్తున పెంచడానికి కసరత్తు చేస్తున్నారని తెలిపారు. రైతాంగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మనోహర్, రామ్మోహన్, ఐఎన్ సుబ్బమ్మతోపాటు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

అవిలాల సచివాలయానికి బీగం వేయడంతో బయటే కూర్చున్న సిబ్బంది

బిల్లులు రాక బిల్డింగ్‌కు తాళాలు

- సచివాలయం ఎదుట కాంట్రాక్టర్ నిరసన

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

చేసిన పనులకు సకాలంలో బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పులకు వడ్డీ చెల్లించలేక తిరుపతి రూరల్‌కు చెందిన కాంట్రాక్టర్ శ్రీనివాసరావు సోమవారం వినూత్నంగా నిరసన తెలిపారు. పంచాయతీ అధికారుల నుంచి సరైన స్పందన లేకపోవడంతో తిరుపతి రూరల్ లింగేశ్వర్‌నగర్, అవిలాల పంచాయతీ సచివాలయాలకు తాళం వేశారు. రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థలో భాగంగా అద్దె భవనాల్లో కాకుండా శాశ్వత భవనాలు త్వరితగతిన నిర్మించాలని వారం వారం కాంట్రాక్టర్లపై సమీక్షల పేరుతో ఒత్తిడి తెచ్చారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ శ్రీనివాసరావు రూ.70 లక్షలు పెట్టుబడి పెట్టి అవిలాల, లింగేశ్వర్‌నగర్ సచివాలయాలను, లైబ్రరీలను నిర్మించారు. మొదటి బిల్లు రూ.20 లక్షలు వచ్చింది. రెండో బిల్లు రూ. 30 లక్షలు రావాల్సి ఉంది. పది నెలలుగా బిల్లులు రాకపోవడంతో పంచాయతీ కార్యాలయ అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరిగారు. 'ప్రభుత్వ పాలసీ అని, ప్రభుత్వం ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడే వస్తుందని, తమ చేతుల్లో ఏం లేదని అధికారులు చెప్పారు. దీంతో అవిలాల సచివాలయానికి, లైబ్రరీ భవనాలకు కాంట్రాక్టర్ తాళాలు వేశారు. పంచాయతీ కార్యదర్శులు ప్రశ్నించడంతో తనకు బిల్లులు రాలేదని, తాళం వేసి ప్రభుత్వానికి నిరసన తెలుపుతున్నానని ఆయన చెప్పారు. అధికారులు బుజ్జగించడంతో ఉదయం 11 గంటలకు తాళాలు తీశారు. ఇది తన ఒక్కడి సమస్యే కాదని, కాంట్రాక్టర్లు అందరూ ఈ విధంగానే ఇబ్బంది పడుతున్నారని కాంట్రాక్టర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు.

దెబ్బమీద దెబ్బ

- రవాణా రంగంపై కోలుకోలేని బాదుడు
- రూ.250 కోట్ల టోల్ ఛార్జీల భారం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకమైన రవాణా రంగంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోటీలుపడి భారాలు మోపుతున్నాయి. ఇప్పటికే భరించలేనంతగా ఉన్న టోల్ ఛార్జీలపై మరో పదిశాతం ఎక్కువగా ఏప్రిల్ 1 నుంచి అమలు చేస్తామని కేంద్రం ప్రకటించడం పట్ల లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు లక్షల రవాణా రంగ వాహనాలపై ఈ పెంపుదల తీవ్ర ప్రభావం చూపనుంది. రాష్ట్ర వాప్తంగా 8,650 కిలోమీటర్ల జాతీయ రహదారులపై 57 వరకు టోల్‌గేట్లు ఉన్నాయి. సగటున ప్రతివాహనానికి కిలోమీటరుకు రూ.2.19 చొప్పున టోల్‌ఫీజ్ వసూలు చేస్తున్నారు. సగటున ఒక్కో ట్రక్కు లేదా బస్సు నుంచి నెలవారీ ఛార్జీని రూ.10 వేలకు పైగా వసూలు చేస్తుంటే భారీ లారీలకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని టోల్‌గేట్ల నుంచి ఏటా దాదాపు రూ.2,500 కోట్లను టోల్ ఛార్జీలు వసూలవుతున్నాయి. ఇప్పుడు 10 శాతం పెంపుదల అంటే మరో రూ.250 కోట్ల భారం అదనంగా రవాణా వాహన యజమానులపై పడనుంది. ఇప్పటికే డీజిల్, పెట్రోల్ భారాలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న రవాణా రంగంపై టోల్ ఛార్జీలను మరో 10 శాతం పెంచడాన్ని యజమానులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పొరుగున ఉన్న కర్ణాటక, తమిళనాడుతో పోలిస్తే రాష్ట్రంలో డీజిల్ ధరలు రూ.12 ఎక్కువగా ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు. తమిళనాడు గ్రీన్ ట్యాక్స్ కేవలం రూ.200 కాగా, రాష్ట్రంలో వాహన కాలపరిమితిని బట్టి రూ.5 వేల నుంచి రూ.20 వేల వరకు పెట్టారు. గ్రీన్‌ట్యాక్స్ కట్టడం కంటే వాహనాన్ని స్క్రాప్‌కు వేయడం మేలనే దుస్థితికి యజమానులు దిగజారారు. టోల్ ఛార్జీలను పెంచడం సరి కాదని ఎపి లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వైవి ఈశ్వరరావు ప్రజాశక్తికితో అన్నారు. పెట్రోల్, డీజల్ ధరలను రాష్ట్రంలో తగ్గించాలని డిమాండ్ చేశారు.

మరో 125 నగరాలకు ఎయిర్‌టెల్ 5జి

న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కో భారతీ ఎయిర్‌టెల్ మరో 125 నగరాల్లో 5జి సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. దీంతో దేశంలో తమ ఈ సేవలు 265 నగరాలకు విస్తరించినట్లయ్యిందని వెల్లడించింది. నూతన 5జి టెక్నాలజీతో హై-డెఫినిషన్ వీడియో స్ట్రీమింగ్ గేమింగ్, మల్టిపుల్ చాటింగ్, ఫోటోల ఇన్‌స్టంట్ అప్‌లోడ్ వంటి వాటికి సూపర్‌ఫాస్ట్ యాక్సెస్ అందిస్తుందని తెలిపింది. 5జి ఇంటర్నెట్ నూతన శకానికి నాంది పలికిందని భారతీ ఎయిర్‌టెల్ సిటిఒ రణదీప్ సెఖోన్ పేర్కొన్నారు. మరిన్ని నగరాలకు తమ నూతన సేవలు అందుబాటులోకి రానున్నాయన్నారు.

ఎంపి అవినాష్‌రెడ్డికి మళ్లీ సిబిఐ నోటీసులు

ప్రజాశక్తి-పులివెందుల టౌన్

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డిహత్య కేసుకు సంబంధించి విచారణకు హాజరుకావాలని కడప పార్లమెంటు సభ్యులు వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఆయన తండ్రి వైఎస్ భాస్కర్‌రెడ్డికి సిబిఐ అధికారులు ఆదివారం రాత్రి నోటీసులు అందజేశారు. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ నెల పదిన హైదరాబాద్‌లోని సిబిఐ కార్యాలయానికి, వైఎస్ భాస్కర్‌రెడ్డిని 12న కడప సబ్ జైల్లోని అతిథి గృహంలో విచారణకు హాజరు కావాలని పేర్కొంది. ఇంతకు ముందే వీరిద్దరినీ సోమవారం హాజరుకావాలని నల్లొవ తేదీన నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండడంతో హాజరుకాలేమని తెలపడంతో పదిన విచారణకు రావాలని సిబిఐ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో వేంపల్లిలో జరిగిన ఓ సమావేశంలో అవినాష్‌రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. వివేకానందరెడ్డి హత్య కేసులో సిబిఐ నోటీసులు ఇచ్చిన ప్రకారం ఈ నెల పదిన హైదరాబాద్‌లోని సిబిఐ ఎదుట హాజరు అవుతానని చెప్పారు.

పోలీసుల అదుపులో స్వాతిపై దాడి చేసిన నిందితులు

మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య కేసు నిందితునిగా ఉన్న ఉమా శంకర్‌రెడ్డి భార్య స్వాతిపై దాడి చేసిన కొమ్మా పరమేశ్వరరెడ్డి, ఆయన కుమారుడు సునీల్ కుమార్‌రెడ్డిలను సోమవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రెండు రోజుల క్రితం పరమేశ్వరరెడ్డి తనపై దాడి చేశారని ఆదివారం పోలీసులకు స్వాతి ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో వీరిద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకొని పులివెందుల ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు సమాచారం.

7 ఎమ్మెల్యే కోటా
ఎమ్మెల్సీ స్థానాలకు నోటిఫికేషన్

- 6 నుంచి 13 వరకు నామినేషన్లు
- 23న ఎన్నికలు, అదేరోజు కౌంటింగ్
- ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర శాసనమండలిలో ఈ నెలాఖరుకు ఖాళీ అవుతున్న 7 ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర శాసనమండలి సంయుక్త కార్యదర్శి, ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి సోమవారం ఫారం-1 ద్వారా ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. శాసనమండలి సభ్యులు చల్లా భగీరథరెడ్డి పదవీ కాలం గత నవంబరు 2వ తేదీతో పూర్తి కాగా, నారా లోకేష్, పోతుల సునీత, బచ్చుల అర్జునుడు, డొక్కా మాణిక్య వరప్రసాద్, పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణరాజు, గంగుల ప్రభాకర్‌రెడ్డి పదవీకాలం ఈ నెల 29తో ముగియనుంది.

ఈ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఖాళీల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం గత నెల 27న ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇందుకు సంబంధించిన ఎన్నికల ప్రకటనను ఎన్నికల రిటర్నింగ్ అధికారి పివి సుబ్బారెడ్డి ప్రకటించారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్ వేయాలనుకునే అభ్యర్థులు స్వయంగా కానీ, వారి ప్రతిపాదకుడు కానీ రాష్ట్ర సచివాలయంలోని శాసనసభా భవనంలో రిటర్నింగ్ అధికారిగా ఉన్న తన వద్ద కానీ, లేనిపక్షంలో సహాయ రిటర్నింగ్ అధికారి లేక, శాసనమండలి ఉప కార్యదర్శి వద్ద కానీ సమర్పించవచ్చని తెలిపారు.

ఈ నెల 6 నుంచి 13వ తేదీ వరకు సెలవు దినాలు మినహ మిగతా పనిదినాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరించనున్నట్లు సుబ్బారెడ్డి తెలిపారు. నామినేషన్ పత్రాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో పొందవచ్చని పేర్కొన్నారు. 14న ఉదయం 11 గంటలకు అసెంబ్లీ భవనంలో నామినేషన్ల పరిశీలన ఉంటుందని, 16న మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లను ఉపసంహరించుకోవాలనుకునే వారు అభ్యర్థి ఉప సంహరణ నోటీసును అభ్యర్థి లేదా వారి ప్రతిపాదకుడు లేదా రాత పూర్వకంగా అధికారం పొందిన వారి ఎన్నికల ఏజెంట్ కానీ రిటర్నింగ్ అధికారి లేదా సహాయ రిటర్నింగ్ అధికారికి అందజేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అభ్యర్థులు పోటీ ఉన్న పక్షంలో ఈ నెల 23న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అసెంబ్లీ భవనంలో పోలింగ్ జరగనుందని సుబ్బారెడ్డి తెలిపారు. పోలింగ్ ప్రక్రియ పూర్తయిన వెంటనే అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు ఉంటుందని పేర్కొన్నారు.

బడ్జెట్‌కు తుది మెరుగులు

- రూ.2.95 లక్షల కోట్లకు చేరుకునే అవకాశం

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

వార్షిక బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దే కసరత్తు జరుగుతోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌కు ఇప్పటికే మెరుగులు దిద్దగా, దానికి తుది రూపునిచ్చేందుకు ముఖ్యమంత్రి వద్దకు బడ్జెట్ ఫైలు పంపించేందుకు కూడా ఆర్థికశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. స్వల్పంగా మార్పులు, చేర్పులు కూడా ముఖ్యమంత్రి సూచనలు చేసే అవకాశాలున్నాయని అధికారులు అంటున్నారు.మొత్తమ్మీద ఈసారి బడ్జెట్ రూ.2.95 లక్షల కోట్ల వరకు చేరుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సంబంధించిన బడ్జెట్‌ను ప్రాథమికంగా సిద్ధంచేసి ముఖ్యమంత్రి పేషీకి అందించినట్లు తెలిసింది. అక్కడ దీనిని అధ్యయనం చేసి తుది బడ్జెట్ అంకెల కోసం ముఖ్యమంత్రికి సమర్పించే ప్రక్రియ సమాచారం. రెవెన్యూ వ్యయమే కీలకంగా ఉంటున్న ఈ బడ్జెట్‌లో గతం కన్నా ఎక్కువగానే సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేస్తున్నట్లు తెలిసింది. గతేడాది మొత్తం రూ.2.56 లక్షల కోట్ల బడ్జెట్‌లో ఒక్క రెవెన్యూ వ్యయానికే రూ.2.08 లక్షల కోట్ల వరకు కేటాయింపులు చేశారు. అదే వచ్చే బడ్జెట్‌లో రూ.2.38 లక్షల కోట్ల వరకు కేటాయింపులు ఉండవచ్చునని అంచనా వేస్తున్నారు. ఈ కేటాయింపులపైనే ముఖ్యమంత్రి మరోసారి అధికారులతో చర్చించి తుది అంకెలను ఖరారు చేసే అవకాశాలున్నాయని అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథకాల అమలులో లబ్ధిదారుల సంఖ్యపై కోతలు పడుతున్నట్లు వస్తున్న విమర్శలపైనా ఆర్థికశాఖ, ముఖ్యమంత్రి కార్యాలయాలు దృష్టి సారిస్తున్నట్లు తెలిసింది. ఎన్నికల బడ్జెట్ కావడంతో ప్రజల నుంచి విమర్శలు పెరగకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఆర్థికశాఖ అధికారులకు సూచనలు వెళ్లినట్లు తెలిసింది. లబ్ధిదారుల సంఖ్య, వారికి కేటాయించే నిధుల్లో భారీగా అంతరం లేకుండా బడ్జెట్‌కు తుది మెరుగులు దిద్దాలని కూడా సూచనలు వెళ్లినట్లు తెలిసింది. మొత్తం ప్రక్రియను 15వ తేదీలోగా పూర్తి చేయాలని నిర్ణయించినట్లు సమాచారం.

ధర్నా చౌక్‌వద్ద ఆందోళన చేస్తున్న రైతు, కౌలు రైతులు, నాయకులు

ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కళ్లల్లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మచిలీపట్నం కలెక్టరేట్ ధర్నా చౌక్‌వద్ద సోమవారం ధర్నా జరిగింది. ఎపి రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లాలోని ఘంటసాల, పమిడిముక్కల మండలాల రైతు, కౌలు రైతులు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరీశెట్టి నాగేశ్వరావు మాట్లాడుతూ.. టార్గెట్ పూర్తయిందన్న పేరుతో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం నిలిపివేయడం దారుణమన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాల్లో ధాన్యం కళ్లాలోనే ఉందని, ప్రభుత్వం కొనుగోలు ప్రక్రియ నిలిపివేశారని, వెంటనే ప్రభుత్వం స్పందించి ఆర్‌బికెల ద్వారా కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎపి కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల అన్నదాతలు తీవ్రంగా నష్టోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ జిల్లాలో 30 శాతం ధాన్యం కుప్పల పైనే ఉందని తెలిపారు. అనంతరం స్పందన కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

అనంతపురంలో ఉద్రిక్తత

- రాళ్లు రువ్వుకున్న టిడిపి, వైసిపి అనుయాయులు
- సోషల్ మీడియా పోస్టులతో మొదలైన వివాదం

రాళ్లదాడిలో గాయపడిన కానిస్టేబుల్

హరికృష్ణను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

వైసిపి, టిడిపి నేతల పరస్పర దాడులతో అనంతపురం జిల్లా కేంద్రం ఉద్రిక్తంగా మారింది. సోషల్ మీడియా వేదిక ద్వారా మొదలైన వివాదం ఒకరిపై ఒకరు భౌతిక దాడులు చేసుకునేంత వరకూ వెళ్లింది. సోమవారం ఉదయం టవర్ క్లాక్ వద్ద చోటు చేసుకున్న ఈ దాడుల ఘటనతో ఒక్కసారిగా ఆ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. ఈ దాడిలో ఓ కానిస్టేబుల్, టిడిపి కార్యకర్తకు గాయాలయ్యాయి. మాజీ మంత్రి పరిటాల రవీంద్ర, టిడిపి యువ నాయకుడు పరిటాల శ్రీరామ్‌లను విమర్శిస్తూ గుంటూరుకు చెందిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త హరికృష్ణారెడ్డి తన ఫేస్‌బుక్‌లో రెండు రోజుల క్రితం ఓ పోస్టును పెట్టారు. దీనికి ప్రతిగా టిడిపి కార్యకర్తలు సైతం ఆయనను విమర్శిస్తూ పోస్టులు పెట్టారు. పరిటాల కుటుంబం అవినీతి, హత్యా రాజకీయాలను రాప్తాడు, అనంతపురంలోనే వివరిస్తానంటూ హరికృష్ణారెడ్డి మరో పోస్టు పెట్టారు. సోమవారం ఉదయం తాను అనంతపురం వస్తానని ఓ వీడియో సందేశానిచ్చారు. ఈ మేరకు ఆయన సోమవారం రాప్తాడు నియోజకవర్గానికి వచ్చారు. తాను వైసిపి కార్యాలయం వద్ద ఉన్నానని తనతో మాట్లాడే వారు ఎవరైనా ఉంటే రావొచ్చని సోషల్ మీడియా ద్వారా సవాల్ విసిరారు. అనంతరం అక్కడి నుంచి వైసిపి మద్దతుదారులతో కలిసి అనంతపురం టవర్‌క్లాక్ వద్దకు ఆయన వెళ్లారు. ఈ విషయం తెలుసుకున్న టిడిపి మద్దతుదారులు, పరిటాల అభిమానులు పెద్దఎత్తున అక్కడికి చేరుకున్నారు. టిడిపి, వైసిపి నాయకులు ఎదురెదురుపడడంతో ఒకరిపై ఒకరు రాళ్లు విసురుకున్నారు. ఈ ఘటనలో ఓ కానిస్టేబుల్‌కు టిడిపి కార్యకర్తకు రాళ్లు తగిలి తలకు బలమైన గాయాలయ్యాయి. అప్పటికే అక్కడికి చేరుకున్న పోలీసులు ఇరుగ్రూపులను చెదరగొట్టారు. గుంటూరు నుంచి వచ్చిన హరికృష్ణారెడ్డిని బలవంతంగా అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. టిడిపి మద్దతుదారులనూ అరెస్టు చేశారు. సోషల్ మీడియాలో పోస్టులు పెట్టి ఉద్రిక్తతకు కారణమైన వారిపై కేసులు నమోదు చేసి విచారణ చేపడతామని పోలీసులు తెలిపారు.

ప్రతి నెలా ఒక పరిశ్రమైనా వచ్చేలా చూస్తాం

- రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి అమర్‌నాథ్

మీడియాతో మాట్లాడుతున్న అమర్‌నాథ్

ప్రజాశక్తి - సీతమ్మధార (విశాఖపట్నం)

ప్రతి నెలా కనీసం ఒక పరిశ్రమైనా వచ్చేలా చర్యలు చేపట్టనున్నట్టు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ తెలిపారు. విశాఖ సీతమ్మధార లోని ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్‌లోని సహజ వనరుల గురించి బయటి ప్రపంచానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు. ఇటీవల విశాఖలో నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో సిఎం జగన్మోహన్‌రెడ్డి బ్రాండ్ కనిపించిందని, దేశమంతా ఈ సమ్మిట్ గురించే చర్చించుకుంటోందని పేర్కొన్నారు. ఈ సమ్మిట్ వల్ల రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 352 ఎంఒయులు, తద్వారా ఆరు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించే దిశగా అడుగులు పడ్డాయని చెప్పారు. దేశంలోని మూడు కీలక కారిడార్లు ఎపి మీదుగా సాగడం మంచి పరిణామమన్నారు. దేశంలోనే అధిక వనరులు ఉన్న జిల్లా విశాఖ అని పేర్కొన్నారు. ఇప్పటికే సుమారు 40 వేల ఎకరాలు స్థలాన్ని పరిశ్రమల కోసం సిద్ధంగా ఉంచామన్నారు. పారిశ్రామికవేత్తలు కోరుకునే వివాద రహిత స్థలం, నిరంతర విద్యుత్, నీటి సరఫరా ఎపిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కొన్ని రాష్ట్రాల్లో కొన్ని అంశాలకే ప్రాధాన్యత ఉంటే ఎపిలో మాత్రం 14 రంగాల్లో పెట్టుబడులకు అనువైన పరిస్థితి వుందని చెప్పారు. రెన్యువబుల్ ఎనర్జీలో పెట్టుబడులు పుష్కలంగా వచ్చాయన్నారు. వెబ్‌సైట్ ద్వారా ఎవరైనా పెట్టుబడులకు ముందుకు రావొచ్చని తెలిపారు. పెట్టుబడుల సదస్సు చూసిన తర్వాతైనా ప్రతిపక్ష పార్టీలో మార్పు వస్తుందని ఆశిస్తున్నానన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు కూడా విండ్ లేదంటే సోలార్ పవర్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. త్వరలోనే మచిలీపట్నం, భావనపాడు పోర్టుల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామన్నారు. ఐటి రంగంలో రూ.35 వేల కోట్ల విలువైన ఒప్పందాలు జరిగాయని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి ఉత్తర నియోజకవర్గం సమన్వయ కర్త కెకె రాజు పాల్గొన్నారు.

రాష్ట్రానికి గుడ్‌బై చెబుతున్న పరిశ్రమలు

- ఫేక్ కంపెనీలతో భూములు కాజేసే కుట్ర
- యువగళం యాత్రలో నారా లోకేష్

కొర్లకుంట పట్టికాడ గ్రామస్తులతో మాట్లాడుతున్న లోకేష్

ప్రజాశక్తి-పీలేరు (అన్నమయ్య జిల్లా)

'ప్రభుత్వం, వైసిపి ప్రజా ప్రతినిధులు అనుసరిస్తోన్న విధానాలతో పరిశ్రమల యాజమాన్యాలు, కంపెనీలు ఈ రాష్ట్రాన్ని వీడేందుకు సిద్ధమయ్యాయి. ఈ రాష్ట్రానికి గుడ్ బై చెప్పి పక్క రాష్ట్రాలకు వలస పోతున్నాయి. ఫలితంగా యువత ఉపాధి కోల్పోతోంది' అని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ఆవేదన వ్యక్తం చేశారు. యువగళం పాదయాత్ర 36వ రోజు సందర్భంగా సోమవారం పీలేరు మండలం వేపులబయలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మూడు శాతం ఉన్న నిరుద్యోగ సమస్యను నేడు 13.5 శాతానికి పెంచిన ఘనత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్- 2023లో ఒక్క అంతర్జాతీయ సంస్థ కూడా పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాలేదని విమర్శించారు. కడప జిల్లాలో జగన్మోహన్‌రెడ్డి తన బినామీ కంపెనీ ఇండోసోల్ కంపెనీకి 25 వేల ఎకరాల భూమిని అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు రద్దు చేసిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డిదేనని విమర్శించారు. 2024 ఎన్నికల తర్వాత టిడిపి అధికారంలోకి వస్తుందని, యువతకు ఉపాధి కల్పించేందుకు తాము పరిశ్రమలను తిరిగి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. ఆగిన పేదల సంక్షేమ కార్యక్రమాలను కూడా పునర్ ప్రారంభిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశంలో ఎమ్మెల్సీ దీపక్‌రెడ్డి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చల్లా రామచంద్రా రెడ్డి, మాజీ మంత్రి ఎన్.అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ నరేంద్ర పాల్గొన్నారు. యాత్ర వేకులబయలు ,శివాపురం, తిమ్మిరెడ్డిగారిపల్లె మీదుగా కలికిరి ఇందిరమ్మ కాలనీ వరకూ చేరుకుంది. మంగళవారం ఇందిరమ్మ కాలనీ నుంచి యాత్ర ప్రారంభం కానుంది.

వైసిపి గెలవని చోట జగన్ పోటీ చేయగలరా?

కంచుకోటలో గెలిచి గొప్పలు చెప్పడం కాదని.. వైసిపి గెలవని చోట పోటీ చేసి గెలిచే సత్తా జగన్‌కు ఉందా? అని లోకేశ్ సవాల్ విసిరారు. 175 సీట్లు వస్తాయనుకుంటే పరదాలచాటున సిఎం ఎందుకు దాక్కుని తిరుగుతున్నాడని, తాడేపల్లి ప్యాలెస్‌లో కూర్చుని బటన్ నొక్కడం ఎందుకు? జిఒ-1 ఎందుకు తెచ్చారని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. టిడిపి, జనసేన కలిసి పోటీచేస్తాయని మేం ఎక్కడైనా చెప్పామా? అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మా రాజకీయ వ్యూహాన్ని అమలు చేస్తామని మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

పోలవరం ఎత్తు తగ్గించే కుట్రలు దుర్మార్గం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలు దుర్మార్గమని, రాష్ట్ర భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం విషయంలో పాలకులు గందరగోళానికి తెరలేపుతున్నారని అన్నారు. పోలవరం నిర్మాణ పరిస్థితులను పక్కదారి పట్టించేలా రాష్ట్ర నీటి పారుదలశాఖ మంత్రి అంబటి రాంబాబు పదేపదే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం నిధులివ్వడంలో జాప్యం చేయడమే కాకుండా పోలవరం ప్రాజెక్టు ఎత్తును 135 అడుగులకు కుదించి, నిర్వాసితుల పొట్టకొట్టేందుకు ప్రయత్నిస్తోందని తెలిపారు.

దీనిపై అన్ని రాజకీయ పార్టీలూ స్పందించాలని, పార్లమెంటు స్థాయిలో ఎంపిలంతా గళమెత్తాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు అంశంపై త్వరలోనే విజయవాడలో అన్ని పార్టీలనూ, మేధావులనూ, ఇరిగేషన్ రంగ నిపుణులనూ ఆహ్వానించి సమావేశం నిర్వహించి, చర్చిస్తామని, అఖిలపక్ష పార్టీల ప్రతినిధులుగా ఢిల్లీకి వెళతామని తెలిపారు. అందరూ ఐక్యంగా కేంద్రంపై ఒత్తిడి తేవడానికి పూనుకుంటామని, పోలవరం విషయంలో ముఖ్యమంత్రి, పార్లమెంటు సభ్యులంతా రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని కలిసిరావాలని కోరారు.

అడ్డదారుల్లో గెలిచేందుకు వైసిపి యత్నం

- వెంకట సత్యనారాయణ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా అడ్డదారుల్లో గెలవాలని వైసిపి కుట్ర చేస్తోందని, దానిని భగ్నం చేస్తామని బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం ఛైర్మన్ పాకా వెంకట సత్యనారాయణ పేర్కొన్నారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జరుగుతున్న అవకతవకలపై ఇప్పటికే మూడు సార్లు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామన్నారు.

త్వరలో కోనసీమ అల్లర్ల కేసులు ఎత్తివేస్తాం

- ఎంపి మిథున్‌రెడ్డి

ప్రజాశక్తి - తాళ్లరేవు(కాకినాడ జిల్లా)

కోనసీమ అల్లర్ల ఘటనకు సంబంధించిన కేసుల్లో యువకుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని త్వరలో ఎత్తివేయనున్నట్లు వైసిపి ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్, ఎంపి పివి.మిథున్‌రెడ్డి తెలిపారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ఇంజరం పంచాయతీ గోవలంక వద్ద షాఫామ్ రిసార్ట్స్‌లో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్‌తో కలిసి ఆయన సోమవారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మిథున్‌రెడ్డి మాట్లాడుతూ.. అల్లర్ల ఘటనకు సంబంధించిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ కొద్ది రోజుల క్రితం మంత్రి పినిపే విశ్వరూప్, వైసిపి బిఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు, ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ ముఖ్యమంత్రిని కలిశారన్నారు. దీనిపై కోనసీమలోని కుల పెద్దలతో త్వరలో ముఖ్యమంత్రి సమక్షంలో సమావేశాన్ని నిర్వహించి కేసులకు ముగింపు పలకనున్నట్లు తెలిపారు. రామచంద్రపురం నియోజకవర్గం నుంచి ప్రస్తుత మంత్రి చెల్లిబోయిన వేణుగోపాలకృష్ణ 2024 ఎన్నికల్లో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తారన్నారు. పెద్దాపురం నియోజవర్గం నుంచి దవులూరి దొరబాబు పోటీలో ఉంటారని తెలిపారు.

వీరిద్దరి భవిష్యత్తుపై ఇటీవల సోషల్ మీడియాలో వస్తున్న అవాస్తవాలను ఆయన ఖండిస్తూ మీడియాకు వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, వైసిపి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పొన్నాడ సతీష్‌కుమార్, విశ్వరూప్ తనయుడు పినిపే శ్రీకాంత్, దవులూరి దొరబాబు, స్థానిక సర్పంచ్ ముద్దన ప్రసాద్ పాల్గొన్నారు.

దక్షిణమధ్య రైల్వే
మమ్మల్ని @SCRailwayindia ద్వారా అను సరించవచ్చు.
ద.మ.రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలు మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చు.
PUB/0228

తేది 03.023.2023 న ఇ-వేలం నోటీసు
నం.బిజెడ్ఎ-15-2022-23

పద్దెనిమిది సం॥ల వయసు పైన ఉన్న ఇండియన్ నేషనల్స్ మరియు కంపెనీలు/సంస్థలు కోసం పార్కింగ్ స్టాండ్ ఒప్పందాల కొరకు ఐఆర్ఇపిఎస్ యొక్క మోడ్యుల్ : www.ireps.gov.in 'ఇ-వేలం లీజింగ్' ద్వారా ఇ-వేలం కొరకు భారత రాష్ట్రపతి మరియు సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే, విజయవాడ తరవున ఆహ్వానించడమైనది.
ఇ-వేలం షెడ్యూల్ ఇక్కడ వివరంగా ఉంది. వేలంలో అందించే ఆస్తుల యొక్క వివరాలను ఐఆర్ఇపిఎస్ వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

కాంట్రాక్ట్ రకం: 10 పే అండ్ యూస్ టాయిలెట్స్ కాంట్రాక్ట్స్ నం. వేలంలో ఎక్కువ ఇచ్చినది: ఎన్‌డిడి, వైఎల్ఎమ్, బివిఆర్ఎమ్, టిఇఎల్, ఎన్ఎస్, జిడివి, ఎస్‌కెఎమ్, సిసిటి, టిడిడి, ఒజిఎల్ వేలం షెడ్యూల్ తేది మరియు ప్రారంభ సమయం: 16.03.2023 మరియు ఉ.11.00గం.

కాంట్రాక్ట్ రకం: 8 పార్కింగ్ స్టాండ్స్ కాంట్రాక్ట్స్ నం. వేలంలో ఎక్కువ ఇచ్చినది: ఎస్ఎల్ఓ-జి2డబ్ల్యూ, కెవిఆర్-జి2డబ్ల్యూ, ఎపిటి-జి2డబ్ల్యూ, టిజియు-జి2డబ్ల్యూ, ఎఎల్-జి2డబ్ల్యూ, బిజెడ్ఎ-జి2డబ్ల్యూ (వెస్ట్), తని-జి2డబ్ల్యూ మరియు జి4డబ్ల్యూ, ఎన్‌డిడి-జి2డబ్ల్యూ మరియు పి2డబ్ల్యూ మరియు జి4డబ్ల్యూ వేలం షెడ్యూల్ తేది మరియు ప్రారంభ సమయం : 17.03.2023 మరియు ఉ.11.00గం.

కాంట్రాక్ట్ రకం: 3 మస్సాజ్ చైర్స్ కాంట్రాక్ట్స్ నం. వేలంలో ఎక్కువ ఇచ్చినది: ఓజిఎల్, ఆర్‌జెవై, బివిఆర్‌టి వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం: 20.03.2023 మరియు మ.13.00 గం.

కాంట్రాక్ట్ రకం: 6 ట్రైన్ ఇంటీరియర్ అండ్ ఎక్స్‌టీరియర్ అడ్వెర్టైజింగ్ కాంట్రాక్ట్స్ నం. వేలంలో ఎక్కువ ఇచ్చినది: 17225/26 (బిజెడ్ఎ-యుబిఎల్-బిజెడ్ఎ), 12714/13 (బిజెడ్ఎ-ఎస్‌సి-బిజెడ్ఎ), 17210/09/17235/36 (సిసిటి-ఎస్‌బిసి-సిసిటి, ఎస్‌బిసి-ఎన్‌సిజె-ఎస్‌బిసి), 17255/56/12787/88/17231/32(ఎన్ఎస్-ఎల్‌పిఐ-ఎన్ఎస్, ఎన్ఎస్-ఎన్ఎస్ఎల్-ఎన్ఎస్, ఎన్ఎస్-ఎన్ఎస్ఎల్-ఎన్ఎస్). 17219/20 (ఎమ్‌టిఎమ్-విఎస్‌కెపి-ఎమ్‌టిఎమ్), 17211/12 (ఎమ్‌టిఎమ్-వైఎస్ఆర్-ఎమ్‌టిఎమ్). వేలం షెడ్యూలు తేది మరియు ప్రారంభ సమయం: 20.03.2023 మరియు మ.15.00 గం.

1. ఇవేలంలో పాల్గొనడం కొరకు డిజిటల్ సంతకం పొందడం బిడ్డర్ యొక్క బాధ్యత.
2. బిడ్డర్ ఎస్‌బిఐలో కరెంటు ఖాతాను కలిగి ఉండాలి. అది ఐఆర్ఇపిఎస్ లోని ఇ-వేలం లీజింగ్ మోడ్యూల్‌తో లింక్ చేయబడాలి.
3. ఇ-వేలంలో పాల్గొనడానికి ఒకసారి ఆన్‌లైన్ స్వీయ రిజిస్ట్రేషన్ తప్పనిసరి, తద్వారా భారతీయ రైల్వేలోని ఏ డివిజన్‌లోనైనా పాల్గొనడానికి భౌగోళిక పరిమితులు లేవు.
4. ఐఆర్ఇపిఎస్ అప్లికేషన్ (www.ireps.gov.in) లోని ఇ-వేలం లీజింగ్ మాడ్యూల్‌లో పైన పేర్కొన్న ఇ-వేలం తేదీల సమయ స్లాట్లు అందుబాటులో ఉన్నాయి. దయచేసి గమనించండి మరియు పాల్గొనండి.

ఇ-వేలం సమయంలో ఐఆర్ఇపిఎస్ పోర్టల్‌లో ఏర్పడే ఏదైనా అడ్డంకికి రైల్వే అడ్మినిస్ట్రేషన్ బాధ్యత వహించదు. ఇ-వేలం విధానిన్ని అర్థం చేసుకోడానికి మరియు పాల్గొనడానికి ఐఆర్ఇపిఎస్ అప్లికేషన్ (www.ireps.gov.in) యొక్క హోం పేజీ యొక్క ఎడమ నావిగేషన్ బార్‌లో లెర్నింగ్ సెంటర్ లింక్ అందుబాటులో ఉన్నప్పటికీ, వినియోగదారు మాన్యువల్ ద్వారా వెళ్లాలని బిడ్డర్లు సలహా ఇస్తున్నారు.

ఎస్ఆర్. డివిజనల్ కమర్షియల్ మేనేజర్, విజయవాడ.
A0333

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైటు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి

RELIANCE HOME FINANCE LIMITED
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్., 3వ అంతస్తు, ధ్రువ అర్కెడ్, బేరింగ్ నం.6-3-248/బి/1, నవీన్ నగర్, రోడ్డు నం.1, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034.
రిజిస్టర్డ్ ఆఫీస్: రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, రూబీ టవర్, 11వ అంతస్తు, ఉత్తరం పడమర వింగ్, ప్లాట్ నం.29, జె.కె. సావంత్ మార్గ్, దాదర్, ముంబై-400028.

(సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(2) ప్రకారం) స్వాధీనత ప్రకటన

ఏదైతే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ రూల్ 2002 యొక్క రూల్ 8తో చదువుతూ సెక్షన్ 13 (12) క్రింద సదరు అధికారాలను అధ్యాయనం చేస్తూ రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారైన దిగువ సంతకందారుడు దిగువ పేర్కొన్న రుణగ్రహీతలు/సహా-రుణగ్రహీతలను పిలుస్తూ సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని డిమాండ్ నోటీసులు జారీ చేయబడినాయి.
రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగిచెల్లించుటకు విఫలం చెందినారు, రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమేమనగా దిగువ పేర్కొన్న తేదిల మీద సదరు నియమాల యొక్క రూల్ 8తో చదువుతూ చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి అధికారాలను అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకోవడమైనది.
ప్రత్యేకించి రుణగ్రహీత/సహా-రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు మరియు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు జరుపదలచిన వారు రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క చార్జ్‌కు లోబడి ఉండవలెను.

1. రుణగ్రహీత/సహా-రుణగ్రహీత పేరు: 1. చాగంటి వెంకట రెడ్డి, చిరునామా: ఫ్లాట్ నం.406, శ్రీ నిలయం అపార్ట్‌మెంట్స్, అరవింద బైపాస్ అరవింద బైపాస్ తాడేపల్లి గుంటూరు-522501.
2. చాగంటి శ్రీకాంత్ రెడ్డి, చిరునామా: డో.నం.76-1-8/1, ఎపిహెచ్‌బి హౌ.నం.2-180, మూల్యాంకనం నం.380, డో.నం.68/1, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు-522501.

డిమాండ్ నోటీసు/ప్రచురణ యొక్క తేది	స్వాధీనత తేది	డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.లో)
15.12.2022	06.03.2023	13 డిసెంబర్, 2022 నాటికి బకాయి **రూ.17,12,020/-** (పదిహేడు లక్షల పన్నెండు వేల ఇరవై రూపాయలు మాత్రమే)

ఆస్తి వివరణ: మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ ఇంటి నం.2-180, మూల్యాంకనం నం.380, డో.నం.68/1, కుంచనపల్లి, తాడేపల్లి మండలం, గుంటూరు-522501.

తేది: 06.03.2023,
ప్రదేశం: విజయవాడ మరియు గుంటూరు.
శ్రీ. కొదాండ రాములు ఎ., అధీకృత అధికారి
రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్.

ICICI Home Finance
కార్పోరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ ఐసిఐసిఐ హెచ్‌ఎఫ్‌సి టవర్, అందేరి -కుర్లా రోడ్, అందేరి (ఈస్ట్), ముంబాయి-400059, ఇండియా
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2అంతస్తు, 40-10129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమతా గాంధీ రోడ్డు, చంద్రమౌళీపురం, విజయవాడ-520010

[రూల్ 8(6)కు నిబంధన చూచుట]
స్థిరాస్తుల విక్రయం కొరకు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6)కు నిబంధనతో చదువుతూ ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల విక్రయం కొరకు ఇ-వేలం విక్రయం నోటీసు.
సెక్యూర్డ్ క్రెడిటార్‌కు దిగువ వివరించిన తనాఖపెట్టిన/చార్జ్‌చేసిన స్థిరాస్తిని, ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని "ఏది ఎక్కడ ఉందో", "ఆ పద్ధతిన" మరియు "ఏదిఏమైనా ఆవిధంగా" విక్రయించబడునని సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇక్కడ నోటీసు ఇవ్వడమైనది, సంక్షిప్త వివరాల ప్రకారం దిగువ ఇవ్వబడినాయి;

క్ర. సం	రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీతలు/ హామీదారులు/చట్టబద్ధ వారసుల పేర్లు, లోను ఖాతా నం.	తెలిసిన రుణభారాలతో సెక్యూర్డ్ అస్సెట్(ల) వివరాలు, ఏవైనా	మొత్తం బకాయిలు	రిజర్వ్ ధర / బయానా మొత్తం	ఆస్తి తనిఖీ తేది మరియు సమయం	వేలం తేది & సమయం
(A)	(B)	(C)	(D)	(E)	(F)	(G)
1.	చంద్రపాటి వెంకట చంద్రశేఖరరావు (రుణగ్రహీత), రాజ్యలక్ష్మి సుజాత చంద్రపతి (సహ రుణగ్రహీత) న్యూ ఎ జె టెక్స్‌టైల్స్ (సహ రుణగ్రహీత) లోను ఖాతా నం.LHVJW00001300931	ఫ్లాట్ నం.30 బ్లాక్ నం.12 రెవెన్యూ వార్డు నం.16 డో.నం.21 19 5 వద్ద మూల్యాంకనం నం.1073235135 పిన్ 520001 ఎన్‌టిఎస్ నం.03 సింగినగర్ ప్రశాంతి నగర్ ఎన్ఎ 21 19 5 విజయవాడ ఆంధ్రప్రదేశ్-520002.	Rs. 44,99,016/- March 03,2023	Rs. 37,53,000/- / Rs. 3,75,300/-	March 20,2023 11:00AM-03:00 PM	March 24,2023 02:00PM-03:00 PM

మా వేలం ఏజెన్సీ ఆక్షన్ టైగర్ వెబ్‌సైట్ (URL Link-https://BestAuctionDeal.com) మీద ఆన్‌లైన్ వేలం నిర్వహించబడును. 23 మార్చి, 2023న సా.5.00 గం.లలోపు వరకు తదుపరి వడ్డీతో మొత్తం బకాయిలు చెల్లించుటకు తనాఖదారులు/నోటీసు ఇవ్వడమైనది లేకపోతే ఈ సెక్యూర్డ్ అస్సెట్స్ పైన షెడ్యూల్ ప్రకారం విక్రయించబడును.
కాగోరు బిడ్డర్(లు) బయానా (ఇఎండి) ఆర్‌టిజిఎస్/డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) (కాలమ్ ఇ చూచుట) ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా 23 మార్చి, 2023న సా.04:00 గం.లలోపు దాఖలు చేయాలి. దయచేసి గమనించండి, కాగోరు బిడ్డర్(లు) ఒకవేళ పైన పేర్కొన్న సమయం ప్రకారం వారి ఆఫర్ దాఖలు చేయనట్లయితే అప్పుడు టెండర్ డాక్యుమెంట్‌ల యొక్క సంతకంచేసిన కాపీ ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, 2వ అంతస్తు, 40-1-129/1, ఆర్‌సిసి బిల్డింగ్, మమత గాంధీ రోడ్డు, చంద్రమౌళిపురం, విజయవాడ-520010 లేదా 23 మార్చి, 2023న సా.05:00 గం.లలోపు దాఖలు చేయాలి. బయానా డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) "ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడడ్-ఆక్షన్" పేరిట ఏదైనా జాతీయ/షెడ్యూల్డ్ బ్యాంక్ నుండి విజయవాడ వద్ద చెల్లించాలి.
తనిఖీకి సంబంధించిన ఏదైనా తదుపరి వివరణలకు, వేలం నియమాలు మరియు షరతులు లేదా టెండర్ల దాఖలు, 7021072869 మీద ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌ను దయచేసి సంప్రదించండి.
అధీకృత అధికారి ఎలాంటి కారణం చూపకుండా అన్ని బిడ్‌లు లేదా ఏదైనా తిరస్కారం చేసే హక్కు కలదు. విక్రయం వివరాణత్మక నియమాలు మరియు షరతులు, https://www.icicihfc.com/ దయచేసి చూడండి..

తేది: 07 మార్చి, 2023
ప్రదేశం: విజయవాడ.
అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ

POONAWALLA HOUSING FINANCE
Apna Ghar, Apni Pehchan
పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
రిజిస్టర్డ్ ఆఫీస్: 602, 6వ అంతస్తు, జీరో వన్ ఐటి పార్క్, ఎస్.ఆర్. నెం. 79/1, ఘోర్పాడి, ముంద్వారోడ్డు, పూనే-411036.
SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఈ క్రింద ప్రస్తావించిన రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులైన మీరు మీ యొక్క స్థిరాస్తి తాకట్టు పెట్టడం ద్వారా ఆస్తి సౌకర్యం(లు) పై పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్) "యమ్ హెచ్ ఎఫ్ ఎల్" నుంచి హోమ్‌లోన్/లోన్స్ వినియోగించుకున్నారు. వీటిని తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనారు కావున మీ యొక్క లోన్/లు నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించడమైనది. మొత్తం బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 యొక్క విభాగము 13(2) క్రింద దిగువ పేర్కొనబడిన రుణగ్రహీత/ హామీదారులు యొక్క చివరిగా తెలిసిన చిరునామాకు డిమాండ్ నోటీసు జారీ చేయగా అవి అందజేయబడక తిరిగి వచ్చినందున ప్రత్యామ్నాయ మార్గంగా ఇందులో ఉన్న అంశాలను సెక్యూరిటీ ఇంట్రెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నిభంధనలు, 2002 యొక్క నిబంధన 3(1) తో చదివే చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం ప్రచురించవలసి వచ్చినది. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారులు సెక్యూరిటీలు, బకాయి మొత్తం, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండు నోటీసు తేదీ, అందులో పేర్కొన్న మొత్తం యొక్క వివరాలు ఈ క్రింది వివరించబడ్డాయి.

క్ర. సం	రుణగ్రహీత, సహ-రుణగ్రహీత, హామీదారు పేర్లు మరియు లోను మొత్తం	సెక్యూర్డ్ అసెట్ యొక్క వివరాలు	డిమాండు నోటీసు తేదీ	బకాయి మొత్తం రూ.లో
1.	గుర్రం శివ వరప్రసాద్, రాజ్యలక్ష్మి గుర్రం లోన్ మొత్తం: రూ.25,00,000/- లోన్ నెం. HM/0053/H/17/100074	ఎ.పి., కృష్ణాజిల్లా, మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలో ఉన్న తుల్లూరు మండలం, మండాడం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న మొత్తం ఆ ముక్క మరియు పార్సిల్ సైట్ 239.0 చ.గజాలు. లేదా 200.4 చ.మీటర్లు. తో ఆర్.ఎస్.నం.344/1 లో బేరింగ్ డో.నం.4-91, (టాక్స్ రిసిప్ట్ ప్రకారం డో.నం.4-91, మూల్యాంకనం నం.541) మరియు ప్రస్తుతం గుర్రం శివవరప్రసాద్/ఓ వెంకటేశ్వరరావు స్వాధీనం కింద ఉన్న కవర్‌చేయబడిన డాక్యుమెంట్ నం.792/2016 ఉన్న హద్దులు: తూర్పు: ఉమ్మడి మార్గం, దక్షిణం: గుర్రం సాయి వెంకట కృష్ణ మరియు వడ్లమూడి శ్రీనివాస చౌదరి యొక్క సైట్, పడమర: మోటమర్రి వెంకటేశ్వరరావు యొక్క సైట్, ఉత్తరం: గుర్రం సాయి వెంకటకృష్ణ యొక్క సైట్	08-Feb-23	.రూ. 27,13,551.79/- (ఇరవై ఏడు లక్షల పదమూడు వేల ఐదు వందల యాభై ఒక రూపాయల డెభై తొమ్మిది పైసలు మాత్రమే) తిరిగి చెల్లించే వరకు తదుపరి వడ్డీ @17.75 శాతం పి.ఎతో పొందడం.

ఈ నోటీసు తేదీ నుంచి పైన ప్రస్తావించినట్లుగా డిమాండు చేసిన మొత్తం బకాయిలను భవిష్యత్తు వడ్డీతో పాటుగా 60 రోజులలోగా చెల్లించవలసినదిగా రుణగ్రహీత/లు, సహ-రుణగ్రహీత/లు, హామీదారులైన మీకు సమాచారం ఇవ్వడమైనది. విఫలమైన పక్షంలో దిగువ సంతకందారు చట్టం ప్రకారము పైన ప్రస్తావించిన సెక్యూరిటీ/లను స్వాధీనము చేసుకొనుటకు చర్యలు తీసుకుంటారని తెలియజేయడమైనది. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) ప్రకారం పైన పేర్కొన్న సెక్యూరిటీలను మా అనుమతి లేకుండా విక్రయం లేదా లీజు ఇతర మార్గాల ద్వారా బదాలీ చేయకుండా మీరు నిరోధించబడినారని దయచేసి గమనించగలరు.

ప్రదేశం : ఆంధ్రప్రదేశ్,
తేది: 07.03.2023.
పూనావాలా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున
(గతంలో మాగ్మా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)
అధీకృత అధికారి

సంపాదకీయం

సమ్మిట్ సార్థకత!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నంలో శుక్ర, శని వారాల్లో రెండు రోజులపాటు ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు (గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్- 2023)ను ఆర్భాటంగా నిర్వహించింది. రాష్ట్రంలో పరిశ్రమలు, వ్యాపారాల స్థాపనకు 378 ఒప్పందాలు కుదిరాయని, రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చేస్తున్నాయని, ఆరు లక్షల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం ప్రకటించింది. సమ్మిట్‌కు ముఖేష్ అంబానీ, అదానీ గ్రూపు ప్రతినిధులు, బిర్లా వంటి వారు హాజరైనప్పటికీ ఉత్తర భారతదేశానికి చెందిన పలు కార్పొరేట్‌ల హాజరు, స్పందన నామమాత్రం. ఇతర దేశాల నుంచి విదేశాంగ రాయబార కార్యాలయాల ప్రతినిధులు వచ్చారు తప్ప పెద్దగా విదేశీ కంపెనీలేవీ సమ్మిట్ వైపు కన్నెత్తి చూడలేదు. ఎంబసీ నుంచి వచ్చిన వారు ప్రభుత్వ ప్రతినిధులు అవుతారు తప్ప కంపెనీల ప్రతినిధులుగా భావించలేం. కాగా కుదిరాయంటున్న ఎంఒయులలో ఇప్పటికే పైప్‌లైన్‌లో ఉండి అనుమతులు సాధించినవి, స్థాపించిన సంస్థల విస్తరణకు సంబంధించినవి కూడా ఉన్నాయి. కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తామని ప్రభుత్వం ఇప్పుడు ప్రకటించడం కొస మెరుపు!

సుదీర్ఘ తీరం, అపార ఖనిజ, సహజ వనరులు కలిగిన ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలకు అనుకూలం. విభజన తర్వాత పారిశ్రామికీకరణ లేని రాష్ట్రంగా ఎ.పి. ఉంది. కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఆ పని చేస్తే ఎవ్వరూ వద్దనరు. నాలుగేళ్లపాటు ఊరికినే ఉండి, సరిగ్గా ఎన్నికల సంవత్సరంలో ప్రభుత్వం సమ్మిట్ అనడంపైనే తంటా. అందుకే ప్రచారం కోసమే ఈ హంగామా అనిపిస్తుంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కాన్సెప్టును నయా-ఉదారవాదం ప్రముఖంగా ముందుకు తెచ్చింది. ఆ విధానాలను భుజానికెత్తుకున్న కేంద్ర బిజెపి సర్కారు దానికి పట్టం కట్టింది. దీనిలో కార్పొరేట్లకు దోచిపెట్టడమే పని. ఉద్యోగ కల్పన, శ్రామికుల హక్కులు, చట్టాలు ఇవేమీ ఉండవు. అప్పనంగా భూములు ధారాదత్తం చేస్తారు. అపరిమితమైన రాయితీలిస్తారు. సహజ వనరులను అర్పిస్తారు. తనిఖీలు నిల్. ఇటువంటి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ర్యాంకుల కోసం సమ్మిట్ నిర్వహించినట్లయితే యువతకు, రాష్ట్రానికి ఒనగూడేదేమీ ఉండదు. కార్పొరేట్లకు ఇచ్చిన భూములను బ్యాంకుల్లో తనఖా పెట్టి రుణాలు పొందుతారు. పరిశ్రమ పెట్టరు. రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తారు. విశాఖకు త్వరలో కార్యనిర్వాహక రాజధాని వచ్చేస్తుందని ముఖ్యమంత్రి సమ్మిట్ వేదికపై పునరుద్ఘాటించారు. వాస్తవానికి ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌కు, పరిశ్రమలకు సంబంధం ఉండదు. ఎక్కడ అనుకూలంగా ఉంటే అక్కడ పరిశ్రమలు పెడతారు. మాటికీ విశాఖ- రాజధాని అనడం ఆ ప్రాంతంలో రియల్ బూం పెంచడానికి పనికిరావచ్చు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఉంటే పరిశ్రమలు పెట్టడానికి కొంతైనా ముందుకొస్తారు. హోదా కోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి చేసింది లేదు. విభజన చట్టంలో పొందుపర్చిన విశాఖ మెట్రో, రైల్వే జోన్ వాటిని కేంద్రం విస్మరించింది. ఉన్న ఉక్కు ఫ్యాక్టరీని అమ్ముతోంది. సమ్మిట్‌లో వీటిపై మాట్లాడే నాథుడే లేడు. కానీ విశాఖను అభివృద్ధి చేస్తామని సమ్మిట్ వేదికపై కేంద్ర మంత్రులు వల్లించడం, అందుకు రాష్ట్ర పెద్దలు చప్పట్లు కొట్టడం విడ్డూరం. అంతర్జాతీయ ఆర్థిక నేరగాడు అదానీ గ్రూపునకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్ర తివాచీ పరిచి పోర్టులు, విద్యుత్ ప్రాజెక్టులు సకలం ఇచ్చి వేల ఎకరాలను ధారాదత్తం చేస్తోంది. ఆ ఒప్పందాలను రద్దు చేసి భూములు స్వాధీనపర్చుకోవాలన్న నిరసనలు వెల్లువెత్తగా, విశాఖలో అదానీ డేటా సెంటర్‌కు భూములివ్వడం ప్రభుత్వ వైఖరిని తెలుపుతుంది. గతంలో చంద్రబాబు ప్రభుత్వం ఇలాంటి సమ్మిట్‌లు నిర్వహించింది. వచ్చిన పెట్టుబడులు చాలా తక్కువ. అక్కడక్కడ భూములకు ఫెన్సింగ్‌లు వేశారంతే. ఇప్పుడూ అదే పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే కార్యాచరణపై సర్కారుకు చిత్తశుద్ధి ఉండాలి. నిజానికి విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన పరిశ్రమలు, లభించిన ఉపాధిపై రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం ప్రకటిస్తే బాగుండేది. ఎంఒయులపై పర్యవేక్షణకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ప్రత్యేక కమిటీ అన్నారు సిఎం. గతంలోనూ ఇలాంటి కమిటీలున్నాయి. పెట్టుబడులు రాకుండా కేవలం ఒప్పందాలకే పరిమితం అయితే సమ్మిట్ కేవలం ప్రచారార్భాటానికేననుకోవాల్సి వస్తుంది.

మంచిమాట



అక్షరం

చిగురిస్తే శబ్దమౌతుంది..
తీగ సాగితే వాక్యమౌతుంది
పందిరంత విస్తరిస్తే గ్రంథమౌతుంది
సమస్త వాఙ్మయ సృష్టికి బీజరూపం అక్షరమే

- డా. సి.నారాయణరెడ్డి

మౌలిక వసతుల రంగం పూజనీయమైనదా?

విశ్లేషణ

ప్రభాత్ పట్నాయక్

"భౌతిక మౌలిక వసతుల కల్పన " ప్రతీ దేశంలోనూ అత్యంత అవశ్యమైనదిగా అందరూ పరిగణిస్తారు. దేశాభివృద్ధికి అవసరమైన దానికన్నా ఎప్పుడూ మౌలిక వసతులు తక్కువ మోతాదులోనే ఉంటాయని అందరూ అంగీకరిస్తారు. అందుచేత మౌలిక వసతుల కల్పన రంగంలో ఎంత పెట్టుబడి పెట్టినా అది తక్కువే ఔతుందన్నది వారి అభిప్రాయం. ఈ మాదిరి అభిప్రాయం అభ్యుదయవాదులైన మేధావులు సైతం వ్యక్తం చేస్తారు.

ఈ కారణంగానే మౌలిక వసతుల కల్పన రంగానికి ఎంత కేటాయించినా మామూలుగా ఎవ్వరూ అభ్యంతరం పెట్టరు. ఆ ప్లానుల అమలు సాధ్యమా కాదా అన్న విషయం గురించి, అవి వాస్తవంగా ఆచరణలోకి వస్తాయా రావా అన్న విషయం గురించి, ఆ ప్రాజెక్టులకు కేటాయించిన బడ్జెట్ నంతటినీ ఖర్చు చేయగలుగుతారా లేదా అన్న విషయం గురించి చర్చలు జరుగుతాయే తప్ప అసలు ఆ ప్రాజెక్టులు అవసరమా కాదా అన్న విషయం గురించి చర్చ జరగదు.

ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో మౌలిక వసతుల కల్పన రంగానికి భారీగా కేటాయింపులు పెంచారు. దానిపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా బడ్జెట్‌లో కేటాయించిన మొత్తాన్ని యావత్తూ ఖర్చు చేయలేకపోతున్నారన్న విషయం మీద చర్చ జరిగిందే తప్ప అంత ఎక్కువ మొత్తాన్ని కేటాయించడం ఉచితమా కాదా అన్న దాని మీద జరగలేదు. అంత ప్రాధాన్యతను మౌలిక వసతుల కల్పన రంగానికి ఇవ్వడం ఎందుకన్న అంశం మీద చర్చ లేదు. ఈ రంగాన్ని అత్యంత 'పవిత్రమైన' రంగంగా, ఎవరూ ప్రశ్నించడానికి వీలులేని రంగంగా భావించడం వల్లే ఆ విధంగా జరుగుతోంది.

భౌతిక మౌలిక వసతుల కల్పన ఏ మోతాదులో ఉండాలనేది ఒక దేశం అమలు చేసే ఆర్థికాభివృద్ధి వ్యూహం బట్టి ఉండాలి. అంతే తప్ప ఆయా దేశాల ప్రత్యేక పరిస్థితులతో నిమిత్తం లేకుండా అన్ని దేశాలకూ, అన్ని కాలాలకూ ఒకే విధమైన ప్రాధాన్యతతో మౌలిక వసతుల కల్పన రంగం ఉండకూడదు.

సామ్రాజ్యవాదం విస్తరిస్తున్న కాలంలో పోర్టుల నిర్మాణం అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగంగా ఉండేది. భారతదేశాన్ని సామ్రాజ్యవాదులు ఆక్రమించుకున్నప్పుడు సముద్ర మార్గాల ద్వారా అంతర్జాతీయ వాణిజ్యం జరిగే అవకాశాలు పెరిగాయి. సంపన్న దేశాలకు కావలసిన ముడిపదార్థాలను ఎగుమతి చేయడానికి, సంపన్న దేశాలలో ఉత్పత్తి అయిన సరుకులను మార్కెట్లకు తరలించడానికి పోర్టుల అవసరం చాలా రెట్లు పెరిగింది. అందుకే వలస దేశాల్లో అంతకు ముందెన్నడూ లేనంత ఎక్కువగా పోర్టుల నిర్మాణం అవసరం ముందుకొచ్చింది. అదే పదహారో శతాబ్దంలో పాలించిన షేర్ షా సూరి కూడా తన హయాంలో మౌలిక వసతుల కల్పనకు ఎక్కువ వనరులు కేటాయించాడు. ఐతే అతడు ఎక్కువగా రోడ్ల నిర్మాణానికి కేటాయించాడు. ఎందుకంటే అప్పటి ఆర్థిక వ్యూహంలో రోడ్ల ద్వారా సుదూర వ్యాపారం చేయడం ప్రధాన భాగం అయింది. అంత ప్రాధాన్యత సముద్ర వ్యాపారానికి అతను ఇవ్వలేదు.

> **మన జిడిపిలో కనీసం మూడు శాతం కూడా వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించడం సాధ్యం కాదని, విద్యారంగానికి కనీసం 6 శాతం కూడా కేటాయించడం కుదరదని పాలకులు చెప్తున్నారు. ఆర్థిక వనరుల కొరత కారణంగా ఆ విధమైన కేటాయింపులు చేయడం కుదరడం లేదని వారు అంటున్నారు. అదే మౌలిక వసతుల కల్పన రంగం దగ్గరికి వచ్చేసరికి మాత్రం ఆ మాట అనడం లేదు. నిజానికి ముందు మౌలిక వసతుల రంగానికి అధిక కేటాయింపులు చేసిన తర్వాతనే ఆర్థిక వనరుల కొరత గురించి మాట్లాడడం మొదలుపెడుతున్నారు. ఇలా విద్య, వైద్యం రంగాలను నిర్లక్ష్యం చేయడం అసమానతలను మరింత పెంచే ఆర్థిక వ్యూహంలో భాగమే. ప్రజల సంక్షేమానికి చేయవలసిన ఖర్చును బాగా తగ్గించి అలా మిగిల్చిన వనరులను మౌలిక వసతుల కల్పన రంగానికి కేటాయిస్తున్నారు. అందులో ప్రైవేటు పెట్టుబడిదారులు బాగా దోచుకోవచ్చు.**

పోర్టులకు ఇచ్చినట్టే రైల్వే లైన్ల నిర్మాణానికి కూడా బ్రిటిష్ పాలనా కాలంలో అధిక ప్రాధాన్యతనిచ్చారు. మన దేశంలోని ముడి పదార్థాలను రేవు పట్టణాల వరకూ తరలించడానికి అవి అవసరమయ్యాయి. వాటి నిర్మాణంలో పెట్టుబడులు పెట్టే ప్రైవేటు కంపెనీలకు లాభాలు గ్యారంటీ ఇస్తామని కూడా ప్రకటించారు. ఐతే ఎవరు ఎందుకోసం మౌలికవసతుల కల్పనకు ప్రాధాన్యతనిచ్చినా, అంతిమంగా అది దేశానికి లాభమే కదా ఎప్పటికైనా వాటిని నిర్మించాల్సినదే కదా అని వాదించవచ్చు. ఐతే భవిష్యత్తులో ఎప్పటికో అవసరం కావచ్చు అన్న పేరుతో మనకున్న పరిమితమైన వనరులను ఎక్కువ ఫలితాలు రాబట్టేలా, మన ఆర్థికవ్యూహం సక్రమంగా అమలు జరిగేలా వినియోగించడం మానేసి మౌలిక వనరుల రంగానికే కేటాయించడం సరైనది కాదు. దానివల్ల ఎక్కడ ఉపాధి కల్పన తక్షణం అవసరమో అక్కడ కల్పించడం సాధ్యం కావడం లేదు.

ఇదే కార్ల్ మార్క్స్ అయితే ఉత్పత్తి శక్తుల ఆధునీకరణను ఎప్పుడూ సమర్థిస్తాడు గనుక తక్షణమే ఉపయోగపడని మౌలికవసతుల కల్పన ప్రాజెక్టులకోసం చేసే కేటాయింపులను కూడా బలపరిచివుండేవాడు అన్న అభిప్రాయం కొంతమందిలో ఉంది. ఉదాహరణకు- బ్రిటిష్ వారు భారతదేశంలో రైల్వేల నిర్మాణం చేపట్టినప్పుడు ఆ రైల్వేలు తక్షణమే వలస పాలకుల దోపిడీకి తోడ్పడేవే అయినా దీర్ఘకాలంలో భారత సమాజం ఆధునీకరణకు ఆ రైల్వేలు దోహదం చేస్తాయి గనుక దానిని మార్క్స్ సమర్థించి వుండేవాడు అని వారంటారు. కాని న్యూయార్క్ డైలీ ట్రిబ్యూన్ పత్రికకు మార్క్స్ రాసిన ఒక వ్యాసంలో ఈ తరహా ఆధునీకరణకు పూర్తి వ్యతిరేకతను వెలిబుచ్చాడు. బ్రిటిష్ సామ్రాజ్యవాదులు ఇండియాలో నిర్మిస్తున్న రైల్వేలు భారతీయులకు ఎందుకూ పనికిరావు అని కూడా అన్నాడు. అయితే...దానర్థం రైల్వేలు అసలు ఏ మాత్రమూ భారతీయులకు ఉపయోగపడవు అన్నట్టుగా మనం తీసుకోకూడదు. రైల్వేలు ప్రస్తుతం భారతీయులకు ఉపయోగకరంగా ఉండడమే కాదు, వాటిని ప్రారంభించిన తొలి దినాల్లో కూడా మనకు ఉపయోగపడ్డాయన్నది వాస్తవం. ఆ కాలంలో మన దేశ వనరులను కొల్లగొట్టడం కోసమే వాటిని ప్రారంభించి వుండొచ్చు. కానీ అవి భారతీయులకు ఎందుకూ పనికిరావు అని చెప్పడం కొంత అతిగా ఉంది. అయితే ఇక్కడ మార్క్స్ నొక్కిచెప్పదలచుకున్న అంశం వేరు. ఆనాటి కాల మాన పరిస్థితుల్లో భారతీయులకు రైల్వేల నిర్మాణం అంత ప్రాధాన్యత కలిగిన అంశం కాదు. అది అప్పటి వలస పాలకులకు ప్రాధాన్యత కల అంశం. అందుకే వాటి నిర్మాణం చేపట్టడం జరిగింది. అందుకోసం ఇక్కడి వనరులను కూడా ఎక్కువగా ఖర్చు చేయడం జరిగింది. అదే భారతీయులకే స్వేచ్ఛ ఉండివుంటే వారు ఆనాడు అంతంత భారీ వనరులను రైల్వేలకోసం కేటాయించి వుండేవారు కాదు.

మౌలిక వసతుల స్థాయి ఒక దేశంలో ఎప్పుడైనా, అప్పటి అవసరాలకన్నా కొంత తక్కువగానే ఉంటుంది. ఎప్పటికప్పుడు పెట్టుబడులు పెట్టి ఆ కొరతను అధిగమించాల్సివుంటుంది. అయితే ఎంత మోతాదులో ఆ పెట్టుబడులు ఉండాలి అన్నది ఆనాడు ఆ దేశం రూపొందించుకున్న ఆర్థికాభివృద్ధి వ్యూహం బట్టి నిర్ణయించబడాలి. అంతే తప్ప ఎంత ఎక్కువ పెట్టుబడి మౌలికవసతుల కల్పన రంగంలో పెట్టినా అది తక్కువే అన్న దృక్పథం కూడదు.

ప్రస్తుతం నయా ఉదారవాద దశలో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ పరిస్థితి ఒక ప్రత్యేకమైన డిమాండ్‌ను సృష్టించింది. ఆ డిమాండ్ వ్యక్తమైన ఒకానొక రూపం విమానయాన రంగంలో రద్దీ విపరీతంగా పెరగడం. ఈ రద్దీకి తగినట్టు విమానాశ్రయాలను ఆధునీకరించడం, కొత్తవి నిర్మించడం, పాత వాటిని పునరుద్ధరించడం వంటివి చేపట్టడం అవసరమైంది. ఆ విధంగా చేయకపోతే రద్దీ మరింత పెరిగిపోయేది, ప్రయాణీకులు మరింతగా ఇబ్బందులు పడేవారు. ఈ వాస్తవ పరిస్థితిని చూపించి విమానాశ్రయాల నిర్మాణానికి ఎక్కువ పెట్టుబడులు కేటాయించడాన్ని సమర్థించుకోవచ్చు. ఇటువంటి కేటాయింపులను ఎవరూ వ్యతిరేకించరు. అది ప్రభుత్వ రంగంలో జరిగినా, లేక ప్రైవేటు పెట్టుబడులతో జరిగినా అందుకు అభ్యంతరం వ్యక్తం కాదు. కానీ ఈ పెట్టుబడుల కేటాయింపు అనేది ఖచ్చితంగా నయా ఉదారవాద ఆర్థిక వ్యూహానికి తగినట్టుగా ఉంది. అదే ఈ దేశంలో ఆర్థిక సమానత్వం సాధించే లక్ష్యంతో వేరే ఆర్థిక వ్యూహం చేపడితే అప్పుడు విమాన ప్రయాణాలకు డిమాండ్ తక్కువగా ఉంటుంది. విమానాశ్రయాల వద్ద రద్దీ తక్కువగా ఉంటుంది. అప్పుడు వాటిని ఆధునీకరించడం కోసం ఇంత భారీగా కేటాయింపులు చేయనవసరం ఉండదు.

ఆర్థిక వ్యూహానికి, మౌలిక వసతుల రంగానికి కేటాయింపులు పెంచాలన్న డిమాండ్‌కి ఏ సంబంధమూ లేదన్న వైఖరి తీసుకోవడం ద్వారా ఆ డిమాండ్ వర్గ స్వభావాన్ని మరుగు పరుస్తున్నారు. అంటే మౌలిక వసతుల కల్పనకు కేటాయింపులు పెంచాలన్న డిమాండ్ కూడా వర్గ డిమాండ్ గానే పరిగణించాలి. ఆ డిమాండ్ అతి పవిత్రమైనదనో, వర్గాలకు అతీతమైనదనో అనుకుంటే అప్పుడు జరుగుతున్న అభివృద్ధి వర్గ స్వభావాన్ని మనం గుర్తించలేము.

మన జిడిపిలో కనీసం మూడు శాతం కూడా వైద్య ఆరోగ్య రంగానికి కేటాయించడం సాధ్యం కాదని, విద్యారంగానికి కనీసం 6 శాతం కూడా కేటాయించడం కుదరదని పాలకులు చెప్తున్నారు. ఆర్థిక వనరుల కొరత కారణంగా ఆ విధమైన కేటాయింపులు చేయడం కుదరడం లేదని వారు అంటున్నారు. అదే మౌలిక వసతుల కల్పన రంగం దగ్గరికి వచ్చేసరికి మాత్రం ఆ మాట అనడం లేదు. నిజానికి ముందు మౌలిక వసతుల రంగానికి అధిక కేటాయింపులు చేసిన తర్వాతనే ఆర్థిక వనరుల కొరత గురించి మాట్లాడడం మొదలుపెడుతున్నారు. ఇలా విద్య, వైద్యం రంగాలను నిర్లక్ష్యం చేయడం అసమానతలను మరింత పెంచే ఆర్థిక వ్యూహంలో భాగమే. ప్రజల సంక్షేమానికి చేయవలసిన ఖర్చును బాగా తగ్గించి అలా మిగిల్చిన వనరులను మౌలిక వసతుల కల్పన రంగానికి కేటాయిస్తున్నారు. అందులో ప్రైవేటు పెట్టుబడిదారులు బాగా దోచుకోవచ్చు.

దేశ ఆర్థిక వ్యూహాన్ని మార్చినప్పుడు పాలకులు చెప్పే వాదనలు పని చేయవు. అయితే ఆర్థిక వ్యూహం మారాలంటే అందుకు శ్రామిక వర్గ ప్రజానీకాన్ని యావత్తూ సంఘటితం చేసి కదిలించగలగాలి. అంతా ఎందుకు కదిలి పోరాడాలో ఆ శ్రామిక వర్గానికి అర్థం కావాలంటే వారికి ఈ మౌలిక వసతుల కల్పన రంగానికి చేస్తున్న అధిక కేటాయింపుల వెనుక ఉన్న వర్గ వ్యూహం ఏమిటో బోధపరచాలి.

(స్వేచ్ఛానుసరణ)

మండలి ఎన్నికల్లో 'అధికార' అక్రమాలు!

సందర్భం

వి.రాంభూపాల్

గెలవాలనుకోవడం తప్పుకాదు, ఎలాగైనా గెలవాలనుకోవడమే అసలు తప్పు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల్లో అధికార వైసిపి 'ఎలాగైనా' అన్నీ గెలవాలనుకుంటోంది. గత ఎన్నికల నాడు ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజా విశ్వాసాన్ని పొందడం ద్వారా గెలవొచ్చు. కానీ అధికారాన్ని అడ్డుపెట్టుకొని అనేక అక్రమ మార్గాల ద్వారా గెలవాలనుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం. ఇచ్చిన హామీల్లో 98.2 శాతం అమలు చేశామంటున్న వైసిపి నేతలు కేవలం ఐదు స్థానాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల విషయంలో ఇంతగా ఎందుకు ఆందోళన పడుతున్నారు? ఓటర్ల చేర్పింపు దగ్గర నుండి ఇప్పటి వరకు వరుసగా అనేక అక్రమాలకు ఎందుకు పాల్పడుతున్నారు? అధికార యంత్రాగాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేయడం, ఎన్నికల నిబంధనలను యథేచ్ఛగా ధిక్కరించడం, చివరికి ముఖ్యమంత్రే నేరుగా తమ పార్టీ ఎంఎల్‌ఏ, ఎంఎల్‌సి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీల సమావేశం జరిపి ఎమ్మెల్సీ స్థానాలన్నీ గెలిచి తీరాల్సిందేనని ఎందుకు ఆజ్ఞాపించారు.? అధికార పార్టీ ...పట్టభద్రులకు, గురువులకు భయపడుతుందా? నిష్పక్షపాతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగితే తమ పాలనా వైఫల్యాలు బహిర్గతమవుతాయని భయమా?

అధికార పార్టీ అక్రమాలు

అధికార పార్టీ నేతలు ఓటర్ల చేర్పింపు దగ్గర నుండి అక్రమాల వరద పారిస్తున్నారు. ఓట్ల నమోదు ప్రక్రియలో వాలంటీర్లు పాల్గొనరాదని ఎన్నికల కమిషన్ ఆదేశాలిచ్చింది. అయితే అన్ని స్థానాల్లోనూ అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల వల్ల వాలంటీర్లు ఇల్లిల్లు తిరిగి అప్లికేషన్ ఇవ్వడం, సర్టిఫికెట్లను సేకరించడం, గజిటెడ్ అధికారి సంతకాలు లేకుండానే సచివాలయాల్లో అప్‌లోడ్ చేయడం లాంటి వాటిని చేశారు. టీచర్ ఎమ్మెల్సీ ఓట్ల నమోదుకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది మూడు సంవత్సరాల సర్వీసు, మరియు ఆరు సంవత్సరాల పిఎఫ్ చెల్లింపు వుండాలని ఎన్నికల సంఘం నిబంధనలున్నాయి. వీటిని ఉల్లంఘించి అధికార పార్టీ వారికి చెందిన ప్రైవేట్ విద్యాసంస్థల్లో భారీ సంఖ్యలో నకిలీ ఓట్లను చేర్పించారు. డిఇఓల సంతకాలు కూడా ఫోర్జరీ చేశారు. రాత్రికి రాత్రే భారీగా ఓట్లు నమోదయ్యాయి. తూర్పు రాయలసీమ గ్రాడ్యుయేట్‌కు సంబంధించి నవంబర్ 5 నాటికి 1,98,695 ఓట్లు నమోదు కాగా, 7వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు 2,81,301, రాత్రి 12 గంటలకు 4,17,244 ఓట్లు నమోదయ్యాయి. అలాగే ఇదే స్థానంలో టీచర్ ఎమ్మెల్సీకి 5వ తేదీ నాటికి 12,815 నమోదు కాగా, 7వ తేదీ సాయంత్రం నాటికి 16,366, రాత్రి 12 గంటలకు 26,403 ఓట్లు నమోదు అయ్యాయి. పశ్చిమ రాయలసీమ, ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ స్థానాల్లోనూ ఇదే పరిస్థితి. గంటల వ్యవధిలో ఇంత పెద్ద సంఖ్యలో ఓట్లు నమోదు కావడం వెనుక ఖచ్చితంగా పాలక వర్గ పార్టీల నేతలదే కీలక పాత్ర.

ఓటర్ల నమోదులో పెద్ద సంఖ్యలో అక్రమాలు జరిగినట్లు లెక్కలు స్పష్టంగా చెబుతున్నా పాలకులకు ఈ నమోదు సంతృప్తినివ్వలేదు. విచ్చలవిడి అక్రమాలను అంగీకరించని అధికారులను బదిలీ చేశారు. ఒకవైపు నవంబరు 7వరకు ఓటర్ల నమోదు జరుగుతున్న సమయంలోనే నవంబర్ 3వ తేదీ ఆకస్మికంగా నెల్లూరు, అనంతపురం డిఇవోలను బదిలీ చేశారు. ప్రైవేట్ ఉపాధ్యాయులకు సంబంధించిన అన్ని రికార్డులు డిఇవోల దగ్గరే వుంటాయి. వీరే ఆయా సర్వీసు సర్టిఫికేట్లను ధృవీకరించాల్సి ఉంది. రాయలసీమ జిల్లాల విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్‌ను ఇలాగే బదిలీ చేశారు. భారత ప్రజాప్రాతినిధ్య చట్టం 1950 సెక్షన్ 13 'ఓటర్ల నమోదుకు సంబంధించిన ప్రక్రియ జరుగుతున్నప్పుడు దానితో సంబంధం ఉన్న అధికారులను ఎట్టి పరిస్థితుల్లోనూ బదిలీ చేయరాదు' అని స్పష్టంగా చెపుతోంది. కానీ రాష్ట్రంలో ఈ చట్టం తుంగలో తొక్కబడింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు, రాజకీయ పార్టీలు, వివిధ ప్రజాసంఘాలు దేశ, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు ఫిర్యాదు చేసినా దిక్కులేదు.

అధికార యంత్రాగం దుర్వినియోగం

కృష్ణా, గుంటూరు జిల్లాల అధికార పార్టీ టీచర్ ఎమ్మెల్సీ భర్త రాష్ట్రస్థాయి విద్యాశాఖాధికారి. ఆయనను ఎన్నికలు జరుగుతున్న రాయలసీమ జిల్లాలకు తీసుకురావడం కోసం అక్కడున్న ఆర్‌జెడిని బదిలీచేశారు. ఇన్‌ఛార్జీ ఆర్‌జెడి ప్రతాపరెడ్డి ఇక్కడికి రావడమే రాజకీయ లక్ష్యంతో వచ్చారు. ఒక వైపు టీచర్ స్థానానికి జరుగుతున్న ఈ ఎన్నికల్లో టీచర్లు ప్రచారం చేయకూడదని ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. మరో వైపు ఆర్‌జెడి హోదాలో ప్రతాపరెడ్డి ఎన్నికలు జరుగుతున్న అన్ని జిల్లాల్లో పర్యటిస్తూ పాఠశాలల హెడ్‌మాస్టర్స్, కస్తూరిబా స్కూల్ ఎఓ లు, జిల్లా విద్యాధికారులతో విద్యా సమీక్షల పేరిట పగలు, రాత్రి రాజకీయ నాయకులకంటే బరితెగించి ప్రచారం చేశాడు. అనంతపురంలో రాత్రి ఓ స్వచ్ఛందసంస్థ గెస్ట్‌హౌస్‌లో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం, ప్రభుత్వ స్కూల్స్ టీచర్లతో జరిగిన పార్టీలో పాల్గొన్నారు. దీన్ని అడ్డుకున్న వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై పోలీసులు..హత్యాయత్నం కేసు పెట్టారు. అంతా అయిన తరువాత... అన్నట్లు ప్రతాపరెడ్డి హెడ్‌క్వార్టర్ వదలి వెళ్లరాదని ఎన్నికల సంఘం ఆదేశించింది. ఆంధ్ర యూనివర్శిటీ వి.సి ఏకంగా అధికార పార్టీ నాయకులతో కలిసి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాన్ని, అధ్యాపకులను అదిరించి, బెదిరించే ప్రయత్నం చేశారు. ప్రశ్నించేందుకు వెళ్లిన ప్రజాసంఘాల కార్యకర్తలను చూసి వి.సి, రిజిస్ట్రార్ దొడ్డిదారిన జారుకున్నారు. ఉపాధ్యాయులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే సస్పెన్షన్ తో పాటు, ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అన్నమయ్య జిల్లా విద్యాధికారి సర్క్యులర్ ఇచ్చారు. ఎన్నికల ప్రచారం జరిగిందనే సాకుతో ఒక పాఠశాలలోని 17 మంది ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులిచ్చారు. కరపత్రం పంచినందుకే కాదు, తీసుకున్నందుకు కూడా టీచర్లను సస్పెండ్ చేస్తామంటున్నారు. అనంతపురం జిల్లాకు చెందిన మంత్రి నేరుగా తన నియోజకవర్గంలోని కంబదూరు పాఠశాలలో తమ పార్టీ అభ్యర్థికి మద్ధతుగా ప్రచారం చేశారు. రాష్ట్రంలో చాలామంది ఎంఎల్‌ఏలు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బందిని పిలిపించుకొని బెదిరింపులకు పాల్పడుతున్నారు.

ఫిబ్రవరి 9 నుండి రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో వుంది. అయినా గత నెల 24, 25 తేదీల్లో 'సిటిజన్ అవుట్ రీచ్ ప్రోగ్రాం' పేరుతో సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లతో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల అమలుపై అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించింది. పాయింట్ ఆఫ్ కాంటాక్ట్స్ (పి.ఒ.సి) పేరుతో ఒక్కో పోలింగ్‌బూత్‌కు 10మంది చొప్పున వైసిపి కార్యకర్తలను నియమించి ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు, పోలింగ్ రోజున తమ పార్టీ కార్యకర్తల ద్వారా అక్రమాలు చేపట్టేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఇంత జరుగుతున్నా ఎన్నికల సంఘం మౌనంగా వుండడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదం.

విశాఖలో ఏయు విసి, ఇతర అధికారులు పాల్గొన్న సమావేశం

ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకత

ఉద్యోగ, కార్మిక, ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించిన వైసిపి ఇంత త్వరగా ఆయా వర్గాలనుండి ఎందుకు దూరమైందో, అందుకు మూలమైన కారణాలను పరిష్కరించే దిశగా ప్రభుత్వ చర్యలు లేవు. అధికార దర్పాన్ని ఉపయోగించి నిరసన నోళ్లు మూపిద్దామని, అధికార బలప్రయోగంతో ఎన్నికల్లో గెలుద్దామని ప్రభుత్వ నేతలు భావిస్తున్నారు. ఉద్యోగులకు మరింత ఆర్థిక ప్రయోజనం చేకూర్చే పిఆర్‌సి ఇస్తామని, సిపిఎస్ ..వారంరోజుల్లోనే రద్దు చేస్తామని, సకాలంలో డి.ఎ ఇస్తామని, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నూతన ఉద్యోగాలు ఇస్తామని, స్కీంవర్కర్స్ సమస్యలు పరిష్కరిస్తామని ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. కానీ ఇవేమీ అమలు కాలేదు. పైగా ఉద్యమించిన ఉపాధ్యాయులు, ఉద్యోగులపై దుష్ప్రచారం చేశారు. తప్పుడు కేసులు బనాయించారు. . వీటన్నింటి ప్రభావం ఈ ఎన్నికల్లో ప్రతిబింబిస్తుంది. అందుకే అక్రమాలకు సిద్ధమయ్యారు.

ప్రధాన ప్రతిపక్షం టిడిపి ఈ ప్రభుత్వ విధానాల వైఫల్యాల గురించి ఏనాడూ మాట్లాడదు. వ్యక్తిగత విమర్శలతోనే రెండు పార్టీలు ప్రజాసమస్యలను పక్కదారి పట్టిస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయాన్ని వైసిపి, టిడిపి ప్రశ్నించడం లేదు. అందుకే ఈ రెండు పార్టీలు ఒకదానికొకటి ప్రత్యామ్నాయం కాదు. శాసనమండలిలో పిడిఎఫ్ ఎంఎల్‌సిలు ప్రజా ప్రత్యామ్నాయ విధానాల అమలు కోసం నినదించారు. పాలక పార్టీ విధానాలపై ప్రశ్నించారు, నిలదీశారు. పోరాడుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజల పక్షాన నిలిచారు. విలువలతో కూడిన రాజకీయాలను ఆచరించి చూపారు. వారిని బలపరచి గెలిపించడమే నిజమైన ప్రత్యామ్నాయం.

- వ్యాసకర్త సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు

కవిత్వం

ర్యాగింగ్ భూతం !

యాడ నుంచి వచ్చిందో
ఈ పైశాచిక ప్రవర్తన
సాటివారిని వేధించే
"ర్యాగింగ్" భూతం !.
తనలో తానే తొంగిచూడలేని
అగాధాలను చూస్తూ
చీకటి తీవెల వీణను మీటుతున్న
ఓ విద్యార్థీ !
విద్యనర్థించాలి కానీ
సాటివారి ప్రాణాలను కాదు.

- వేమూరి శ్రీనివాస్, తాడేపల్లిగూడెం
9912128967

జనవాక్యం

నేరస్తులకు శిక్షలేవి?

రాష్ట్రంలో రోజు రోజుకీ మహిళలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయి. అయినా నేరస్తులకు శిక్షలు పడిన దాఖలాలు మగ్యం ! ముఖ్యమంత్రి గారు అసలు చట్టమే కాని ' దిశ ' పకడ్బందీగా అమలు చేస్తామని మూడు సంవత్సరాల నుంచి ఊదరగొడుతున్నారు. హడావిడిగా 2019వ సంవత్సరంలో ప్రచారం కోసం తీసుకువచ్చిన బిల్లులో అనేక లోపాలు ఉండడంతో కేంద్రం ఆమోదించలేదు.ఆ తర్వాత ఆ బిల్లును పట్టించుకోకుండా వదిలేసి, లేని చట్టాన్ని అమలు చేస్తామని చెప్పడం హాస్యాస్పదం, బాధ్యతారాహిత్యం కూడా !

జి.భారతీదేవి,
ఏలూరు,

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ : editpageps@ gmail.com

త్రిపురలో బిజెపి ఆటవిక దాడులు

- ప్రజలపై దారుణ హింసాకాండ
- పలు ఇళ్లు, వాహనాలకు నిప్పు
- గోవులనూ వదిలిపెట్టలేదు
- రబ్బర్ తోటల ధ్వంసం
- ప్రజల జీవనోపాధులు సర్వనాశనం
- ప్రతిపక్ష పార్టీలు, సిఐటియు, ఎఐకెఎస్ కార్యకర్తలే టార్గెట్

ధ్వంసం చేసిన ఎఐకెఎస్ కార్యకర్త ఇళ్లు

జుబరాజ్ నగర్‌లో దగ్ధం చేసిన రబ్బరు తోటలు

అగర్తల : త్రిపుర అసెంబ్లీ ఎన్నికల అనంతరం బిజెపి గూండాలు పెద్దయెత్తున ఆటవిక దాడులకు పాల్పడుతున్నారు. అధికార దుర్వినియోగం, ధనబలాన్ని ఎంతగా ప్రయోగించినప్పటికీ చావు తప్పి కన్ను లొట్టబోయిన చందంగా అతి స్వల్ప మెజారిటీతో బయటపడిన బిజెపి, ఆ ఉక్రోషంతో రాజకీయ ప్రత్యర్థులపైన, కార్మిక, కర్షక సంఘాల కార్యకర్తలపైన ఎన్నికల ఫలితాలు వెలువడిన మరు క్షణం నుంచే హింసాత్మక దాడులు ప్రారంభించింది. ఇప్పటికీ ఈ దాడులను కొనసాగిస్తూనే ఉంది. త్రిపుర ప్రజల జీవనోపాధులను తీవ్రంగా దెబ్బతీస్తున్నది. తద్వారా రాష్ట్రంలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించింది. మరీ ముఖ్యంగా గ్రామాల్లో ఈ దాడులు తీవ్రత ఎక్కువగా ఉంది. బిజెపి హింసాగ్నికి గ్రామీణ ప్రాంతాల్లో వందలాది ఇళ్ళు కాలి బూడిదయ్యాయి. పాడి పరిశ్రమ, కోళ్ల ఫారాలు, రబ్బర్‌తోటలు, పంటలు నాశనమయ్యాయి. బిజెపి గూండాలు చివరికి ఆవులను కూడా వదిలిపెట్టలేదు. గోశాలలకు నిప్పుపెట్టడంతో పాలిచ్చే ఆవులు సైతం ఆ అగ్నికీలల్లో చిక్కుకుని సజీవ దహనమయ్యాయి. ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నాటి నుంచి ఇప్పటివరకు త్రిపురలో ఇలాంటి హింసాత్మక సంఘటనలు 668 దాకా జరిగాయి. ఎఐకెఎస్, సిఐటియు, కార్యాలయాలను, కార్యకర్తల ఇళ్ళను లక్ష్యంగా చేసుకుని బిజెపి గూండాలు సాగించిన అకృత్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. సిఐటియుకి చెందిన త్రిపుర మోటార్ శ్రామిక్ యూనియన్ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. అఖిల భారత కిసాన్ సభకి చెందిన రాష్ట్ర కమిటీ సభ్యులతో సహా కీలక కార్యకర్తల ఇళ్లపైన, కార్యాలయాలపైన పాలక పార్టీ గూండాలు యథేచ్ఛగా దాడులు చేశారు. ఈ దాడుల్లో తీవ్రంగా గాయపడిన కార్యకర్తలు ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్సపొందుతున్నారు. గాయపడినవారిలో ఎఐకెఎస్ నేతలు - శంకర్ దేవ్‌నాథ్ (మేఖలీపారా) కాళీంద్ర నాథ్, అజయ్ నాథ్(ఖేయార్‌పూర్ నియోజకవర్గం), బ్రజాపూర్‌కి చెందిన అమర్ దేవ్‌నాథ్, మధ్య లగ్జింబిల్‌కి చెందిన మనీర్ హుస్సేన్, ఫునియామారాకి చెందిన రఫిక్ ఇస్లామ్, గోపాల్ దేవ్‌నాథ్, దులాల్ దేవ్‌నాథ్, బిషాల్‌ఘర్ నియోజకవర్గంలోని పరిమళ్ చౌక్ హమోనికి చెందిన సుఖ్‌లాల్ దేవ్‌నాథ్ తదితరులు ఉన్నారు. ఇంత జరుగుతున్నా పోలీసుల్లో కించిత్ చలనం కూడా లేదు.

జుబరాజ్‌నగర్ నుండి కొత్తగా ఎన్నికైన ఎంఎల్‌ఎ, త్రిపుర కిసాన్ సభ రాష్ట్ర కమిటీ సభ్యుడు శైలేంద్ర నాథ్‌కి చెందిన చిన్న రబ్బర్ తోటను బిజెపి మూకలు పూర్తిగా ధ్వంసం చేశాయి. శైలేంద్ర నాథ్‌కు ఈ రబ్బర్ తోట ఒక్కటే ఆదాయ వనరు. అలాగే, బాక్సానగర్‌లోని నిధిర్ లస్కర్, ప్రదీప్ దాస్‌ల రబ్బర్ తోటలు కూడా బిజెపి గూండాల దాడుల్లో ధ్వంసమయ్యాయి. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో 508 పైగా రబ్బర్ తోటలు ధ్వంసమయ్యాయి.

చాండిపూర్ సిపిఎం అభ్యర్థి కృష్ణేందు చౌదరి ఇంటిని ఈ మూకలు కూల్చేశాయి. మాజీ ఎంఎల్ఎ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, త్రిపుర గణ ముక్తి పరిషత్ ప్రధాన కార్యదర్శిపైన, ఆయన వ్యక్తిగత అంగరక్షకుడిపైన దాడి చేశారు. ఓడిపోయిన బిజెపి అభ్యర్థి తుఫాజల్ హుస్సేన్ అనుచర గణం ఎఐకెఎస్ కార్యకర్తలు అసీస్ సర్కార్, సురేష్ బర్మన్, అజిత్ బర్మన్‌ల ఇళ్లపై దాడి చేశారు. సామాన్లన్నిటిని బయటపడేసి ఇళ్లకు నిప్పు పెట్టారు. అలమిన్, అబూనబి, రోషన్ అలీ దుకాణాలు, ప్రబీర్ బిశ్వాస్ పుస్తకాల దుకాణం కూడా లూటీ చేశారు. ఖేయార్‌పూర్‌కి చెందిన సంగీత వాయిద్యకారుడు, ప్రముఖ కళాకారుడు మాణిక్ దాస్ ఇల్లును మూడు రోజుల క్రితం పూర్తిగా ధ్వంసం చేశారు. ఇలా వివరించుకుంటూ పోతే అదొక ఉద్గ్రంథమే అవుతుంది.. తుఫాజల్ హుస్సేన్ నాయకత్వంలోని పాలక పార్టీ క్రిమినల్ గ్యాంగ్‌లు రహింపూర్ మార్కెట్, మాణిక్య మార్కెట్, పుతియా మార్కెట్, మాటినగర్ మార్కెట్, బాక్సానగర్ మార్కెట్‌లను ధ్వంసం చేశాయి. కమలానగర్, అమండా బజార్ మార్కెట్‌లను బలవంతంగా మూసివేయించారు. నెంబర్ ప్లేట్లు లేకుండా కార్లు, ఇతర వాహనాలు ఉపయోగించి ఈ విధ్వంసకాండకు పాల్పడుతున్నారు. ఎఐకెఎస్‌ను దెబ్బతీయడమే లక్ష్యంగా ఆ సంఘం బలంగా ఉన్న ఈ ప్రాంతాలను తమ దాడులకు లక్ష్యంగా అవి ఎంచుకున్నాయి.

అఖిల భారత కిసాన్ సభ మాజీ సహాయ కార్యదర్శి, ఎఐకెఎస్ ప్రస్తుత కేంద్ర కౌన్సిల్ సభ్యులు జితేంద్ర చౌదరి కాకుండా మరో ముగ్గురు రాష్ట్ర కమిటీ సభ్యులు షామ్‌సల్ హక్, ఇస్లాముద్దీన్, శైలేంద్ర నాథ్ కొత్త అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

త్రిపురలో దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు ఎఐకెఎస్ డిమాండ్

త్రిపురలో తమ కార్యకర్తలు, సభ్యులపై బిజెపి దుండగులు సాగిస్తున్న ఆటవిక హింసాకాండపట్ల ఎఐకెఎస్ తీవ్ర ఆగ్రహాన్ని, నిరసనను వ్యక్తం చేసింది. రాష్ట్రంలో శాంతిని నెలకొల్పేందుకు, ఎన్నికల అనంతర హింసాకాండను అంతమొందించేందుకు తక్షణమే జోక్యం చేసుకోవాలని ఎఐకెఎస్ ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేసింది. ఈ హింసకు బాధ్యులైన వారందరినీ అరెస్టు చేసి, ప్రజల జీవితాలకు, వారి జీవనోపాధులకు భద్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని త్రిపుర చీఫ్ సెక్రటరీని, పోలీసు యంత్రాంగాన్ని డిమాండ్ చేసింది. ఈ తరహా నిరంకుశవాదం, అప్రజాస్వామికవాదం, అమానవీయ ప్రవర్తనాశైలిని ఏ మాత్రమూ సహించలేమని ఎఐకెఎస్ అధ్యక్ష కార్యదర్శులు విజూ కృష్ణన్, అశోక్ ధావలేలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దారుణమైన హింసా కాండ బాధితులకు సంఘటిత రైతాంగ, కార్మికోద్యమం పూర్తి సంఘీభావాన్ని ప్రకటించింది. రైతులు, కార్మికులు ముందుకు వచ్చి ఈ హింసను ప్రతిఘటించాలని, విస్తృతమైన నేరాలకు పాల్పడిన వారందరిపై కఠినమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేలా ఒత్తిడి తేవాలని వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

పశువులతో సహా కాల్చివేసిన షెడ్లు

ఆటవిక హింసను తక్షణమే ఆపాలి: సిఐటియు

త్రిపురలో ఎన్నికల అనంతరం బిజెపి సాగిస్తున్న ఆటవిక హింసాకాండను సిఐటియు తీవ్రంగా ఖండించింది. ప్రభుత్వం జోక్యం చేసుకుని ఈ హింసను తక్షణమే ఆపాలని అది డిమాండ్ చేసింది. సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్‌సేన్ సోమవారం నాడు ఢిల్లీలో ఈ మేరకు ఒక ప్రకటన విడుదలజేశారు. రాష్ట్రంలో హింసను అరికట్టి, సాధారణ పరిస్థితులు పునరుద్ధరించాలని, అందరికీ రక్షణ కల్పించాలని, ప్రజాస్వామిక హక్కులను కాపాడాలని కోరారు. కార్మికుల కష్టార్జితంతో కట్టుకున్న యూనియన్ కార్యాలయాలను బిజెపి గూండాలు ధ్వంసం చేశారని తపన్‌సేన్ విమర్శించారు. అతి స్వల్ప మెజారిటీతో గెలుపొందడం, పైగా తన ఓటు బ్యాంక్ క్షీణించడం వంటి కారణాలు బిజెపి నేతలను తీవ్ర నిరాశపరిచాయని,ఆ నిరాశా నిస్పృహలతోనే వారు ఈ ఆటవిక దాడులకు తెగబడ్డారని తపన్‌సేన్ పేర్కొన్నారు. ప్రభుత్వం, రాజ్యాంగపరంగా సంక్రమించిన బాధ్యతలను నెరవేర్చి, శాంతి భద్రతల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఫాసిస్టు తరహా దాడులకు వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని దేశవ్యాప్తంగా ఉన్న సిఐటియు శ్రేణులకు, యూనియన్లకు ఆయన విజ్ఞప్తి చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆంధ్రా Andhra | కార్పొరేషన్ Corporation
భవానిపురం శాఖ,
భవానిపురం, విజయవాడ.
ఫోన్: 0866-2972540.

స్వాధీనత ప్రకటన (రూల్ 8(1)) (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం 54 / 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3 తో చదవబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భవానిపురం శాఖ** అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు **తేది. 01-12-2022** న డిమాండ్ నోటీసు జారీచేసి సదరు నోటీసు అందుకున్న తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన బకాయి **రూ.29,94,248.50** పై (**అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల తొంభై నాలుగు వేల రెండు వందల నలభై ఎనిమిది రూపాయల యాభై పైసలు మాత్రమే**) చెల్లించవలసినదిగా ఋణగ్రహీత మరియు హామీదారులను కోరియున్నారు. **శ్రీ దైత హరినాథ్ కుమార్ శర్మ.**

సదరు మొత్తాన్ని చెల్లించుటలో ఋణగ్రహీతల మరియు తనఖాదారు విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8 తో చదువబడే సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద దిగువ వివరించిన స్థిరాస్తిని దిగువ సంతకందారు **తేది. 06-03-2023** న స్వాధీనం చేసుకొన్నారని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలుపడమైనది.

ఈ స్థిరాస్తితో ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని, ఏవేని లావాదేవీలు జరిపిన యెడల అవి **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** వారికి బకాయి మరియు దానిపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలకు బద్ధులై ఉంటారని ముఖ్యంగా ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది. ఋణగ్రహీతలు సెక్యూర్డు ఆస్తులు విడిపించుకొనుటకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8)లోని నిబంధనలు గమనించగలరు.

స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-1: యన్.టి.ఆర్ జిల్లా, గొల్లపూడి గ్రామం మరియు పంచాయతి, ఆర్.యస్.నెం.195/ఏ3, 195/బి మరియు 196/1డి2, అసెస్మెంట్ నెం.11860, 400.44 చ.గ.లలో ప్లాట్ నెం.128, ప్లాట్ నెం. 129, డి.నెం.22-17/3 లో అవిభాజ్యపు మరియు అనిశ్చితపు వాటా గల 23.00 చ.గ.ల ఇంటి స్థలం ఈ దిగువ హద్దులలో **తూర్పు:** 33 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ప్లాట్ నెం.127, **పడమర:** ప్లాట్ నెం.123 మరియు 122, **ఉత్తరం:** ప్లాట్ నెం.130. షెడ్యూల్-2: యన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, గొల్లపూడి, సాయి బాబా గుడి దగ్గర, సాయి నివాస్ అపార్ట్‌మెంట్, రెండవ అంతస్తులో 740 చ.అ.ల ప్లింత్ ఏరియా, 130 చ.అ.ల కామన్ ఏరియా, 30 చ.అ.ల టూ వీలర్ పార్కింగ్ ఏరియాతో గల అపార్ట్‌మెంట్ ఫ్లాట్ నెం.యస్-3 ఈ దిగువ హద్దులలో **తూర్పు:** ఓపెన్ టూ స్కై, **దక్షిణం:** ఫ్లాట్ నెం.యస్-4, **పడమర:** కారిడార్ మరియు లిఫ్ట్, **ఉత్తరం:** ఓపెన్ టూ స్కై.

తేది : 06-03-2023
ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రబ్రీ నివాసానికి సిబిఐ బృందం

(మొదటిపేజీ తరువాయి)

గమనించి వెంటనే రబ్రీ ఇంటి గేటు వద్ద పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. సిబిఐ బృందం రావడానికి కొద్ది నిముషాల ముందుగానే డిప్యూటీ ముఖ్యమంత్రి, రబ్రీ కుమారుడు తేజస్వి యాదవ్, ఆయన సోదరుడు, పార్టీ ఎంఎల్ఎ తేజ్ ప్రతాప్ యాదవ్ అసెంబ్లీకి వెళ్లిపోయారు. రబ్రీ కూడా అసెంబ్లీకి వెళ్లడానికి సిద్ధమవుతుంటే వచ్చిన సిబిఐ బృందం ఉద్యోగం కోసం భూమి కుంభకోణానికి సంబంధించిన కేసులో విచారించాల్సి ఉందని, వుండిపోవాలని కోరిందని ఆర్‌జెడి నేతలు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం సిబిఐ బృందం వెనుదిరిగే వరకూ ఆర్‌జెడి నేతలు ధర్నా నిర్వహించారు. ఇదేమీ సిబిఐ దాడి కాదని సిబిఐ కార్యాలయంలోని అధికారులు తెలిపారు. అసెంబ్లీ వెలుపల పాలక మహాగటబంధన్ ప్రభుత్వ నేతలు సిబిఐ చర్యను ఖండించారు.

దృఢసంకల్పంతో ఎదుర్కొంటాం : రబ్రీదేవి

"వారు మమ్మల్ని వెయ్యిసార్లు ఇబ్బంది పెట్టినా... మేం ధృడంగా నిలబడతాం. దృఢ సంకల్పంతో ఎదుర్కొంటాం" అని రబ్రీదేవి వ్యాఖ్యానించారు. తేజస్వి యాదవ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ, ప్రతిపక్షాల నోరు మూయించడానికే ఈ దర్యాప్తులని అన్నారు. తరచుగా సిబిఐ ఇలా వచ్చే పక్షంలో తమ ఇంట్లోనే వారు కార్యాలయం ప్రారంభించుకుంటే మంచిదని వ్యాఖ్యానించారు.

లాలూ ప్రసాద్ కుటుంబానికి సమన్లు, 15 కల్లా కోర్టుకు హాజరు కావాలని ఆదేశం

ఈ కేసుకు సంబంధించి అంతకుముందు ఢిల్లీలోని రోజ్ ఎవెన్యూ కోర్టు లాలూ ప్రసాద్‌కు, ఆయన భార్య, కుమార్తెలకు సమన్లు జారీ చేసింది. మార్చి 15కల్లా కోర్టుకు హాజరు కావాల్సిందిగా వారిని ఆదేశించింది.

తీహార్ జైలుకు సిసోడియా

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ఆప్ సీనియర్ నేత, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ సిబిఐ ప్రత్యేక కోర్టు ఈ నెల 20 వరకూ జ్యుడీషియల్ కస్టడి విధించింది. సిసోడియా బెయిల్ అభ్యర్ధనపై ఈ నెల 10న విచారణ ఉంటుందని కోర్టు తెలిపింది. గత శనివారం సిసోడియా కస్టడీ పొడిగిస్తూ ఇచ్చిన గడువు ముగియడంతో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక న్యాయమూర్తి ఎంకె నాగ్‌పాల్ ఎదుట ఆయనను హాజరుపరిచారు. 14 రోజుల పాటు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఉత్తర్వులిచ్చింది. దీంతో ఆయనను తీహార్ జైలుకు తరలించారు. ఆయనకు ధ్యానం గదిలో ఉంచాలనే అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోవాలని జైలు సూపరింటెండెంట్‌కు ప్రత్యేక కోర్టు సూచించింది. డైరీ, పెన్, భగవద్గీత, కళ్లద్దాల కోసం సిసోడియా దరఖాస్తును కోర్టు అనుమతించింది. సిసోడియా సిబిఐ అధికారులు నిర్వహించే మెడికల్ పరీక్షల్లో సూచించిన మందులను అందజేసేందుకు కోర్టు అనుమతించింది.

గోరంట్ల బుచ్చిబాబుకు బెయిల్

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిఎ బుచ్చిబాబుకు రౌస్ అవెన్యూ సిబిఐ కోర్టు రూ.2 లక్షల పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేసింది.

పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేయాలని ఆదేశించింది. తెలంగాణ సిఎం కె. చంద్రశేఖర్ రావు కుమార్తె, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వద్ద గోరంట్ల బుచ్చిబాబు కొంతకాలం ఆడిటర్‌గా పని చేశారు. ఈ కేసులో ఇప్పటివరకూ అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్, బుచ్చిబాబుకు బెయిల్ లభించినట్లైంది. ఇదే కేసులో వ్యాపారవేత్త అమన్ దీప్ సింగ్‌ను అరెస్టు చేసిన ఇడి అధికారులు రౌస్ అవెన్యూ సిబిఐ కోర్టులో ప్రవేశ పెట్టారు. అమన్ దీప్‌ను ఐదు రోజుల ఇడి కస్టడీకి కోర్టు అప్పగించింది. అమన్ దీప్ సింగ్‌కు సౌత్ గ్రూప్‌తో సంబంధాలు ఉన్నాయని ఇడి అధికారులు ఆరోపించారు.

కారకస్‌లోని చావెజ్ స్మృతి చిహ్నం వద్ద నివాళులర్పించేందుకు పెద్ద సంఖ్యలో గుమికూడిన జనం

విప్లవ నేత చావెజ్‌కు ఘనంగా నివాళి

వెనిజులా కారకస్ : వెనిజులా మాజీ అధ్యక్షుడు, బొలివేరియన్ విప్లవ నేత హ్యూగో చావెజ్ పదవ వర్ధంతి సందర్భంగా వామపక్ష రాజకీయ నేతలు, మేధావులు పలువురు ఘనంగా నివాళులర్పించారు. లా మౌంటానా బారక్స్‌లో ఉన్న ఛావెజ్ సమాధిని ఆదివారం సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురో లాటిన్ అమెరికా నేతలతో తన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సమావేశానికి క్యూబా మాజీ అధ్యక్షుడు రావుల్ కాస్ట్రో, ఈక్వెడార్ మాజీ అధ్యక్షుడు రఫెల్ కరియా, బొలీవియా అధ్యక్షుడు లూయిస్ అరెస్, నికరాగ్వా అధ్యక్షుడు డేనియల్ ఒర్టెగా తదితరులు హాజరయ్యారు. చావెజ్‌తో తమకు గల అనుబంధాన్ని వారు గుర్తు చేసుకున్నారు. ఉన్నత స్థాయిలో జరిగిన ఈ సమావేశాలు ఆయా దేశాల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేశాయి. అనంతరం డొమినికన్ రిపబ్లిక్ ప్రధాని రూజ్‌వెల్ట్, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్ ప్రధాని రాల్ఫ్ గొంజాలెజ్‌లతో కూడా మదురో సమావేశమయ్యారు. కరేబియన్ దేశాల మధ్య సహకారాన్ని విస్తరించుకునేందుకు గల అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు. యునైటెడ్ సోషలిస్టు పార్టీ ఆఫ్ వెనిజులా మొదటి ఉపాధ్యక్షుడు కాబెల్లో మాట్లాడుతూ, లాటిన్ అమెరికా ప్రజల పోరాటాల్లో చావెజ్ ముద్ర చెరగనిదని అన్నారు.

అక్రమాలు ఇలా...

(మొదటిపేజీ తరువాయి)

ఓటర్లుగా చేర్పించేశారు. 222 పోలింగు బూత్‌లో 1329 నెంబరుగల ఓటరు ధనుంజయులు ఇంటర్ మాత్రమే చదివారు. పోలింగు బూత్ నెంబరు 234లో సీరియల్ నెంబరు 937 నుండి 942 వరకూ ఉన్న ఓటర్లలో ఎవరూ కూడా చిరునామాలో వారు కాదు. అక్కడ ఎవరికీ తెలియనివారే ఉన్నారు. 226 బూత్‌లో వరుస నెంబరు 246 నుండి 458 మధ్యలో ఉన్న కొందరు ఓటర్లు స్థానికులకు తెలియదు. తిరుపతిలోని పోలింగు బూత్‌నెంబరు 228లో కొద్దిమందికి అసలు చదువులేదు. వారందరినీ ఓటర్లుగా చేర్పించేశారు. ఈ బూత్ పరిధిలో 40కిపైగా ఓట్లను పరిశీలించగా.. చదవనివారే ఓటర్లుగా ఉన్నారు. ఇలా చేర్పించడం వెనుక అధికార పార్టీ నాయకులకు కొంతమంది సిబ్బంది సహకరించినట్లు తెలిసింది. వీటికి సంబంధించి ఎన్నికల ప్రధాన అధికారికి చిత్తూరు జిల్లా సిఐటియు నాయకులు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గుడివాడ మెయిన్ బ్రాంచి (01461):
10/52-1, గౌరిశంకరపురం,
గుడివాడ-521301.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు : 1) మెస్సర్స్ కనకదుర్గ ఆగ్రోస్, డి.నెం. 6/3/661/711/1, ప్లాట్ నెం. 77, సంగీత నగర్, సోమాజీగూడ, హైదరాబాద్ - 500082. **2) శ్రీ దుడ్డెంపూడి మల్లయ్య,** డి.నెం. 6/ఎఫ్3 & 6/ఎఫ్1, మౌళి టవర్స్, లారీ ఓనర్స్ కళ్యాణమండపం, చంద్రమౌళిపురం, బెంజిసర్కిల్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **3) శ్రీ దుడ్డెంపూడి శేఖర్,** డి.నెం. 1-35, మెయిన్ రోడ్డు, జి. కొండూరు (గ్రా & మం.) ఎన్‌టిఆర్ జిల్లా. ఎపి - 521229. **4) మిస్ ఎనిగళ్ళ బాల నాగేశ్వరి** డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520010. **5) శ్రీ కోనేరు ఆంజనేయ ప్రసాద్,** ఫ్లాట్ నెం. 303, సాయి బాలాజీ ఎస్టేట్స్, సెయింట్ ఆన్స్ కాలేజి ఎదురుగా, ఏలూరు - 534006. **6) శ్రీ వెంకట వినీత్ యలమంచిలి,** డి.నెం. 10-2-413/004, వీధి 2, వెస్ట్ మారేడుపల్లి, సికింద్రాబాద్ - 500026. **7) శ్రీమతి ఎనిగళ్ళ లత** (లేటు శ్రీ ఎనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520010. **8) శ్రీమతి ఎనిగళ్ళ లత** (మిస్ మంజుశ్రీ కి సహజ సంరక్షలు మరియు లేటు శ్రీ ఎనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520010. **9) మిస్ ఎనిగళ్ళ బాల నాగేశ్వరి** (లేటు శ్రీ ఎనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా,ఎపి-520010. **10) శ్రీ ఎనిగళ్ళ రఘురామ్,** తండ్రి : లేటు శ్రీ జానకీరామ చౌదరి, డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520010. **11) మిస్ ఎనిగళ్ళ బాల నాగేశ్వరి** (లేటు శ్రీ ఎనిగళ్ళ దుర్గా భవాని గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా,ఎపి-520010.

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ మంజూరు (రూ. లక్షల్లో)	బకాయి మొత్తము (రూ.) ది. 31-10-2019
SODSS Loan A/c No: 014631100000715	రూ. 3,00,00,000/-	Rs. 2,99,71,587/-

ప్రాథమిక / కొల్లాటిరల్ సెక్యూరిటీ : ఐటమ్ నెం. 1 : ఎన్‌టిఆర్ జిల్లా, పటమట ఎస్ఆర్ఓ, విజయవాడ, యం.జి.రోడ్డు, ఈనాడు ఆఫీస్ దగ్గర, పటమట, డి.నెం. 65-3-31 జి, ఆర్.ఎస్.నెం. 75/2 వద్ద ఎకరా 0.10 సెంట్ల విస్తీర్ణంలోని ప్లాట్ నెం. బి కి చెందిన ఇంటి స్థలము. **హద్దులు : ఉత్తరం :** ఎనిగళ్ళ బాల నాగేశ్వరి గారి భూమి, **దక్షిణం :** ప్లాట్ 'సి', **తూర్పు :** 30 అ॥ వెడల్పు గల ప్రైవేట్ భూమి, **పడమర :** పటమటలంక రోడ్డు.
ఐటమ్ నెం. 2 : ఎన్‌టిఆర్ జిల్లా, పటమట ఎస్ఆర్ఓ, విజయవాడ, యం.జి.రోడ్డు, ఈనాడు ఆఫీస్ దగ్గర, పటమట, డి.నెం. 65-3-31 జి, ఆర్.ఎస్.నెం. 75/2 వద్ద ఎకరా 0.25 సెంట్ల విస్తీర్ణంలోని ప్లాట్ నెం. సి కి చెందిన ఇంటి స్థలము. **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం. 'బి', **దక్షిణం :** కానూరి బసవపున్నారావు గారి భూమి, **తూర్పు :** 30 అ॥ వెడల్పు గల ప్రైవేట్ భూమి, **పడమర :** పటమటలంక రోడ్డు.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ABPOD లోన్** క్రింద మా **గుడివాడ eAB (01461)** బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 31-10-2019**న నిరర్థక ఆస్తిగా **(NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 04-01-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆంధ్రప్రదేశ్ అమరావతి యొక్క హైకోర్టు

20.03.2023న లేదా అంతకు ముందు సమర్పించాల్సిన సీల్డ్ కొటేషన్లు "పాత న్యూస్ పేపర్లు/పత్రికలు మొదలైన వాటిని కొనుగోలు చేసేందుకు కొటేషన్" కొరకు ప్రఖ్యాత ఏజెన్సీల నుండి ఆహ్వానించబడ్డాయి. మరిన్ని వివరాల కొరకు **http://hc.ap.nic.in**ని "టెండర్లు" అనే శీర్షికతో సందర్శించండి. బిడ్డర్లను ఉద్దేశించి పేర్కొన్న వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు మరియు మరింత సమాచారం కొరకు నం.0863-2372731ను సంప్రదించవచ్చు.
DIPRNo:8015/CL/ADVT/1/1/2021-22
సం/- రిజిస్ట్రార్ (మేనేజ్‌మెంట్)

CENTRAL INSTITUTE OF PETROCHEMICALS ENGINEERING & TECHNOLOGY (CIPET)
केंद्रीय पेट्रोरसायन अभियांत्रिकी एवं प्रौद्योगिकी संस्थान (सिपेट)
CENTRE FOR SKILLING AND TECHNICAL SUPPORT (CSTS)
(Department of Chemicals & Petrochemicals)
Ministry of Chemicals & Fertilizers, Govt. of India
Survey No.: 377, Surampalli Village, Gannavaram Mandal,
Vijayawada Krishna Dist. - 521 212
E- Mail: Vijayawada@cipet.gov.in website: www.cipet.gov.in

Advt. No.: CIPET/CSTS/VJA/VEH./2022-23/04
RE-CORRIGENDUM FOR E-TENDER NOTICEfor Hiring of VEHICLE for official use at CIPET: CSTS, Vijayawada
Central Institute of Petrochemicals Engineering & Technology (CIPET) a premier National Institute invites E-Tender for hiring of **SWIFT DZIRE/INDIGO ECS/ETIOS/ZEST (DIESEL) for official purpose at CIPET: CSTS, Vijayawada on a yearly Contract basis.**
Further to the advertisement No.: CIPET/CSTS/VJA/VEH./2022-23/04, dated: 10.02.2023, released by this office, the last date has been extended till 16.03.2023, Up to 05:00P.M.
Any corrigendum/addendum shall be displayed only in the website of CIPET. All the bidders are informed to regularly visit the website for any updations.
For further clarifications, please contact 9840406117.
Joint Director & Head reserves right to accept or reject any/ all tenders without assigning any reasons thereof.
Sd/- Joint Director & Head

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
గుడివాడ మెయిన్ బ్రాంచి (01461):
10/52-1, గౌరిశంకరపురం,
గుడివాడ-521301.

NOTICE UNDER SECTION 13 (2) OF ACT 54 OF 2002 FOR ENFORCEMENT OF SECURITY INTEREST
డిమాండ్ నోటీసు

టు : ఋణగ్రహీతలు : 1) శ్రీ దుడ్డెంపూడి మల్లయ్య, (ఋణగ్రహీత), డి.నెం. 6/ఎఫ్3 & 6/ఎఫ్1, మౌళి టవర్స్, లారీ ఓనర్స్ కళ్యాణమండపం, చంద్రమౌళిపురం, బెంజిసర్కిల్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520010. **2) శ్రీమతి ఎనిగళ్ళ లత** (లేటు శ్రీ ఎనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా,ఎపి-520010. **3) శ్రీమతి ఎనిగళ్ళ లత** (మిస్ మంజుశ్రీ కి సహజ సంరక్షలు మరియు లేటు శ్రీ ఎనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా, ఎపి-520010. **4) మిస్ ఎనిగళ్ళ బాల నాగేశ్వరి** (లేటు శ్రీ ఎనిగళ్ళ ఠాగూర్ సత్యనారాయణ చౌదరి గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా,ఎపి-520010. **5) శ్రీ ఎనిగళ్ళ రఘురామ్,** తండ్రి : లేటు శ్రీ జానకీరామ చౌదరి, డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా,ఎపి-520010. **6) మిస్ ఎనిగళ్ళ బాల నాగేశ్వరి** (లేటు శ్రీమతి ఎనిగళ్ళ దుర్గా భవాని గారికి చట్టపరమైన వారసులు), డి.నెం. 40-24-14, గరికపాటివారి వీధి, పటమటలంక, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా,ఎపి-520010.

నేచర్ ఆఫ్ లిమిట్	అమౌంట్ మంజూరు (రూ. లక్షల్లో)	బకాయి మొత్తము (రూ.) ది. 01-03-2021
ABPOD Loan 014631100000672	రూ. 1,15,00,000/-	Rs. 1,27,54,098/-

ప్రాథమిక / కొల్లాటిరల్ సెక్యూరిటీ : ఐటమ్ నెం. 1 : ఎన్‌టిఆర్ జిల్లా, పటమట ఎస్ఆర్ఓ, విజయవాడ, యం.జి.రోడ్డు, ఈనాడు ఆఫీస్ దగ్గర, పటమట, డి.నెం. 65-3-31 జి, ఆర్.ఎస్.నెం. 75/2 వద్ద ఎకరా 0.10 సెంట్ల విస్తీర్ణంలోని ప్లాట్ నెం. బి కి చెందిన ఇంటి స్థలము. **హద్దులు : ఉత్తరం :** ఎనిగళ్ళ బాల నాగేశ్వరి గారి భూమి, **దక్షిణం :** ప్లాట్ 'సి', **తూర్పు :** 30 అ॥ వెడల్పు గల ప్రైవేట్ భూమి, **పడమర :** పటమటలంక రోడ్డు.
ఐటమ్ నెం. 2 : ఎన్‌టిఆర్ జిల్లా, పటమట ఎస్ఆర్ఓ, విజయవాడ, యం.జి.రోడ్డు, ఈనాడు ఆఫీస్ దగ్గర, పటమట, డి.నెం. 65-3-31 జి, ఆర్.ఎస్.నెం. 75/2 వద్ద ఎకరా 0.25 సెంట్ల విస్తీర్ణంలోని ప్లాట్ నెం. సి కి చెందిన ఇంటి స్థలము. **హద్దులు : ఉత్తరం :** ప్లాట్ నెం. 'బి', **దక్షిణం :** కానూరి బసవపున్నారావు గారి భూమి, **తూర్పు :** 30 అ॥ వెడల్పు గల ప్రైవేట్ భూమి, **పడమర :** పటమటలంక రోడ్డు.

అమ్మా / అయ్యా,
విషయం : ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంటరెస్ట్ చట్టము ప్రకారము నోటీసు - మీరు మా నుండి పొందిన ఋణ సౌకర్యములకు సంబంధించి - నిరర్ధక ఆస్తులుగా వర్గీకరణ.
ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా మీరు **ABPOD లోన్** క్రింద మా **గుడివాడ eAB (01461)** బ్రాంచి వద్దనున్న మీ ఋణ బకాయిలను / వడ్డీని చెల్లించుటలో విఫలమైనందున మీ **ఖాతాను ది. 01-03-2021**న నిరర్థక ఆస్తిగా **(NPA)** వర్గీకరించబడింది. ఎగువ తెలిపిన తేదిన మీ ఋణ ఖాతాల బకాయిలు మొత్తము పైన తెలుపబడినవి. అనేక మార్లు విన్నపములు చేసినప్పటికి, మీరు మీ ఖాతాలోని బకాయి మొత్తములను చెల్లించలేదు / మీ ఋణములను చెల్లించలేదు. అందువలన సెక్యూరిటైజేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 యొక్క సెక్షన్ 13 (2) ప్రకారము మీ యొక్క బకాయి మరియు ఋణ పత్రములో అంగీకరించబడిన నియమ నిబంధనలలో ఉన్న ఒప్పందపు రేటు ప్రకారము పైన తెలుపబడిన బకాయి తేది తదుపరి నెలవారి వడ్డీ మరియు ఇతర ఖర్చులతో సహా ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసి ఉంటుందని, అట్లు చేయుటలో విఫలమైనచో మీరు మా బ్యాంకుకు హామీ ఇచ్చిన ఆస్తులపై సదరు చట్టం ప్రకారం లభించు ఏవేని లేద అన్ని హక్కులను ప్రయోగించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.
1) మీరు సదరు బకాయిలను 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనచో, బ్యాంకు వారు సదరు చట్టం ప్రకారం వారికి సంక్రమించిన అన్ని హక్కులను వినియోగించి హామీ ఇవ్వబడిన ఆస్తుల విక్రయ ధనముతో బకాయిలను పూర్తిగా చెల్లించబడనప్పుడు, మిగిలిన బకాయి సొమ్ము మీ నుండి రాబట్టుకొనుటకు, న్యాయస్థానము / డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ నందు తగు న్యాయపరమైన చర్యలు తీసుకోబడునని తెలియజేయడమైనది.
2) సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (13) ప్రకారము ఈ నోటీసు పొందిన అనంతరం మీరు పైన చెప్పబడిన ఆస్తులను సాధారణ వ్యాపార కార్యకలాపాలు తప్ప బ్యాంకు వారి అనుమతి లేకుండా విక్రయించరాదు. మరియు లావాదేవీలు జరుపరాదు సదరు సెక్షన్‌లో నిబంధనలలో ఏ విధమైన అతిక్రమణ జరిగిన తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని గమనించగలరు.
SARFAESI చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారము ఋణగ్రహీత తనఖా ఆస్తిని గడువు లోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.
తేది : 04-01-2023 సం/- ఆథరైజ్డ్ ఆఫీసర్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అమరావతి బ్రాంచి (00091):
మెయిన్ రోడ్డు, అమరావతి,
పల్నాడు జిల్లా - 522020

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తుల కొరకు)
(RULE 8(1) of Security Interest (Enforcement) Rules 2002)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరస్ట్ చట్టం, 2002 (2002 యొక్క యాక్ట్ నెం.54) ప్రకారము **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమరావతి** బ్రాంచి యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 నందలి సెక్షన్ 13 (12)కు అనుబంధమైన రూల్ 3 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత : మెస్సర్స్ బిస్మిల్లా స్టీల్స్ వారు** చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ. 35,05,696/- (అక్షరాలా ముప్పై ఐదు లక్షల ఐదు వేల ఆరు వందల తొంభై ఆరు రూపాయలు మాత్రమే)** నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా **తేది. 12-12-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది.

ఋణగ్రహీత బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 8 ప్రకారము **తేది. 03-03-2023** న దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవిలైనా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అమరావతి బ్రాంచి వారికి చెల్లించవలసిన బకాయి మొత్తం ది. 03-03-2023 నాటికి **రూ. 31,23,010.03/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష ఇరవై మూడు వేల పది రూపాయల మూడు పైసలు మాత్రమే)** + వడ్డీ మరియు ఇతర ఖర్చులతో ఛార్జ్‌కి లోబడి వుండునని ఇందు మూలముగా ప్రత్యేకించి ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

తనఖా పెట్టిన సదరు ఆస్తుల విమోచనకు ఋణగ్రహీతలు వారికి నిర్దేశించిన కాల వ్యవధి సదరు చట్టములోని సెక్షన్ 13కు అనుభందమైన సబ్ సెక్షన్ (8) ప్రకారం కలిగియుందురనీ తెలియజేయడమైనది.

స్థిరాస్తి వివరములు

ఐటమ్ నెం. 1 : గుంటూరు రెవిన్యూ జిల్లా, నర్సరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి గ్రామ పంచాయితీ, అమరావతి గ్రామ కంఠం, వార్డు నెం. 3, డోర్ నెం. 65 వద్ద 114.3/4 చ॥గ॥ స్థలము అందలి 848 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఇల్లు. **హద్దులు : తూర్పు :** మారుతీ లలితాంబ గారి స్థలము - 37.1/2 అ॥, **దక్షిణం :** సర్కారు బజారు - 28.1/2 అ॥, **పడమర :** సాధినేని సాంబశివరావు గారి స్థలము - 37 అ॥, **ఉత్తరం :** గాలి నరసింహారావు గారి స్థలము మరియు 2వ ఐటమ్ స్థలము 27 అ॥,. **పై సరిహద్దుల మధ్య 114.3/4 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలము అందలి 848 చ॥అ॥ల విస్తీర్ణంలోని ఇల్లు.**
ఐటమ్ నెం. 2 : డిటో గ్రామం, పంచాయితీ, డిటో గ్రామం, డిటో డి.నెం. స్థలమునకు **హద్దులు : తూర్పు :** మారుతీ లలితాంబ గారి స్థలము - 15 అ॥, **దక్షిణం :** 1వ ఐటమ్ కి చెందిన ఆస్తి - 3 అ॥, **పడమర :** గాలి నరసింహారావు గారి స్థలము - 15 అ॥, **ఉత్తరం :** 3వ ఐటమ్ కి చెందిన స్థలము - 3 అ॥,. **పై సరిహద్దుల మధ్య 5 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలము.**
ఐటమ్ నెం. 3 : డిటో గ్రామం, పంచాయితీ, డిటో గ్రామం, డిటో డి.నెం. స్థలమునకు **హద్దులు : తూర్పు :** మారుతీ లలితాంబ గారి స్థలము - 27 అ॥, **దక్షిణం :** 2వ ఐటమ్ కి చెందిన ఆస్తి - 3 అ॥ & గాలి నరసింహారావు గారి స్థలము - 26 అ॥, **పడమర :** గుంటూరు సీతారామాంజనేయులు గారి స్థలము - 26 అ॥, **ఉత్తరం :** సర్కారు గల్లీ బజారు - 17 అ॥,. **పై సరిహద్దుల మధ్య 49.2 చ॥గ॥ విస్తీర్ణంలోని స్థలము దానిలోని 56 చ॥అ॥ల నాప బండల లావెట్రిన్.**
ఐటమ్ నెం. 4 : గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్, నర్సరావుపేట జిల్లా, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండల పరిషత్, అమరావతి గ్రామ డి.నెం. 256/ఎ/1ఎ2 వద్ద 131.7 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** కొతరపు వెంకట వీరాస్వామి - 82 అ॥, **దక్షిణం :** సర్కారు బజారు - 14.5 అ॥, **పడమర :** షేక్ మధర్ మొ॥ వారి కాంపౌండ్ వాల్ - 81.5 అ॥, **ఉత్తరం :** గల్లీ బజారు కి చెందిన స్థలము - 14.5 అ॥, **పై సరిహద్దుల మధ్య గల భూమి అందలి 131.7 చ॥గ॥ విస్తీర్ణంలోని ఇంటి స్థలము**
ఐటమ్ నెం. 5 : గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్, నర్సరావుపేట జిల్లా, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండల పరిషత్, అమరావతి గ్రామ డి.నెం. 256/ఎ/1ఎ2, డి.నెం. 3-51, అసిస్మెంట్ నెం. 393 వద్ద 42.1 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** తనఖా కోసం ఉద్దేశించిన స్థలము - 16.4 అ॥, **దక్షిణం :** తనఖా కోసం ఉద్దేశించిన స్థలము - 23 అ॥, **పడమర :** తనఖా కోసం ఉద్దేశించిన స్థలము - 16.4 అ॥, **ఉత్తరం :** తనఖా కోసం ఉద్దేశించిన స్థలము - 23.6 అ॥, **పై సరిహద్దుల మధ్య గల భూమి అందలి 42.1 చ॥గ॥ విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి టైల్స్ తో కూడిన ఇల్లు.**
ఐటమ్ నెం. 6 : గుంటూరు జిల్లా, గుంటూరు జిల్లా పరిషత్, నర్సరావుపేట జిల్లా, అమరావతి సబ్ డిస్ట్రిక్ట్, అమరావతి మండల పరిషత్, అమరావతి గ్రామ డి.నెం. 256/ఎ/1ఎ2, డి.నెం. 8-79, అసిస్మెంట్ నెం. 1617/2015-16 వద్ద 44 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తికి **హద్దులు : తూర్పు :** గాదె వెంకయ్య గారి స్థలము - 11.6 అ॥, **దక్షిణం :** పంచాయితీ బజారు - 34 అ॥, **పడమర :** పంచాయితీ బజారు - 11.9 అ॥, **ఉత్తరం :** షేక్ అరిపుల్ల గారి స్థలము - 34 అ॥, **పై సరిహద్దుల మధ్య గల భూమి అందలి 44 చ॥గ॥ విస్తీర్ణంలోని ఇంటి స్థలము అందలి టైల్స్ తో కూడిన ఇల్లు.**

తేది : 03-03-2023
స్థలం : అమరావతి
సం/- అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మీకోసం

ఇంట్లో తయారుచేసుకునే టమోటా సాస్‌లో కొంచెం బీట్‌రూట్ రసం కలిపితే మంచి రంగుతో పాటు రుచిగా కూడా ఉంటుంది.

జీవన సౌరభం

పరిస్థితులు ఎంత దారుణంగానైనా ఉండనివ్వండి.. అవకాశాలు సృష్టించుకోండి..

అనవసర కోపం వద్దు..

ఓ రోజు ఒక మేక, దాని పిల్లలు చెట్ల ఆకులను లాక్కొని తింటున్నాయి. ఆ చెట్టు గుబురులో ఒక కోతి ఉంది. దానిని మేక గమనించలేదు. ఆకులను తింటూ తింటూ చెట్టు చిగురు కొమ్మలను గట్టిగా లాగింది. ఆ కొమ్మలకు తగులుకొని ఉన్న కోతి తోక కూడా లాగినట్లు అయింది. దీంతో కోతికి కోపం వచ్చింది. 'నీవు నా తోకను లాగుతావా' అని గట్టిగా అరిచింది. అప్పుడు మేక 'అయ్యో కోతీ! నేను చూడలేదు. ఈ చిగురుటాకుల కొమ్మలను లాగానే తప్ప నీ తోకను నేను లాగలేదు. అసలు అక్కడ నువ్వు ఉన్నట్టే నాకు తెలియదు' అని అంది. అయినా కోతికి కోపం తగ్గలేదు. మేకను బాగా తిట్టింది. మేక ఎంత బతిమాలినా వినలేదు. చేసేదేమీ లేక అది వేరే చోటకి వెళ్లిపోయింది. పిల్లలు మాత్రం అక్కడే ఉండిపోయాయి.

తల్లి మేక వెళ్లిన కాసేపటికి పిల్ల మేకలు కోతితో 'కోతీ మాకు ఆ చిగురు కొమ్మలు అందించవా. మాకందడం లేదు అని అడిగాయి. ఆ పిల్లలు తన తోక లాగిన మేక పిల్లలని గ్రహించిన కోతీ 'మీ అమ్మ నా తోక లాగింది. నేను మీకు సాయం చేయను' అని అంది. అయితే అదేపనిగా పిల్లలు బతిమాలడంతో సరేనని కొన్ని కొమ్మలు తెంచి కిందపడేసింది.

కొంతసేపటికి కోతి ఇంటికి వెళ్ళగానే దాని పిల్లలు ఎదురుగా వచ్చి 'అమ్మా! అమ్మా! మాకు ఆహారం తెస్తానన్నావు. ఎంతకూ రాలేదేంటి? దారిన పోతున్న ఒక మేక మా మాటలను విని మాకు కొన్ని పండ్లను తెచ్చి ఇచ్చింది. అవి తిని మా ఆకలి తీర్చుకున్నాం' అన్నాయి.

ఆ మేక తాను తిట్టిన మేకే అని తెలుసుకున్న కోతి 'అయ్యో! నేను ఎంత తప్పు చేశాను. అనవసరంగా దాన్ని తిట్టాను. పోనీలే దాని పిల్లలకు చెట్ల కొమ్మలను తెంపి ఇచ్చి మంచి పనే చేశాను. లేకపోతే చాలా పొరబాటు జరిగేది. మరొక్కసారి నేను ఎవరినీ కోపగించుకోను. అనవసరంగా తొందరపడను. ఇతరులపై ద్వేష భావాన్ని మానుకొని సక్రమంగా ఉంటాను' అని మనసులో అనుకుంది.

సంగనభట్ల చిన్న రామకిష్టయ్య,
ధర్మపురి



సరైన అక్షరం రాయండి

పిల్లలూ ఇక్కడ కొన్ని బొమ్మలు, వాటిని ఇంగ్లీషులో ఏమంటారో పక్కన కొన్ని అక్షరాలు ఇచ్చాం. వాటిల్లో సరైన అక్షరం రాసి ఆ పదాన్ని కనిపెట్టండి చూద్దాం..

నేను గీసిన బొమ్మ

ఎ భవ్యశ్రీ,
7వ తరగతి,
సీతంపేట ప్రభుత్వ పాఠశాల,
శ్రీకాకుళం.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

ఋతుక్రమంపై నిశ్శబ్దాన్ని ఛేదిద్దాం..



ఋతుక్రమం కొంతమందికి సిగ్గు, బిడియం.. మరికొంతమందికి అదో మురికి.. ఇంకొంతమందికి వారి కుటుంబ గౌరవంతో ముడిపడి ఉంటుంది. ఈ అంశంలో స్వచ్ఛత, కాలుష్య భావనకు తోడు మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్నాయి. శరీర నిర్మాణంలో అదో జీవక్రియగా ఎవరూ పరిగణించడం లేదు. అసలు అది సమస్యే కాదని చాలామంది భావిస్తారు. దాని గురించి మాట్లాడడం మొదలుపెడితే ఉన్నత అవకాశాలు రావేమోనని, అందరూ చులకనగా చూస్తారేమోనని ఆందోళన పడతారు. కానీ ఈ సమస్యపై అందరూ మాట్లాడాలి. పెద్ద ఎత్తున చర్చలు తేవాలి. ఋతుక్రమం ఆరోగ్య సమస్యే కాదు..

కాలేజీ చదువు చదువుతున్న గీత పీరియడ్ నొప్పితో గిలగిలలాడిపోతోంది. ఒకటే వికారం. కళ్లు తిరుగుతున్నాయి. నీరసంతో ఉన్నచోటే కూర్చుండిపోవాలనిపిస్తోంది. అయినా ఆ రోజు కచ్చితంగా కాలేజీకి వెళ్లాల్సిందే. కాబట్టి పంటిబిగువున నొప్పి భరిస్తూ 30 కిలోమీటర్ల దూరంలోని కాలేజీకి బయలుదేరింది.

ఆఫీసుకు హడావిడిగా బయల్దేరింది సరిత. నిన్న రాత్రే ఆమెకు పీరియడ్ మొదలైంది. అధిక రక్తస్రావం వల్ల నీరసంతో మంచంపై నుండి లేవలేకపోతోంది. దీనికి తోడు ఒళ్లంతా ఒకటే తిమ్మిర్లు.. చెమటలు.. అయినా ఆ రోజు హెడ్ ఆఫీసు నుండి ఎవరో వస్తున్నారని కచ్చితంగా ఆఫీసుకు రావాలని బాస్ హుకుం జారీచేశాడు. బాస్ కబురు రాకపోతే ఈ రోజు సెలవు అడగాలని రాత్రే అనుకుంది. ఇప్పుడిక బయల్దేరక తప్పదు.

పీరియడ్ మొదలైనప్పటి నుండి ఎన్నో సందర్భాల్లో ప్రతి మహిళా ఎదుర్కొనే ఇబ్బందే ఇది. స్కూలు పిల్లల దగ్గర నుండి కాలేజీ విద్యార్థులు, ఉద్యోగాలు చేసే మహిళలు, పొలం పనులు చేసే శ్రామిక రైతు మహిళలు, నిర్మాణరంగం, బట్టల షాపులు, మిల్లుల్లో పనిచేసే కార్మిక మహిళలు పీరియడ్ సమయంలో ఆ రెండు, మూడు రోజులు కాస్తంత విశ్రాంతి ఉంటే బాగుండునని కోరుకుంటారు. కానీ ఎవరూ దాని గురించి మాట్లాడరు.. మాట్లాడితే.. చర్చలు లేవదీస్తే.. పోరాటాలు చేస్తే.. ఫలితం ఎలా ఉంటుందో.. మనముందు చాలా ఉదాహరణలు ఉన్నాయి.

సెలవులు ఇస్తున్నాయ్..

ఇటీవల ప్రపంచవ్యాప్తంగా ఋతుక్రమంపై అవగాహనా కార్యక్రమాలు విస్తృతమయ్యాయి. వాటి ఫలితంగా కొన్ని ముఖ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. పీరియడ్ సమయంలో తీవ్రమైన నొప్పితో బాధపడే మహిళలకు జీతంతో కూడిన సెలవు మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకుని యూరోపియన్ ఖండంలో మొట్టమొదటిది దేశంగా స్పెయిన్ నిలిచింది. చాలా ఏళ్ల క్రితమే వియత్నాం, జపాన్, ఇండోనేషియా, దక్షిణ కొరియా, తైవాన్, జాంబియా, సోవియట్ యూనియన్ దేశాలు ఇలాంటి విధానాలను అమలుచేశాయి. 1922లోనే సోవియట్ యూనియన్ ఈ అంశంపై ఒక జాతీయవిధానం తీసుకొచ్చింది. 1947లో జపాన్, 1948లో ఇండోనేషియా ఆ జాబితాలో చేరాయి. ఇటీవలె పనిప్రదేశాల్లో.. పాఠశాలలు, కాలేజీల్లో తదితర ప్రదేశాల్లో పీరియడ్ ఉత్పత్తులు అందుబాటులో ఉంచి స్కాట్లాండ్ ఎన్నో దేశాలకు ఆదర్శప్రాయంగా నిలిచింది. 2022 జెనీవాలో నిర్వహించిన మానవ హక్కుల కౌన్సిల్ 50వ సమావేశంలో మొట్టమొదటి సారి ఋతుక్రమ ఆరోగ్యంపై ప్యానెల్ చర్చ నిర్వహించడం గొప్ప మైలురాయి.

మన దేశంలో..

మన దేశంలో ఋతుక్రమం ఒక సమస్యగానే గుర్తించడం లేదు. కాని ఇక్కడ కూడా పోరాటాలు చేసి మరీ సెలవులు దక్కించుకున్నారు. కేరళ రాష్ట్రంలో 1912 నుండి ఓ స్కూలులో ఋతుక్రమ సెలవులు ఇస్తున్నారు. 1992 నుండి బీహార్‌లో పనిప్రదేశాల్లో జీతంతో కూడిన రెండు రోజుల ఋతుక్రమ సెలవులను మంజూరు చేస్తున్నారు. 2023 జనవరి నుండి కేరళలో యూనివర్శిటీ విద్యార్థులకు ఋతుక్రమ సెలవులు ఇవ్వడం మొదలు పెట్టారు. అలాగే భారత్‌లో జొమోటో, బైజ్యూస్, స్విగ్గి వంటి కార్పొరేట్ కంపెనీలు జీతంతో కూడిన ఋతుక్రమ సెలవులు మంజూరు చేసేందుకు ముందుకువచ్చాయి.

సుప్రీంకోర్టు ముందుకు..

విద్యార్థులకు, పనిప్రదేశాల వారికి ఋతుక్రమ సెలవులు మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలంటూ 2023 ఫిబ్రవరి 24న దేశ అత్యున్నత న్యాయస్థానం ముందు ఓ పిటిషన్ విచారణకు వచ్చింది. పీరియడ్ సమస్య ఎత్తి చూపడం వల్ల మహిళలకు ఉద్యోగవకాశాలు రాకపోవచ్చని, తమను పక్షపాత బుద్ధితో చూడవద్దని వారి నుండి ప్రతికూల వాదనలు ఎదురుకావచ్చని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఈ సెలవుల అంశాన్ని ప్రభుత్వమే పరిశీలించి, నిర్ణయం తీసుకోవాలని పేర్కొంది. ఈ వాదనలబట్టే ఈ సమస్యను ఆరోగ్య సమస్యగానే కాక, సామాజిక అంశంగా పరిగణించాల్సిన అవసరముందని తెలుస్తోంది.

ఋతుక్రమ సమస్య కేవలం స్త్రీలకు సంబంధించినదిగానే చూరాదు. సామాజిక అంశం. కానీ నేటికీ ఈ సమస్య నిర్లక్ష్యం చేయబడుతోంది. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ఋతుక్రమంలో ఉన్న స్త్రీలు అంటరానివారిగా పరిగణింపబడుతున్నారు. ఇంటికి దూరంగా, ఊరికి దూరంగా గడుపుతున్న వారూ ఉన్నారు. శానిటరీ ప్యాడ్లను పంపిణీ చేయడం వల్లనో.. సెలవులు ఇవ్వడం వల్లనో.. సమస్య పరిష్కారమవ్వదు.. గతేడాది అంతర్జాతీయ ఋతుక్రమ పరిశుభ్రతా దినం మే 28న 2030 నాటికి ఋతుక్రమ సమస్యపై నిశ్శబ్దాన్ని వదలాలని, అందుకనుగుణంగా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతిన బూనారు. ఆ దిశగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ సాక్షిగా ప్రతి ఒక్కరూ కార్యోన్ముఖులై కదలాలి.

నేను బట్టల దుకాణంలో పనిచేస్తాను. పీరియడ్ సమయంలో కూడా పనికి వస్తాను. సెలవు తీసుకుంటే ఆ రోజు జీతం కట్ అవుతుంది. అందుకే సెలవు పెట్టను. అసలు నేను పీరియడ్‌లో ఉన్నానని కూడా ఎవరికి చెప్పను. చెబితే ఏమనుకుంటారో నని సిగ్గేస్తుంది. ప్యాడ్ మార్చుకోవాలంటే చాలా ఇబ్బందిపడిపోతాను. ఒక్కోసారి ఏడుపొచ్చేస్తుంది..

పేరు చెప్పడానికి బిడియపడిన ఓ మహిళ,
వస్త్రదుకాణ ఉద్యోగి, విజయవాడ.

పీరియడ్ వచ్చినప్పుడు ఉపయోగించేందుకు మా ఇంట్లో ఓ గది ఉంటుంది. అమ్మా, నేను, అక్క పీరియడ్ వచ్చిన ప్రతిసారీ అందులోనే ఉంటాం. ఆ సమయంలో నేను స్కూలుకు వెళ్లిపోతాను. తిరిగివచ్చాక ఆ గదిలోనే ఉంటాను. ఈ పరిస్థితి చాలా విచిత్రంగా ఉంటుంది. ఒకపక్క స్కూలుకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండిపోతే బాగుండుననిపిస్తుంది. మరోపక్క ఇంట్లో వాతావరణం చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. నాకేమీ అర్థమవ్వదు. ఇంతవరకు నేనెప్పుడూ నా స్నేహితులతో పీరియడ్ విషయాలు మాట్లాడలేదు.

8వ తరగతి చదువుతున్న ఓ పాఠశాల విద్యార్థి,
సత్యనారాయణపురం.

'రావణాసుర' టీజర్ విడుదల

సుధీర్ వర్మ దర్శకత్వంలో రవితేజ నటిస్తున్న 'రావణాసుర' సినిమా టీజర్ తాజాగా విడుదలైంది. హర్షవర్ధన్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో విడుదలైన టీజర్‌లో ఓ క్రిమినల్ గురించి పోలీస్ డిపార్ట్‌మెంట్ చేసే అన్వేషణ కనిపిస్తోంది. యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రవితేజ నెగెటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్ చేస్తున్నాడు. అను ఇమాన్యుయేల్, మేఘా ఆకాశ్, ఫరియా అబ్దుల్లాలు హీరోయిన్లుగా నటిస్తున్నారు. అక్కినేని సుశాంత్ కీలకపాత్రలో నటిస్తున్న ఈ సినిమాను అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌తో కలిసి రవితేజ ఆర్‌టీ టీం వర్క్స్ బ్యానర్‌పై స్వీయ నిర్మాణంలో తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాను ఏప్రిల్ 7న రిలీజ్ చేయాలని మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.

20 ఏళ్ల సినీ ప్రస్థానంలో..

'20 ఏళ్లుగా ఎన్నో పాత్రలు చేస్తూ, వెండితెరపై అందరినీ అలరిస్తున్నాను. భావోద్వేగాలతో నిండిన ఈ ప్రయాణంలో 20 సంవత్సరాల స్నేహం, కష్టాలు, ఎత్తులు, లోతులు, చిరునవ్వులు ఎన్నో మరెన్నో.. అచంచలమైన ప్రేమ, మద్దతుతో నా ఈ ప్రయాణంలో నాకు అండగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు. ఈ 20 సంవత్సరాలు నా జీవితాన్ని, నా వ్యక్తిత్వాన్ని అద్భుతంగా మలిచాయి. నా ఈ 'ఒకే ఒక జీవితం' సినిమాకు అంకితం. 20 సంవత్సరాల క్రితం 'శ్రీకారం' చుట్టిన ఈ సినీ ప్రస్థానం మరుపురానిది, మరువలేనిది. ఈ సినీలోకంలో నా 'గమ్యం' ఎంతో దూరం. మిమ్మల్ని అలరించడం కోసం ప్రతి క్షణం 'రన్ రాజా రన్'లా పరుగులు తీస్తూనే ఉంటాను. కృషి చేస్తూనే ఉంటాను. 'శతమానం భవతి' అంటూ మీరు నాకిచ్చే ఆశీస్సులతో సాధ్యమవుతుందని నేను నమ్ముతున్నాను. మీ శర్వానంద్..' అని శర్వానంద్ సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ షేర్ చేశాడు. ఇండస్ట్రీలో అడుగుపెట్టి 20 ఏళ్లవుతోన్న సందర్భంగా శర్వానంద్ చేసిన ఈ పోస్ట్ బాగా వైరల్ అయ్యింది.

ఎన్టీఆర్ హీరోయిన్ జాన్వి కపూర్

ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న ఎన్‌టిఆర్-30 చిత్రంలో హీరోయిన్ ఖరారైంది. ఈ సినిమాలో కథానాయికను చిత్రబృందం తాజాగా పరిచయం చేసింది. శ్రీదేవి పెద్ద కుమార్తె, బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ఇందులో హీరోయిన్‌గా కనిపించ నుందని ప్రకటించింది. ఆమె ఫస్ట్‌లుక్ పోస్టర్‌ని సైతం షేర్ చేసింది. 'ఎట్టకేలకు ఇది జరుగు తోంది. నేను ఎంతగానో అభిమానించే ఎన్టీఆర్‌తో కలిసి సందడి చేసేందుకు ఆతృతగా ఎదురు చూస్తున్నా' అని ఈ సందర్భంగా జాన్వీ కపూర్ పేర్కొన్నారు. జాన్వీకపూర్‌కు ఇదే తొలి తెలుగు చిత్రం. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధా ఆర్ట్స్ పతాకంపై ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది.

బంతి బ్యాట్‌తో మెరిసిన మాథ్యూస్

బెంగళూరుపై తొమ్మిది వికెట్ల తేడాతో ముంబయి గెలుపు

ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మాథ్యూస్

ముంబయి: బ్రాబౌర్న్ వేదికగా జరిగిన మహిళల ప్రిమియర్ లీగ్(డబ్ల్యుపి ఎల్)లో ముంబయి ఇండియన్స్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ విజయాన్ని సొంతం చేసుకుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిర్దేశించిన 156పరుగుల లక్ష్యాన్ని ముంబయి వికెట్ కోల్పోయి ఛేదించింది. దీంతో ముంబయి జట్టు పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. సోమ వారం టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరుకు ఓపెనర్, కెప్టెన్ స్మృతి మంధాన(23), సోఫియా డివైన్(16) నిరాశపరిచారు. ఆ తర్వాత బెంగళూరు జట్టు వరుసగా వికెట్లను కోల్పోయింది. చివర్లో అహూజ(22; 13బంతుల్లో 3ఫోర్లు, సిక్సర్), పాటిల్(23; 15బంతుల్లో 4ఫోర్లు), మేఘన్ స్కట్(20), 14బంతుల్లో 3ఫోర్లు) రాణించారు. దీంతో బెంగళూరు జట్టు 155పరుగుల గౌరవప్రద స్కోర్ చేయగల్గింది. ఛేదనలో ముంబయి ఇండియన్స్ ఓపెనర్ హేలీ మ్యాథ్యూస్(77నాటౌట్; 38బంతుల్లో 13ఫోర్లు సిక్సర్) ఆకాశమే హద్దుగా చెలరేగి ఆడింది. పవర్ హిట్టింగ్‌తో ఆర్సీబీ బౌలర్లపై విరుచుకు పడిన మాథ్యూస్ 26 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసింది. యస్తికా భాటియా(23)తో కలిసి తొలి వికెట్‌కు వికెట్‌కు 45పరుగులు జతచేసింది. ఆ తర్వాత నాట్ స్కీవర్ బ్రంట్(55నాటౌట్; 29బంతుల్లో 9ఫోర్లు, సిక్సర్) కూడా అర్ధసెంచరీతో రాణించడంతో ముంబయి ఇండియన్స్ 14.2ఓవర్ల లోనే 159పరుగులు చేసి విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ మాథ్యూస్‌కు లభించింది.

స్కోర్‌బోర్డు..

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మహిళల ఇన్నింగ్స్: స్మృతి మంధాన (సి)వాంగ్ (బి)మాథ్యూస్ 23, సోఫియా డివైన్ (సి)అమన్‌జ్యోత్ కౌర్ (బి)సైకా ఇషాక్ 16, దిషా కసత్ (బి)సైకా ఇషాక్ 0, ఎలిసే పెర్రీ (రనౌట్) బ్రంట్/హుమైరా 13, హీథర్ నైట్ (బి)మాథ్యూస్ 0, రిచా ఘోష్ (సి)స్కీవర్ (బి)మాథ్యూస్ 28, అహూజా (సి)యస్తికా (బి)పూజ 22, శ్రేయాంక పాటిల్ (ఎల్‌బి)స్కీవర్ బ్రంట్ 23, మేఘన్ స్కట్ (స్టంప్) యస్తికా (బి)అమేలియా కెర్ర్ 20, రేణుక సింగ్ (బి)అమేలియా కెర్ర్ 2, ప్రీతి బోస్ (నాటౌట్) 1, అదనం 7. (18.4 ఓవర్లలో ఆలౌట్) 155పరుగులు. **వికెట్ల పతనం:** 1/39, 2/39, 3/43, 4/43, 5/71, 6/105, 7/112, 8/146, 9/154, 10/155 **బౌలింగ్:** మాథ్యూస్ 4-0-28-3, స్కీవర్ బ్రంట్ 3-0-34-1, సైకా ఇషాక్ 4-0-26-2, వాంగ్ 2-0-18-0, అమేలియా కెర్ర్ 3.4-0-30-2, జి. కలిత 1-0-10-0, పూజ 1-0-8-1.

ముంబయి ఇండియన్స్ మహిళల ఇన్నింగ్స్: మాథ్యూస్ (నాటౌట్) 77, యస్తికా భాటియా (ఎల్‌బి) ప్రీతి బోస్ 23, స్కీవర్ బ్రంట్ (నాటౌట్) 55, అదనం 4. (14.2 ఓవర్లలో వికెట్ నష్టానికి) 159పరుగులు. **వికెట్ల పతనం:** 1/45, **బౌలింగ్:** రేణుక ఠాకూర్ 3-0-28-0, ప్రీతి బోస్ 4-0-34-1, మేఘన్ స్కట్ 3-0-32-0, ఎలీసే పెర్రీ 1.2-0-18-0, శ్రేయాంక పాటిల్ 2-0-32-0, సోఫియా డివైన్ 1-0-11-0.

మహిళల ప్రిమియర్ లీగ్‌లో నేడు...
ఢిల్లీ క్యాపిటల్స్ × యుపి వారియర్స్
(వేదిక: డివై పాటిల్ స్టేడియం; సమయం: రాత్రి 7.30గం॥లకు

సెబీ ఏం చేస్తోంది?

- అదానీ గ్రూప్‌లో మారిషస్ సంస్థల పెట్టుబడులపై రఘురామ్ రాజన్

న్యూఢిల్లీ : అదానీ గ్రూప్ కంపెనీల్లో మారిషస్ నుంచి వచ్చిన 6.9 బిలియన్ డాలర్ల (సుమారుగా రూ.56వేల కోట్లు) పెటుబడులపై సెబీ ఎందుకు విచారణ చేయటం లేదని ఆర్‌బిఐ మాజీ గవర్నర్, ఆర్థిక నిపుణులు రఘురామ్ రాజన్ ప్రశ్నించారు. షెల్ కంపెనీలు (డొల్ల కంపెనీలు)గా ముద్ర పడిన ఎలారా ఇండియా ఆపర్చ్యునిటీస్ ఫండ్, క్రెస్టా ఫండ్, అల్బులా ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్, ఏపీఎంఎస్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్..మారిషస్ కేంద్రంగా ఉన్నాయి. ఈ సంస్థల నుంచి అదానీ గ్రూప్‌లోకి భారీ ఎత్తున పెట్టుబడులు తరలివెళ్లాయి. స్టాక్‌మార్కెట్ వ్యవహారాల్ని నియంత్రించే సెబీ.. 'అదానీ వ్యవహారం'పై మౌనంగా ఉండటాన్ని రాజన్ తప్పుబట్టారు. విచారణ జరపడానికి కేంద్ర దర్యాప్తు సంస్థ సహాయం సెబీకి అవసరమా? అని ప్రశ్నించారు. ఒక కంపెనీపై ఆరోపణలు వస్తే, మొదట విచారణ జరపాల్సింది సెబీ, మరి సెబీ స్వతంత్రంగా ఎందుకు వ్యవహరించటం లేదు? అని ఆందోళన వ్యక్తం చేశారు. "దేశంలోని కొన్ని బడా కార్పొరేట్, వ్యాపార కుటుంబాలకు అనుకూలమైన విధానాలు అమల్లోకి వస్తున్నాయి. వారికి పెద్ద పీట వేస్తున్నారు. ఇది దేశానికి మంచిది కాదు. వ్యాపారరంగం.. తెలివితేటలు, సామర్థ్యం ఆధారంగా ఉండాలి తప్ప, పాలకులకు వారికి ఉన్న సంబంధాల ఆధారంగా ఆర్థిక వ్యవస్థ నడపరాదు" అని చెప్పారు. ఇదే విషయమై ప్రతిపక్ష నాయకులు మోడీ సర్కార్‌ను ప్రశ్నిస్తున్న సంగతి తెలిసిందే. ఓడరేవులు, విమానాశ్రయాలు, గనుల తవ్వకం, విద్యుత్ ఉత్పత్తి..ఇలా అనేకరంగాల్లో అదానీ గ్రూప్‌నకు కేంద్ర పెద్ద పీట వేయటాన్ని విమర్శిస్తున్నారు.

ప్రమాదకరంగా హిందూ వృద్ధి రేటు

తాజాగా పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో రాజన్ భారత్ వృద్ధి గణాంకాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. "వృద్ధి మెల్లమెల్లగా క్షీణిస్తోంది. ప్రయివేటు పెట్టుబడి రావటం లేదు. ప్రపంచవ్యాప్తంగా వృద్ధి మందగించింది. అలాంటప్పుడు అదనంగా వృద్ధి వస్తుందని కేంద్రం ఎలా అంచనా వేయగలుగుతుందో.. నాకర్థం కావటం లేదు" అని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో భారత్ నమోదు చేసిన వార్షిక వృద్ధి రేటు 4.4శాతం. దీనికంటే ముందు రెండో త్రైమాసికం 6.3శాతంతో పోల్చితే చాలా తక్కువ. అయినప్పటికీ కేంద్రం 2022-23 వృద్ధిరేటు ఏడు శాతం ఉంటుందని చెబుతోంది. 'అక్టోబర్- డిసెంబర్‌లో నమోదైన వృద్ధి.. మూడేళ్ల క్రితం (కరోనాకు ముందు) నమోదైన 3.7శాతంకు దగ్గరగా ఉంది. ప్రస్తుత భారత ఆర్థిక వృద్ధి...చాలా ఏళ్ల క్రితం నాటి 'హిందూ గ్రోత్ రేట్' (1960, 70ల నాటి అత్యల్ప వృద్ధి)ను తలపిస్తోంది.

ఇలా ఉండటం చాలా ప్రమాదకరం' అని రాజన్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ రంగ పెట్టుబడులు తగ్గుముఖం పట్టడం, అధిక వడ్డీ రేట్లు, ప్రపంచ వృద్ధి మందగించడంతో హిందూ వృద్ధి రేటులో మందగమనం కొనసాగుతోందని అన్నారు. ఆర్థిక వృద్ధి రేటు నెమ్మదించడాన్ని వివరించేందుకు 1978లో భారత ఆర్థిక నిపుణుడు రాజ్ కృష్ణ 'హిందూ వృద్ధి రేటు' అనే పదాన్ని వినియోగించారు. హిందూ వృద్ధి రేటు ప్రమాదకర పరిస్థితికి దగ్గరగా ఉందని చెప్పారు.

ఆంషిపోరా నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో

కెప్టెన్ భూపేంద్ర సింగ్‌కు జీవిత ఖైదు

శ్రీనగర్ : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఆంషిపోరా నకిలీ ఎన్‌కౌంటర్ కేసులో కెప్టెన్ భూపేంద్ర సింగ్‌కు ఆర్మీ కోర్టు జీవిత ఖైదు విధించింది. ఈ మేరకు సోమవారం తీర్పు వెల్లడించింది. ఈ తీర్పును ఆర్మీ ఉన్నతాధికారులు ఖరారు చేయాల్సి ఉంది. 2020 జులై 18న జమ్ముకాశ్మీర్‌లోని రాజౌరీ జిల్లాలో ఆంషిపోరా వద్ద ముగ్గురు యువకులను ఉగ్రవాదులుగా ముద్ర వేసి కాల్చి చంపారు. ఈ కేసులో దక్షిణ కాశ్మీర్‌లోని షోపియాన్ జిల్లాలోని ఆర్మీకి చెందిన 62 రాష్ట్రీయ రైఫిల్స్ కెప్టెన్ భూపేంద్ర సింగ్‌కు కోర్టు జీవిత ఖైదు విధించింది. సాయుధ బలగాలు (ప్రత్యేక అధికారాలు) చట్టం కింద లభించిన అధికారాన్ని కెప్టెన్ భూపేంద్ర సింగ్ సింగ్ దుర్వినియోగం చేశాడని కోర్టు పేర్కొంది. ఈ కోర్టు తీర్పు సందర్భంగా ముగ్గురు మృతుల్లో ఒకరైన అబ్రర్ అహ్మద్ (25) తండ్రి మహమ్మద్ యూసఫ్ మీడియాతో మాట్లాడుతూ 'ఆ రోజున ముగ్గురు అమాయకుల రక్తం చిందించబడింది. వారిని ఉగ్రవాదులుగా చిత్రీకరించేందుకు సైన్యం ప్రయత్నించింది. చివరకు నిజం గెలిచింది' అని అన్నారు. ఈ నకిలీ ఎన్‌కౌంటర్‌లో అబ్రర్ అహ్మద్‌తో పాటు ఇంతియాజ్ అహ్మద్ (19), మహమ్మద్ ఇబ్రర్ (16) మరణించారు. వీరిద్దరూ కూడా ఇంటర్ విద్యార్థులే. నకిలీ ఎన్‌కౌంటర్ కేసును దర్యాప్తు చేస్తున్న జమ్ముకాశ్మీర్ పోలీసులు, భారత సైన్యం ఇప్పటికే ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేశారు. కెప్టెన్ భూపేంద్ర సింగ్‌తోపాటు, షోపియాన్‌లోని ఆర్మీ ఇన్‌ఫార్మర్‌గా పనిచేస్తున్న తబిష్ నజీర్‌ను, ఈ కేసులో అప్రూవర్‌గా మారిన పుల్వామాకు చెందిన బిలాల్ లోన్‌ను అరెస్టు చేశాయి. ఈ కేసులో ఈ ముగ్గురిదే బాధ్యతగా ఆరోపించాయి.

ఈ ముగ్గురు పేద కుటుంబాలకు చెందిన ముగ్గురు అమాయక యువకుల్ని హత్య చేయడానికి కుట్ర పన్నారని తెలిపాయి. జమ్ముకాశ్మీర్ పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీట్‌లోనే ఈ ముగ్గురిపై ఐపిసిలోని అనేక సెక్షన్ల ప్రకారం అభియోగాలు మోపారు. ఈ నకిలీ ఎన్‌కౌంటర్ బయటకు వచ్చిన తరువాత 2020లో అప్పటి జమ్ముకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా మృతుల కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వహించారు. దోషులను శిక్షిస్తామని, మృతుల కుటంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని హామీ ఇచ్చారు. మూడేళ్లు గడిచినా ఆ హామీ ఇప్పటికీ అమలు కాలేదు.

నాల్గో టెస్ట్‌కూ కెప్టెన్‌గా స్మిత్

క్రికెట్ ఆస్ట్రేలియా

సిడ్నీ: భారత్‌తో జరిగే నాల్గో, చివరి టెస్ట్‌కూ కెప్టెన్‌గా స్టీవ్ స్మిత్ వ్యవహరించనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా(సిఏ) సోమవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ వ్యక్తిగత కారణాలతో ఆస్ట్రేలియాకు వచ్చాడని, ప్రస్తుతం అతడు నాల్గో టెస్ట్‌కూ అందుబాటులో ఉండడని సిఏ ఆ ప్రకటనలో పేర్కొంది. దీంతో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగే నాల్గో టెస్ట్‌కూ స్టీవ్ స్మిత్‌కు పగ్గాలు అప్పగించగా.. నాల్గో టెస్ట్ 9నుంచి అహ్మదాబాద్ వేదికగా ప్రారంభం కానుంది. స్టీవ్ స్మిత్ సారథ్యంలో ఆసీస్ జట్టు మూడో టెస్ట్‌లో 9 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించి జూన్‌లో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్స్‌కు బెర్త్ ఖాయం చేసుకున్న సంగతి తెలిసిందే.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68